# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 21 మే 2024 | సంపుటి: 17 | సంచిక: 70 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:40 PM. దిన ఆనందాది యోగము : ధ్వజ యోగము,

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## జూన్ 8న చేపప్రసాదం పంపిణీ

**వెల్లడించిన బత్తిన కుటుంబ సభ్యులు**



హైదరాబాద్,మే20: మృగశిర కార్తె సందర్భంగా ప్రతి ఏడాది.. బత్తిని కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేప ప్రసాదం అందిస్తున్నారు. ఈ ఏడాదికూడా చేప ప్రసాదం పంపిణీకి

మిగతా 2లో..

## కవితకు జ్యుడిషియల్ రిమాండ్ పొడిగింపు

**జూన్ వరకు పొడిగించిన ప్రత్యేక కోర్టు**



న్యూఢిల్లీ,మే 20: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని జూన్ 3 వరకు కోర్టు పొడిగించింది. సోమవారంతో కస్టడీ ముగిసింది. దీంతో ఈడీ, సీబీఐ

మిగతా 2లో..

## ఇరాన్ అధ్యక్షుడు రైసీ దుర్మరణం

**విదేశాంగమంత్రి కూడా మృతి**

- హెలికాప్టర్ ప్రమాదంలో మరణించినట్లు ధృవీకరణ
- ప్రతికూల వాతావరణంతో కూలిన ఛాపర్
- ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి
- ఇరాన్ తదుపరి అధ్యక్షుడిపై చర్చ
- ఖొమేనీ ఆశీస్సులు ఉంటే ఉపాధ్యక్షుడికి ఛాన్స్



టెహ్రాన్,మే20: హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ దుర్మరణం చెందారు. ఈ విషయాన్ని స్థానిక మీడియా ధృవీకరించింది. అధ్యక్షుడితో పాటు ఆ దేశ విదేశాంగ మంత్రి కూడా ఈ ఘటనలో చనిపోయారు. ఓ ఆనకట్ట ప్రారంభానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో.. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్ అదుపు తప్పి, తూర్పు అజర్‌బైజాన్ సరిహద్దుల్లోని జోల్ఫా ప్రాంతంలో కుప్ప కూలింది. ఈ ప్రమాదంలో హెలికాప్టర్ మొత్తం కాలిపోవడంతో.. అందులో ఉన్న వ్యక్తులందరూ ప్రాణాలు విడిచారు. ప్రస్తుతం అక్కడ ఇతర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఆదివారం ఉదయం అజర్‌బైజాన్ సమీపంలో ఇరుదేశాలు సంయుక్తంగా నిర్మించిన ఓ ఆనకట్ట ప్రారంభోత్సవానికి ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ వెళ్లారు. ఆ కార్యక్రమం ముగించుకొని అధ్యక్షుడు హెలికాప్టర్‌లో తబ్రిజ్ నగరానికి తిరుగు పయనమయ్యారు. అయితే.. భారీ పొగమంచు మధ్య

మిగతా 12లో..

# వచ్చే సీజన్ నుంచి రూ.500 పంట బోనస్

## యాసంగిలో 35లక్షల టన్నుల ధాన్యం సేకరణ

- మంత్రి శ్రీధర్‌బాబు అధ్యక్షతన కమిటీ ఏర్పాటు
- కాళేశ్వరంపై ఎన్‌డిఎస్ఎ ఆదేశాల మేరకు చర్యలు
- జూన్ 2న రాష్ట్ర అవతరణ వేడుకలకు సోనియాకు ఆహ్వానం
- కేబినేట్ భేటీ నిర్ణయాలను వెల్లడించిన మంత్రులు

- మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ
- తడిసిన ధాన్యంకూడా మద్దతు ధరలకే సేకరణ

**స్కూళ్ల ఆధునీకరణకు 600 కోట్లు కేటాయింపు**



హైదరాబాద్,మే 20: రైతులకు వచ్చే సీజన్ నుంచి రూ.500 పంట బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. యాసంగిలో రైతుల పండించిన ధాన్యం సుమారు 36 లక్షల మెట్రిక్ టన్నులు పౌరసరఫరాల శాఖ సేకరించింది. ఈ సేకరించిన ధాన్యానికి 3 రోజులలోపే గతంలో రైతులకు ఎన్నడూ లేనట్లుగా బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ ఎప్పుడూ ధాన్యాన్ని ఇలా సేకరించలేదు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ధాన్యం వేగంగా సేకరించడంతో పాటు 3 రోజుల్లోపే నగదు జమ చేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మూడు గంటలకు పైగా కొనసాగిన ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ వేడుకల్ని ఘనంగా నిర్వహించాలని, ఈ వేడుకలకు ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియా గాంధీని ఆహ్వానించాలని కేబినెట్ నిర్ణయించింది. ధాన్యం కొనుగోళ్లపై పూర్తి బాధ్యత కలెక్టర్లకే అప్పగించారు. రైతులకు నష్టం జరగకుండా చివరి గింజ వరకూ కొనాలని సీఎం ఆదేశించారు. కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను మంత్రులు

మిగతా 12లో..

## ఇండియా కూటమి విచ్ఛిన్నానికి కౌంట్ డౌన్

- బెంగాల్ ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు
- బెంగాల్, ఒడిషాలో మోడీ విస్తృత ప్రచారం
- పూరీలో 2కిలోమీటర్ల రోడ్‌షో
- పూరి జగన్నాథ ఆలయంలో పూజలు
- భాండాగారం తాళంచెవులు మాయంపై ఘాటు విమర్శలు



కోల్‌కతా,మే 20: ఇండియా కూటమి విచ్ఛిన్నానికి కౌంట్‌డౌన్ మొదలైందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అయిదో విడత పోలింగ్ అనంతరం ఆ కూటమి ఓటమి ఖాయమైందన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లోని ఝూడ్‌గ్రామ్‌లో నిర్వహించిన ప్రచార సభలో మోదీ పాల్గొని ప్రసంగించారు.

మిగతా 2లో..

## ఎసిబి వలలో మహిళా తహసిల్దార్

**లంచం తీసుకుంటుండగా మాధవి పట్టివేత**

హన్మకొండ,మే 20: అవినీతి నిరోధక శాఖకు మరో రెండు అవినీతి తిమింగలాలు చిక్కాయి.

మిగతా 12లో..

## బెంగళూరు శివారులో రేవ్ పార్టీ

- మాదక ద్రవ్యాలు వినియోగించినట్లు గుర్తింపు
- పార్టీలో పాల్గొన్న ప్రముఖులు, టీవీ, సినీ నటులు
- వందమందికి పైగా అరెస్ట్, పలు ఖరీదైన కార్లు స్వాధీనం
- మంత్రి కాకాణి గోవర్ధన్ స్టిక్కర్ లభ్యం

**రేవ్ పార్టీలో పాల్గొనలేదని నటి హేమ వివరణ**



- బెంగళూరు రేవ్ పార్టీలో నేను లేను
- నేను ఇంట్లోనే నిక్షేపంగా ఉన్నా
- నిజాలు తెలుసుకుని వివరాలు ఇస్తే మంచిది

**వీడియో సందేశం విడుదలచేసిన నటుడు శ్రీకాంత్**

బెంగళూరు,మే20: బెంగళూరు శివారులో నిర్వహించిన రేవ్ పార్టీలో పలువురు తెలుగు టీవీ నటీనటులు, మోడళ్లు పట్టుబడ్డారు. ఓ వ్యాపారవేత్తకు చెందిన ఫామ్ హౌస్‌లో బర్త్ డే పార్టీ జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత దాడి చేశారు. దాదాపు 100 మందికి పైగా పార్టీకి హాజరయ్యారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇదే పార్టీకి వచ్చిన ఓ కారులో ఏపీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి సంబంధించిన స్టిక్కర్ దొరికింది. పార్టీలో పలు రకాల డ్రగ్స్ వాడినట్లు పోలీసులు గుర్తించారు. 17 గ్రాముల ఎండీఎంఏ పిల్స్, కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఫామ్ హౌస్ పరిసరాల్లో జాగ్వార్, బెంజ్ సహా ఖరీదైన 15 ఖరీదైన కార్లను జప్తు చేశారు. ఐదుగురిని అరెస్టు చేసిన ఎలక్ట్రానిక్ సిటీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ రేవ్ పార్టీలో లిక్కర్ తో పాటుగా పెద్ద ఎత్తున డ్రగ్స్ కూడా లభ్యం అయ్యాయి.

మిగతా 2లో..

## డ్రైవింగ్ లైసెన్స్ జారీ ప్రక్రియ సరళతరం

- ప్రైవేట్ సంస్థలు జారీచేసేలా నిబంధనలు సడలింపు
- జూన్ 1నుంచి అమల్లోకి రానున్న కొత్తవిధానం

న్యూఢిల్లీ,మే 20: వాహనాన్ని నడిపేందుకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. ఈ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలంటే పెద్ద పక్రియ ఉంటుంది. ఆర్టీఓ కార్యాలయం చుట్టూ తిరగాలి. ముందుగా స్లాట్ బుకింగ్, డ్రైవింగ్ టెస్ట్, బయో మెట్రిక్ తదితర

మిగతా 12లో..



## ఇళ్లులేని వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- తొలిదశలో అత్యంత పేదలకు అవకాశం
- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు
- అన్యాయంగా కార్డు ఉన్నవారు సరెండర్ చేయాలి

**ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో మంత్రి పొంగులేటి**

ఖమ్మం,మే 20: తెలంగాణాలో మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామని, ఇళ్ళు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. గ్రామంలో ఉన్న పాఠశాల, రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం త్వరలోనే పూర్తి చేపిస్తామన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు ఇస్తామన్నారు. అయితే అక్రమంగా కార్డులు ఉన్నవారు, అర్హత లేకున్నా పొందిన వారు స్వచ్ఛందంగా కార్డులు వాపస్ చేయాలన్నారు. పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లు అని, ఎన్నికల కోడ్ అయిపోగానే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు మొదలవుతాయన్నారు. ఖమ్మం రూరల్ మండలం, రెడ్డిపల్లి, పోలేపల్లి లో నిర్వహించిన ప్రజా సమస్యలపై ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రజలనుంచి మంత్రి సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. గ్రామాల్లో సమస్యలపై మంత్రి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రాలు అందజేసిన ప్రజలు. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజలకు మంత్రి శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. మీ అందరి

మిగతా 12లో..

## ముగిసిన ఐదో విడత పోలింగ్

- దేశవ్యాప్తంగా ఐదో దశ పోలింగ్
- అత్యధికంగా బెంగాల్లో 73శాతం పోలింగ్
- పలు ప్రాంతాల్లో ఓటేసిన ప్రముఖులు
- అమేథీలో స్మృతి, లక్నోలో రాజ్‌నాథ్, మాయావతి ఓటు
- ముంబైలో ఓటేసిన అక్షయ్‌కుమార్, జాన్వీ



న్యూఢిల్లీ,మే20: లోక్ సభ ఐదో విడత పోలింగ్ ముగిసింది. 6 రాష్ట్రాల్లో 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 49 లోక్ సభ స్థానాలకు పోలింగ్ ముగిసింది. ఇప్పటి వరకు 5 విడతల్లో 430 లోక్ సభ స్థానాలకు పోలింగ్ పూర్తయింది. మే 25న ఆరో విడత, జూన్ 1న ఏడో విడత పోలింగ్ జరగనుంది. జూన్ 4న కౌంటింగ్ జరగనుంది. ముంబైలో పలువురు ప్రముఖులు, సినీ సెలబ్రిటీలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. బాలీవుడ్

మిగతా 2లో..

## ఛత్తీస్‌గఢ్‌లో విషాద ఘటన

**లోయలో పడ్డ వ్యాన్**

**18మంది కూలీల దుర్మరణం**

రాయపూర్,మే 20: ఛత్తీస్‌గఢ్ లోని కవార్ధా జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న పికప్ వాహనం బోల్తాపడి 18 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 10 మంది గాయపడ్డారు. సోమవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది.

మిగతా 12లో..



## అబద్దాల ప్రచారంతో కాంగ్రెస్ గద్దెనెక్కింది

- బిఆర్ఎస్ పాలనలో 2లక్షల ఉద్యోగాలు ఇచ్చాం
- ప్రైవేట్ రంగంలో 24లక్షల మందికి ఉపాధి కల్పించాం
- ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా మాప విమర్శలు
- గ్రాడ్యుయేట్లు ఈ ప్రభుత్వానికి కర్రుకాల్చి వాతపెట్టాలి

**ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేటీఆర్ విమర్శలు**



భద్రాద్రి కొత్తగూడెం,మే20: పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ రంగంలో 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం.. ప్రయివేటు రంగంలో 24 లక్షల మందికి ఉపాధి కల్పించాం. అయినప్పటికీ నిరుద్యోగులకు, యువతకు దూరం అయ్యామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తాము ఇచ్చిన ఉద్యోగాల విషయంలో సరిగా ప్రచారం చేసుకోలేక పోయామని అన్నారు. అలాగే అబద్దాలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని అక్కసు వెళ్లగక్కారు. పట్టభద్ర ఎమ్మెల్సే ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కెటిఆర్ ప్రచారం చేశారు. ఇత్తందు, భద్రాచలం తదితర ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో కేటీఆర్ పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థి

మిగతా 2లో..

# సంపాదకీయం

## గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయాలి

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు, ఆ తరవాత పార్మలెంట్ ఎన్నికలు కూడా ముగిసాయి. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ మరో ఎన్నికల సమరానికి తెరలేవనుంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్నాయి. సర్పంచ్, మంగలాలు, జడ్పీల ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలు కూడా అధికార కాంగ్రెస్‌కు, విపక్ష బిజెపి, బిఆర్ఎస్‌లకు కీలకం కానున్నాయి. కిందిస్థాయిలో పట్టు సాధించాలంటే ఈ ఎన్నికల్లో సీట్లు సాధించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పాలనాతీరులో మార్పు రావాల్సి ఉంది. మూస పాలనకు, తాయిలాలకు దూరంగా ఉండాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యక్రమాలు ఉండాలి. కొత్తగా రేషన్ కార్డులు ఇస్తామంటున్న ప్రభుత్వం..ఉన్న రేషన్ కార్డుల్లో నకిలీవెన్ని అన్న గుర్తింపు చేయాలి. రేషన్ కార్డుల ఏరివేత తరవాతనే కొత్త రేషన్ కార్డులు చేపట్టాలి. లాగే బియ్యం ధరలు మండిపోతున్న వేళ..కిలో రూపాయి బియ్యం పథకాన్ని సమీక్షించాలి. రూపాయికి కొత్తిమీర కూడా రాని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాలన్ని కొనసాగించడం సరికాదు. ఇకపోతే గ్రామీణ అర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామలను అభివృద్ధి పరచి, సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల రచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రాసమస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగేలా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా సిఎం రేవంత్ రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు, సర్పంచ్‌లు కూడా బాధ్యతారహితంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగడం లేదు. కేంద్రం నేరుగా నిధులు ఇస్తోంది. అయినా వాటిని పక్కదారి పట్టిస్తున్నారు. వివిధ పథకాలతో సర్పంచ్‌లకు బాధ్యత లేకుండా చేస్తున్నపెత్తనాన్ని తగ్గించుకుని, స్థానిక సంస్థలకు రాజీవ్ హయాంలో ఇచ్చి సవరణల ప్రకారం అధికారాలను బదిలీ చేయాలి. సమాంతర వ్యవస్థలను ఏర్పాటు చేయడం సరికాదు. ఎపిలో వలంటీర్ల వ్యవస్థ ద్వారా గ్రామా సర్పంచ్ వ్యవస్థను భ్రష్టు పట్టించారు. సర్పంచ్‌లకు బాధ్యతలు లేకుండా చేయడం సరికాదు. ఎపిలో ఆర్బీకెలతో పెత్తనం సాగిస్తున్నారు. ఎన్నికైన సర్పంచ్‌లను దమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించకుండా..వారిని పనిచేయనీయకుండా పెత్తనం చెలాయిస్తున్న తీరు వల్ల గ్రామాల సమగ్ర అభివృద్ధికి నోచుకోవడం లేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్‌గా కార్యక్రమాల రచన సాగాలి. ప్రతి పనికీ సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది. అలాగే ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా పారిశుధ్య కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగతమైన శ్రద్ధకు సంబంధించినదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. ఇప్పటికీ ఆరుబయట మల విసర్జన అన్నది అలవాటుగా కొనసాగుతోంది. నిత్యం టీవీల్లో పత్రికల్లో ప్రకటనల ద్వారా ప్రజల్లో చైతన్యానికి కృషి చేస్తున్నా వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మాణాలు పూర్తి కావడం లేదు. అనారోగ్యాల బారిన పడుతున్నా ప్రజలు ఇందుకు కారణాలు అపరిశుభ్రత అని గ్రహించడం లేదు. వ్యక్తిగత మరుగుదొడ్ల కు 12వేల ఆర్థిక సాయం అందిస్తున్నా గ్రామాల్లో ప్రజలు వెంటనే మరుగదొడ్లు నిర్మించుకునేందుకు ముందుకు రావడం లేదు. దీనికి ప్రజలతో పాటు ప్రభుత్వాల వైఫల్యం కూడా ఉంది. గ్రామాలను యూనిట్‌గా చేసి సర్పంచ్‌లకు బాధ్యత అప్పగించి ఉంటే ఇది వందశాతం సక్సెస్ అయ్యి ఉండేది. కానీ గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్÷‌-లను బాధ్యులను చేయడం లేదు. అందుకే వ్యక్తిగత మరుగుదొడ్లకు ఆర్థిక చేయూత నిచ్చినా గ్రామాల్లో ప్రజల్లో పెద్దగా స్పందన రావడం లేదు. సర్పంచ్‌లకు బాధ్యతలు అప్పగించి గ్రామకమిటీ ద్వారా ఈ వ్యవహారం నడిపించివుంటే బాగుండేది. ఈ విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విఫలం అయినట్లే. ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది.పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పంచాయతీల్లో జనాభాకు సరిపడా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో పల్లెలో పారిశుద్ధ్యం పడకేసింది. ప్రధానంగా అన్ని పనులను ప్రభుత్వంమే చేస్తుందన్న ధీమాలో ప్రజలు ఉన్నారు. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు, పొలం ప్రాంతాలు, గ్రామాల శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తున్నాయి. గ్రామ పంచాయతీల్లో సరిపడా పారిశుద్ధ్య సిబ్బంది లేకపోవడం సమస్యలకు కారణమవుతోంది. ఎక్కడి చెత్త అక్కడే పేరుకు పోతోంది. చాలా పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నారు. అయినా మార్పులు కానరావడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. సర్పంచ్‌లను, పంచాయితీల పాలకవర్గాలను విశ్వాసంలోకి తీసుకుని వారిని బాధ్యులను చేసినప్పుడే గ్రామాల రూపురేఖలు మారగలవు. ఆర్థికంగా బలోపేతం కాగలవు.

## ఇండియా కూటమి విచ్ఛిన్నానికి కౌంట్ డౌన్

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్, టీఎంసీలు మునుగుతోన్న పడవలని ఎద్దేవా చేశారు. ప్రపంచ దేశాలు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న సమయంలో.. కుంభకోణాల రికార్డులు సృష్టించడంలో కాంగ్రెస్ నిమగ్నమైందని విమర్శించారు. హస్తం పార్టీ మతతత్వ రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించిన మోదీ.. ఓటుబ్యాంకు వర్గాల కోసం ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లను లాక్కోవాలని చూస్తోందన్నారు. జూన్ 4న ఎన్నికల ఫలితాల అనంతరం ప్రతిపక్ష కూటమి తన ఉనికి కోల్పోతుందని చెప్పారు. జల్‌పాయిగుడీలోని రామకృష్ణ మిషన్ ఆశ్రమంపై జరిగిన దాడిని ఖండిస్తూ.. టీఎంసీ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. సీఎం మమతా బెనర్జీ స్వయంగా బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అనంతరం మోదీ తమ్లుక్‌లో ప్రచార సభకు వెళ్లాల్సింది. కానీ, ప్రతికూల వాతావరణంతో హెలికాప్టర్ ల్యాండింగ్‌లో సమస్య కారణంగా ఝార్‌గ్రామ్ నుంచే వర్చువల్‌గా ప్రసంగించారు. సార్వత్రిక ఎన్నికలు ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో ప్రధాని మోదీ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం ఒడిశాలో పర్యటించిన ఆయన.. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పూరీ జగన్నాథ ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం బీజేడీ ప్రభుత్వ పనితీరుపై ధ్వజమెత్తారు. ఆ పార్టీ పాలనలో దేవాలయానికి కూడా రక్షణలేకుండా పోయిందన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో జగన్నాథుడి ఆలయం సురక్షితంగా లేదు. గత ఆరేళ్ల నుంచి రత్న భాండాగారం తాళం చెవులు కనిపించడం లేదు‘ అని మోదీ విమర్శించారు. కొద్దిరోజుల క్రితం కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇదే విషయంపై స్పందించిన సంగతి తెలిసిందే. ‘కొన్నాళ్లుగా కోట్లాదిమంది పూరీ జగన్నాథ్ స్వామి భక్తులు రత్నభాండాగారం గురించే ఆలోచిస్తున్నారు. ఈ భాండాగారం తాళం చెవుల మిస్టరీని బయటపెట్టాలని కోరుకొంటున్నారు. నవీన్ పట్నాయక్ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. వారి నమ్మకాలు, విశ్వాసాలతో ఆడుకుంటున్నారు. నకిలీ తాళాలు ఎవరు తయారుచేశారని ప్రశ్నించారు. ఆ భాండాగారంలో అప్పటి రాజులు, భక్తులు దేవతా మూర్తులకు కానుకగా సమర్పించుకున్న విలువైన ఆభరణాలు ఉన్నాయి. దీనిని 1985లో చివరిసారిగా తెరిచారు. చాలాకాలంగా దానిని



తెరవనందున లోపల పరిస్థితి ఎలా ఉందన్న దానిపై స్పష్టత లేదు. దాంతో 2018 ఏప్రిల్ 4న భాండాగారం పరిశీలనకు వెళ్లిన నిపుణుల బృందం రహస్య గది తాళం చెవి లేకపోవడంతో లోపలికి వెళ్లలేకపోయింది. ఆ విషయం బయటకు తెలియడంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమైంది. 2009 నుంచి ఒడిశాలో నవీన్ పట్నాయక్ (బీజేడీ) ప్రభుత్వం అధికారంలో ఉంది. 2014లో మోదీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నవీన్ లోపాయికారీగా మద్దతు ఇస్తూ వస్తున్నారు. పార్లమెంటులో మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులన్నింటికీ బీజేడీ మద్దతిచ్చింది. దీనికి బదులుగా కేంద్రం ఆ రాష్ట్రానికి అన్నివిధాలా సహకరించింది. ప్రస్తుత ఎన్నికల్లో రెండు పార్టీలు ఒంటరిగా పోటీ పడుతున్న సంగతి తెలిసిందే. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం ఒడిశాలో పర్యటించారు. ఈ సందర్భంగా.. పూరీలోని ప్రసిద్ధ జగన్నాథ ఆలయంలో ప్రార్థనలు చేశారు. అనంతరం ప్రధాని మోడీ ట్వీట్ చేస్తూ.. ‘పూరీలో మహాప్రభు జగన్నాథుడిని ప్రార్థించాను. ఆయన ఆశీర్వాదం ఎల్లప్పుడూ మాపై ఉండాలి మమ్మల్ని పురోగతి కొత్త శిఖరాలకు తీసుకువెళ్లాలని‘ తెలిపారు. పూజలు నిర్వహించిన తర్వాత.. మార్చికోట్ చౌక్ నుండి పూరీలోని మెడికల్ స్క్వేర్ వరకు రెండు కిలోమీటర్ల రోడ్ షోలో పాల్గొన్నారు. బీజేపీ పూరీ లోక్‌సభ అభ్యర్థి సంబిత్ పాత్రతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. రత్న భాండార్ తాళాలు మిస్ కావడంపై అధికార బీజేడీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. 25 ఏళ్లుగా బిజూ జనతా దళ్ ప్రభుత్వం ఉన్నా రాష్ట్రం ఏ మాత్రం అభివృద్ధి చెందలేదని విమర్శించారు. బీజేడీ హయాంలో పూరీలో ఉన్న జగన్నాథ ఆలయం కూడా సురక్షితం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడ్డాక అన్ని సమస్యలకూ పరిష్కారం దొరుకుతుందని వెల్లడించారు. గత పదేళ్లలో దేశం ఏ విధంగా అభివృద్ధి చెందిందో దేశ ప్రజలంతా చూశారన్నారు. 21వ శతాబ్దపు ఒడిశా అభివృద్ధిలో వేగం కావాలని, అది కేవలం బీజేపీ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. గత 10 రోజుల్లో ప్రధాని మోదీ ఒడిశాలో పర్యటించడం ఇది రెండోసారి. ఒడిశాలో ఎన్నికల ముందు బీజేపీ, బీజేడీ పొత్తు పెట్టుకున్నాయి. ఆ తర్వాత విఫలమవడంతో ఆ పార్టీల మధ్య పోరు మరింత ముదిరింది. 2009లో తమ భాగస్వామ్యాన్ని ముగించడానికి ముందు బీజేపీ-బీజేడీ తొమ్మిదేళ్ల పాటు ఒడిశాను పొత్తుతో పాలించాయి.

## ముగిసిన ఐదో విడత పోలింగ్

మొదటిపేజీ తరువాయి..



స్టార్ హీరో సల్మాన్ ఖాన్ ముంబైలోని పోలింగ్ బూత్‌లో ఓటు వేశాడు. నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్, అమితాబచన్,జయాబచన్ క్యూ లైన్లో నిలబడి ముంబైలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్, ముఖేష్ అంబానీ,నీతా అంబానీ కొడుకుతో కలిసి ముంబైలో ఓటు వేశారు. రతన్ టాటా, గాయకుడు ఉదిత్ నారాయణ్ ముంబైలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. నటి మాధురీ దీక్షిత్ ముంబైలోని పోలింగ్ బూత్ లో లైన్లో నిలబడి ఓటు వేశారు. నటి సోనాక్షి సిన్హా తన తల్లి పూనమ్ సిన్హాతో కలిసి ఓటు వేశారు. సారా అలీఖాన్, అమృతా సింగ్ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.దేశవ్యాప్తంగా ఐదో దశ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ జరుగుతోంది. ఉదయం నుంచి ఓటర్లు బారులుతీరి తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. దాంతో సాయంత్రం 5 గంటల వరకు సగటున 56.68 శాతం పోలింగ్ నమోదైంది. పశ్చిమబెంగాల్‌లో రికార్డు స్థాయిలో 73 శాతం పోలింగ్ జరిగింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం డాటాను షేర్ చేసింది. పశ్చిమబెంగాల్‌లో 73 శాతం, లధక్‌లో 67.15 శాతం, జార్ఖండ్‌లో 61.90 శాతం, ఒడిశాలో 60.55 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 55.80 శాతం, జమ్ముకశ్మీర్‌లో 54.21 శాతం, బీహార్‌లో 52.35 శాతం, మహారాష్ట్రలో అత్యల్పంగా 48.66 శాతం పోలింగ్ నమోదైంది. ముంబైలో ఉదయం నుంచి కూడా పోలింగ్ నిరాశాజనకంగానే సాగుతున్నది.అక్కడ సాయంత్రం 5 గంటల వరకు కూడా పోలింగ్ 50 శాతానికి మించలేదు. ముంబై నార్త్‌లో 46.91 శాతం, ముంబై నార్త్ సెంట్రల్‌లో 47.32 శాతం, ముంబై నార్త్ ఈస్ట్ 48.67 శాతం, ముంబై నార్త్ వెస్ట్ 49.79 శాతం, ముంబై సౌత్‌లో అత్యల్పంగా 44.22 శాతం, ముంబై సౌత్ సెంట్రల్‌లో 48.26 శాతం పోలింగ్ నమోదైంది. పస్తుత బీజేపీ సిట్టింగ్ ఎంపీ స్మృతి ఇరానీ అమేథీ లోక్‌సభ స్థానం నుంచి మరోసారి లోక్ సభ స్థానానికి పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె అమేథీలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. ఓటు వేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ‘ఈరోజు తన గ్రామం గౌరీగంజ్‌లో వికసిత్ భారత్ సంకల్పంతో తన ఓటు వేయడం జరిగిందన్నారు. ఇది తన అదృష్టంగా భావిస్తున్నా అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోండి.. దేశ భవిష్యత్తుకు బాధ్యతగా ఓటు వేయమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే ఉత్తరప్రదేశ్ లో కూడా పలు స్థానాలకు పోలింగ్ పక్రియ ప్రారంభమైంది. మాజీ సిఎం, బిఎస్పి అధినేత్రి మాయావతి లక్నోలోని పోలింగ్ స్టేషన్‌లో ఓటు వేశారు. అనంతరం సిరా వేలును చూపి అందరినీ ఓటు వేయమని సందేశం ఇచ్చారు. ముంబై నార్త్ నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పీయూష్ గోయల్ బరిలో నిలిచారు. ఈ సందర్భంగా ఆయన తన ఓటు హక్కును వినియోగించుకుని ముంబై ప్రజలు దేశానికి మంచి భవిష్యత్తు కోసం ఓటు వేస్తున్నారని తెలిపారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కుటుంబ సమేతంగా పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేశారు. ఓటు వేసిన తర్వాత సిరా వేసిన వేలిని కూడా చూపించారు. ఉత్తరప్రదేశ్లో కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ కూడా పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో నిలబడి ఓటు వేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఐదవ దశ పోలింగ్ సందర్భంగా నటి సన్యా మల్హోత్రా ముంబైలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈమెతో పాటు పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ కూడా ముంబైలో ఓటు వేశారు. అలాగే బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ కూడా తన ఓటు హక్కును ముంబై నగరంలో వినియోగించు కున్నారు. పౌరసత్వం వచ్చిన తరువాత తాను వేసిన తొలిఓటుగా పేర్కొన్నారు. నటి జాన్వీ తదితరులు కూడా ఓటేశారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత్ దాస్ కూడా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## కవితకు జ్యుడిషియల్ రిమాండ్ పొడిగింపు

మొదటిపేజీ తరువాయి..

రెండు కేసుల్లోనూ రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. ఈ మేరకు మధ్యాహ్నం 2 గంటలకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించే విషయంపై రౌస్ అవెన్యూ కోర్టు విచారించింది. అయితే కవితను కోర్టులో వీడియో కాన్ఫరెన్స్



ద్వారా ఈడీ, సీబీఐ అధికారులు హాజరుపరిచారు. సీబీఐ కేసులో కవితకు జ్యుడీషియల్ రిమాండ్ జూన్3 వరకు కోర్టు పొడిగించింది. లిక్కర్ కేసులో కవితపై ఈడీ దాఖలు చేసిన తాజా ఛార్జ్ షీట్‌పై విచారణ కొనసాగుతోంది. తాజా ఛార్జ్ షీట్‌ను పరిగణనలోకి తీసుకునే అంశంపై కోర్టు విచారణ జరుపుతుంది. తాజా ఛార్జ్ షీట్‌లో కొన్ని అంశాలపై సీబీఐ అధికారులను జడ్జి కావేరి బవేజా వివరణ అడిగారు. 15 నిమిషాలు కేసు విచారణను కోర్టు వాయిదా వేసింది. కాగా.. మార్చి 26 నుంచి జ్యుడీషియల్ కస్టడీలో కవిత ఉన్న విషయం తెలిసిందే. ఢిల్లీ మద్యం పాలసీ అక్రమాలపై సీబీఐ, ఈడీ నమోదు చేసిన రెండు కేసుల్లోనూ నేటితో రిమాండ్ ముగుస్తోండటంతో కవితను ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరు పరిచారు. కవిత బెయిల్ కోసం ఆమె తరుపు న్యాయవాదులు చాలా ప్రయత్నించారు. ఇప్పటికే కోర్టు పలుమార్లు ఆమెకు బెయిల్ రిజెక్ట్ చేసిన విషయం తెలిసిందే.

## జూన్ 8న చేపప్రసాదం పంపిణీ

మొదటిపేజీ తరువాయి..

బత్తిని ఫ్యామిలీ సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన వివరాలను వారు మీడియాకు వెల్లడించారు. ఈ ఏడాది మృగశిర కార్తె జూన్ 8న శనివారం ఉదయం పదకొండు గంటలకు ప్రవేశిస్తుంది. జూన్ 8 ఉదయం పదకొండు గంటల నుంచి జూన్ 9వ తేదీ ఉదయం పదకొండు గంటల వరకు నాంపల్లి



ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేప ప్రసాదం పంపిణీ జరుగుతుందని తెలిపారు. చేప ప్రసాదం పూర్తిగా ఉచితంగా భక్తులకు అందిస్తామని అన్నారు. వివిధ ఫౌండేషన్ల సహకారంతో.. మెడికల్ సర్వీస్, భోజన సౌకర్యం, మంచి నీటి సరఫరా 24 గంటల పాటు ఉచితంగా భక్తులకు ఇస్తామని చెప్పారు.ఆస్తమా, ఉబ్బసం, దమ్ము, దగ్గు వంటి శ్వాస సంబంధ వ్యాధుల నివారణకు చేప మందు ప్రసాదాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. చేప ప్రసాదం పంపిణీకి గత ప్రభుత్వాలు అన్ని ఏర్పాట్లు చేసిన విధంగానే.. ఈ ప్రభుత్వాన్నిసైతం తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. చేప ప్రసాదం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

## బెంగళూరు శివారులో రేవ్ పార్టీ

మొదటిపేజీ తరువాయి..

జీఆర్ ఫామ్‌హౌస్ అనేది హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యక్తికి చెందినది తేల్చారు. ఈ పార్టీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కూడా ఉన్నట్లు బెంగుళూరు పోలీసులు గుర్తించారు. టీవీ నటులు సహా, మోడల్స్, పలువురు వ్యాపార, రాజకీయ వారసులు కూడా రేవ్ పార్టీలో పాల్గొన్నట్లుగా చెబుతున్నారు. సీసీబీ సోదాల్లో ఎండీఎంఏ సహా పలు డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. జాగ్వార్ లాంటి ఖరీదైన కార్లతో పాటు మొత్తం ఐదుగురిని సీసీబీ అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.ఈ క్రమంలో బెంగళూరు శివారులో నిర్వహించిన రేవ్ పార్టీతో తనకు ఎలాంటి సంబంధం లేదని తెలుగు సినీనటి హేమ స్పష్టం చేశారు. ఈ విషయంపై ఆమె ప్రత్యేక వీడియో విడుదల చేశారు. ’నేను ఎక్కడకు వెళ్లలేదు. హైదరాబాద్‌లోనే ఉన్నాను. ఇక్కడ ఫామ్‌హౌస్‌లో ఎంజాయ్ చేస్తున్నాను. నాపై వస్తోన్న వార్తలను నమ్మకండి. అవి ఫేక్ న్యూస్. అక్కడ ఎవరు ఉన్నారో నాకు తెలియదు. దయచేసి మీడియాలో నాపై వచ్చే వార్తలను నమ్మకండి’ అని విజ్ఞప్తి చేశారు. బెంగళూరు శివారు ప్రాంతంలో నిర్వహించిన రేవ్ పార్టీలో తెలుగు సినీ నటుడు శ్రీకాంత్ ఉన్నారంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే ఆ పార్టీతో తనకు ఎలాంటి సంబంధం లేదని, తానసలు ఆ పార్టీకే వెళ్లలదేని శ్రీకాంత్ స్పష్టం చేశారు. ఈ విషయంపై ఆయన వివరణ ఇస్తూ తన ఇంట్లో నుంచే ప్రత్యేకంగా వీడియోను రికార్డ్ చేసి విడుదల చేశారు. ఆ వీడియోలో శ్రీకాంత్ మాట్లాడుతూ ‘నేను హైదరాబాద్‌లోని మా ఇంట్లోనే ఉన్నా, బెంగుళూరు రేవ్ పార్టీకి నేను వెళ్లినట్లు, నన్ను పోలీసులు అరెస్ట్ చేసినట్లు నాకు ఫోన్ కాల్స్ వచ్చాయి. కొన్ని వీడియో క్లిప్స్ చూశా, కొంతమంది మీడియా మిత్రులు నాకు ఫోన్ చేసి క్లారిటీ తీసుకోవటంతో నాకు సంబంధించిన వార్తలను వారు రాయలేదు. అయితే కొన్నింటిలో మాత్రం నేను బెంగుళూరులోని రేవ్ పార్టీకి వెళ్లానని వార్తలు వచ్చాయి. ఆ న్యూస్ చూసి నాతో సహా మా కుటుంబ సభ్యులందరూ నవ్వుకున్నాం అని శ్రీకాంత్ అన్నారు. మొన్న ఈ మధ్య నా భార్యతో నాకు విడాకులు ఇప్పించేశారు, ఇప్పుడేమో రేవ్ పార్టీకెళ్లానని అన్నారు, అయితే వార్తలు రాసిన వాళ్లు తొందపడటంలో తప్పులేదనిపించింది. ఎందుకంటే రేవ్ పార్టీలో దొరికిన అతనెవరో కానీ, కొంచెం నాలాగే ఉన్నాడు, అతడికి కాస్త గడ్డం ఉంది, ముఖం కవర్ చేసుకున్నాడు. నేనే షాకయ్యా, అయితే అది నేను కాదు.

దయచేసి అది ఎవరైనా నేనే అంటూ నమ్మొద్దు. ఎందుకంటే రేవ్ పార్టీలకు, పబ్స్ వెళ్లే వ్యక్తిని కాను నేను, ఎప్పుడైనా బర్త్ డే పార్టీలకు వెళ్లినా కొంత సేపు అక్కడి ఉండి వచ్చేస్తానంతే. రేవ్ పార్టీ ఎలా ఉంటుందో కూడా నాకు తెలియదని శ్రీకాంత్ అన్నారు. మీడియా మిత్రులు సహా ఎవరూ నమ్మొద్దు, విషయం తెలుసుకోకుండా.. రేవ్ పార్టీలో పట్టుబడ్డ శ్రీకాంత్ అంటూ థంబ్ నెయిల్స్ పెట్టేసి రాసేస్తున్నారు, నాలాగా ఉన్నాడనే మీరు పొరబడి ఉంటారని నేను అనుకుంటున్నా, అందుకే ఈ వీడియో చేస్తున్నా. నేను ఇంట్లోనే ఉన్నాను. దయచేసి తప్పుడు కథనాలను నమ్మొద్దని ఆయన అన్నారు.



## అబద్దాల ప్రచారంతో కాంగ్రెస్ గద్దెనెక్కింది



మొదటిపేజీ తరువాయి..

ఏనుగుల రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. ఐదారు నెలల కిందట కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలని ఊదరగొట్టి, మొత్తానికి అరచేతిలో వైకుంఠం చూపెట్టి అధికారంలోకి వచ్చింది. అధికారం కోల్పోయినందుకు బాధలేదు. అధికారం శాశ్వతం కాదు. మార్పు అని ఓటేసిన పాపానికి.. గత ప్రభుత్వంలో ఏం జరిగింది..? ఈ ప్రభుత్వంలో ఏం జరుగుతుంది..? అనేది తెలంగాణ ప్రజలకు అర్థమవుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. నిరుద్యోగులు, యువతకు మేం దూరమయ్యాం. గత పదేండ్లలో దేశంలో ఎక్కడా చేయని విధంగా ఉపాధి కల్పన కల్పించాం. 2014 నుంచి 2024 వరకు కేసీఆర్ ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చింది. ఏ డిపార్ట్‌మెంట్‌లో ఎన్ని ఉద్యోగ నియమాకాలు జరిగాయో లెక్కలతో సహా మీ ముందు పెడుతాం. ఈ దేశంలో ఇంతకంటే గొప్పగా ఉపాధి కల్పన జరగలేదు. మీరేన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో చెప్పండి అని అడిగితే కాంగ్రెస్, బీజేపీ నాయకుల వద్ద సమాధానం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ చేసినప్పటికీ ఈ ప్రభుత్వం పని చయలేదని సోషల్ మీడియాలో దుష్ప్రచారం జరిగింది. చదువుకున్న యువత ఈ వాదనకు ఆకర్షితులై మాకు దూరమయ్యారు. దయచేసి వాస్తవాలను తెలుసుకోవాలని మనవి. మేం ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని మేం ప్రచారం చేసుకోలేదు. అది మా తప్పు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఉద్యోగం రాదు కాబట్టి ప్రయివేటు రంగంలో ఉద్యోగాలు కల్పించాం. ప్రయివేటు రంగంలో పెట్టుబడులు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పించాం. దాదాపు 24 లక్షల మందికి ఉపాధి అవకాశాలు సృష్టించాం. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లో ఉపాధి కల్పనకు ప్రయత్నం చేశామని కేటీఆర్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లాను చేయడమే కాకుండా మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేశాం. వైద్య విద్య చదవే అవకాశం దొరికింది. కొత్తగూడెంలో కూడా మెడికల్, నర్సింగ్ కాలేజీ, ఖమ్మంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌దే. 65 ఏండ్లలో తెలంగాణలో ఏర్పాటైంది 3 మెడికల్ కాలేజీలు మాత్రమే. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో 33 మెడికల్, నర్సింగ్ కాలేజీలు ఏర్పాటు చేశాం. విద్యావ్యాప్తి, ఉపాధి కల్పనకు, ప్రయివేటు రంగంలో పెట్టబడులకు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కృషి చేశామని కేటీఆర్ తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఓ విద్యావంతుడు పోటీ చేస్తున్నాడు.. కాంగ్రెస్ తరపున ఓ బ్లాక్ మెయిలర్ పోటీ చేస్తున్నాడు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు.

ప్రజా జీవితంలోకి వచ్చిన విద్యావంతుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి. కాబట్టి ఓటేసే ముందు అభ్యర్థుల గుణగణాలను పరిశీలించి ఓటేయాలని కోరుతున్నాను అని కేటీఆర్ తెలిపారు.ఇప్పుడు మనకు కావాల్సింది ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులు.. ప్రభుత్వాన్ని ప్రశంసించే గొంతులు కాదు. మనకు కావాల్సింది ధిక్కారు స్వరాలు.. అధికార స్వరాలు కాదు. ఇవాళ శాసనసభలో కాంగ్రెస్ పార్టీకి మందబలం ఉంది. మాట తప్పినా మమ్మల్ని అడిగేవారు ఎవరూ లేరనే ధీమా ఉంటది. అదే మండలిలో మన నాయకులు ఉంటే ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీసే అవకాశం ఉంటుంది. పచ్చి అబద్దాలు చెప్పి రేవంత్ ప్రజలను మోసం చేస్తున్నాడు . ఆరు గ్యారెంటీలకు ఐదు గ్యారెంటీలు అమలు చేశానని రేవంత్ నిస్సిగ్గుగా చెబుతున్నాడు. ఒక్క ఫ్రీ బస్సు మాత్రమే అమలైంది. ఫ్రీ బస్సుపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాట్లప్పుడు కేసీఆర్ రైతుబంధు వేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఓట్లప్పుడు రేవంత్ రెడ్డి రైతుబంధు వేశారని టీఆర్ పేర్కొన్నారు. నాట్లప్పుడు రైతుబంధు వేస్తే లాభం.. కోతలప్పుడు వేస్తే ఏం లాభం అని రేవంత్ సర్కార్‌ను కేటీఆర్ నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం బాగైంది. 2014లో వ్యవసాయ ఉత్పత్తుల్లో తెలంగాణ 14వ స్థానంలో ఉండే. 2023 నాటికి వ్యవసాయ ఉత్పత్తుల్లో ముఖ్యంగా వరి ధాన్యంలో హర్యానా, పంజాబ్‌ను తలదన్ని అగ్రస్థానానికి ఎగబాకింది. రైతు కుటుంబాలకు భరోసా ఇచ్చే విధంగా కేసీఆర్ రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టిండు. నాకు ఒక్క అవకాశం ఇస్తే డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తానని రేవంత్ అన్నాడు. జూన్ 9 వస్తుంది.. ఆరు నెలలు గడిచిపోయింది. కానీ రుణమాఫీ కాలేదు. హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కడిగి పారేయాలంటే.. దమ్మున్న ఏనుగుల రాకేశ్ రెడ్డిని గెలిపించాలన్నారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలను తాను ఇచ్చానని రేవంత్ అబద్దపు ప్రచారం చేసుకుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు. పచ్చి అబద్దాలు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యావంతులు కర్రుకాల్చి వాత పెట్టాలి. మీరు ఉదాసీనంగా ఉంటే మరిన్ని అబద్దాలాడుతూ, అసలు హామీలే ఇవ్వలేదని అంటారు. మొదటి ఏడాదిలోపే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని రేవంత్ హామీ ఇచ్చిండు. ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ కూడా కొత్తగా ఇవ్వలేదు. కానీ 30 వేల ఉద్యోగాలు ఇచ్చానని బుకాయిస్తున్నాడు దబాయిస్తున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీజుల్లేకుండా ప్రభుత్వ ఉద్యోగాల దరఖాస్తులను స్వీకరిస్తామని చెప్పారు. కేసీఆర్ హయాంలో టెట్‌కు దరఖాస్తు ఫీజు రూ. 400 పెడితే.. ఇదే రేవంత్ నానా యాగీ చేసిండు. ఇవాళ టెట్ పరీక్షకు వెయ్యి పెట్టిండు. ఇలాంటి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి. మొదటి కేబినెట్ సమావేశంలో మెగా డీఎస్సీ వేస్తామన్నారు. ఆ హామీ కూడా నెరవేరలేదు. సింగరేణిలో 24 వేల వారసత్వ ఉద్యోగాలు ఇచ్చాం.

## ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యం

మందమర్రి , మే 20(ప్రజాజ్యోతి) : మహిళలు ఆర్థికంగా ఏదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని స్టేట్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ హైదరబాద్ ఇంచార్జీ డాక్టర్ రవికాంత్ రావు అన్నారు. సోమవారం వయోజన విద్యాశాఖ, లయన్స్ క్లబ్ మంచిర్యాల సఖీ



ఆద్వర్యంలో నడుస్తున్న వయోజన విద్యా, కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ముందుగా అభ్యాసకులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో మహిళలు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని తద్వారా వారికి అనువైన రంగంలో రాణించవచ్చన్నారు. మహిళలు విద్యను అశ్రద్ధ చేయకూడదని ఓపెన్ డిగ్రీ ఇంటర్ చదువుకునేందుకు వయసు అడ్డం కాదని ఆ దిశగా ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ మంచిర్యాల తిరుపతి, వయోజనవిద్యా శాఖ సంచాలకులు అజ్మీరా పురుషోత్తం నాయక్, వయోజనవిద్యా ఎస్.ఓ ఎస్.ఎన్ మూర్తి, లయన్స్ క్లబ్ అఫ్ మంచిర్యాల సఖి అధ్యక్షురాలు బండ శాంకరీ, డి.అర్.పి లు ఆర్.ప్రకాశం, ఈ. సువర్ణ, సుందిళ్ల రమేష్, శిక్షణ కేంద్రం కోఆర్డినేటర్ ఉప్పులేటి గోపిక, కన్వీనర్ ఉప్పులేటి నరేష్, ట్రైనర్ ఉప్పులేటి శారద శిక్షకులు పాల్గొన్నారు.

## మందమర్రి ఏరియాను బతికించాలి

మందమర్రి , మే 20(ప్రజాజ్యోతి) :
మందమర్రి ఏరియాను బతికించాలని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ అన్నారు. సోమవారం రోజున మందమర్రి హెచ్ఎంఎస్ యూనియన్ ఆఫీస్ లో జరిగిన ప్రెస్ మీట్ లో పాల్గొని మాట్లాడారు. మందమర్రి ఏరియాలోని కెకె 1, ఆర్కే 1ఏ గనులు, ఇప్పుడు ఆర్కే ఓసి కూడా త్వరలో మూతపడుతుండడం, ఇలా ఏరియాలో గనులన్నీ ఒకటొకటిగా మూతపడుతుండడంతో ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే కెకె 6 , శ్రావణపల్లి ఓసి లను తెరిపించాలని




పిలుపునిచ్చారు. 50 లేదా 60 సంవత్సరాలు నడవాల్సిన గనులను ఓసి లుగా మార్చాలనే దురాశతో గనులను మూసివేస్తున్నారని ఆరోపించారు. ఆర్కే ఓసి ప్లానింగ్, ప్రణాళికలు లేకుండా మధ్యలో ఆపడమేంటని సరియైన సర్వే ప్లానింగ్ లోపాలకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. కొత్త గనులను, కొత్త కార్మికులను తిరిగి తీసుకోకుంటే సింగరేణి మనుగడనే ప్రశ్నార్థకంగా మారుతుందని, గతంలో జిపి రావు హయాంలో రన్నింగు పెట్టి తీసుకున్న కార్మికులు ఇప్పుడు దిగిపోవడానికి వచ్చారని 40 సంవత్సరాల తరువాత ఇప్పుడు తిరిగి మళ్ళీ పరుగు పందెం ద్వారా పనులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ , వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణప్రసాద్, ప్రెసిడెంట్ జక్కుల నారాయణ , మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ జే. శ్రీనివాస్ , అనిల్ రెడ్డి , దుర్గం లక్ష్మణ్ కేంద్ర నాయకులు వెల్ది సుదర్శన్, గౌస్ , చొప్పరి రామస్వామి , నవీన్ , పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర పులిచర్మం స్మగ్లర్ల పట్టివేత

ప్రజాజ్యోతి మే 20(చెన్నూరు)
చిరుతపులి చర్మాన్ని విక్రయించేదుకు తరలిస్తున్న ఇద్దరు స్మగ్లర్లను కోటపల్లి మండలం రాపన్ పల్లి చెక్ పోస్టు వద్ద పట్టుకున్నట్లు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు చెన్నూరు ఫారెస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఛత్తీష్గఢ్ కు చెందిన దుర్గం పవన్(31), బాబర్ ఖాన్(42) అనే ఇద్దరు వ్యక్తులు మంచిర్యాలకు





చెందిన ఓ వ్యక్తికీ విక్రయించేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, అనుమానం వచ్చిన చెక్ పోస్టు సిబ్బంది వారిని తనిఖీ చేయగా వారి వద్ద చిరుతపులి చర్మం లభించిందని, చిరుతపులిని రెండేళ్ల క్రితమే హతమార్చి నేడు విక్రయించే ప్రయత్నం చేసారని, అనంతరం కోటపల్లి ఎఫ్ఆర్వో రవికి సమాచారం అందించి వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వణ్యప్రానులను వేటాడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 23న జరగబోయే బుద్ధ జయంతిని జయప్రదం చేయండి.



నిర్మల్,ప్రజాజ్యోతి మే 20: నిర్మల్ జిల్లా బౌద్ధ ఉపాసకులకు బౌద్ధ దమ్మ అభిమానులకు తెలియజేయునది. తేదీ 23-05-2024 నిర్మల్ జిల్లాలోని ప్రతి గ్రామంలో బౌద్ధ ఉపాసకులు తెల్లటి వస్త్రధారణ ధరించి బౌద్ధ పూజ సామాగ్రిని తీసుకొని కుటుంబ సమేతంగా బౌద్ధ విహారాలకు వెళ్లి బుద్ధ పూజ బుద్ధ దమ్మ సంగ్ వందనలు భీమ స్తుతి భీమ స్మరణ పట్టించి బౌద్ధ జయంతి బుద్ధ పౌర్ణిమను ఘనంగా జరుపుకోవాలని నిర్మల్ జిల్లా భారతీయ బౌద్ధ మహాసభ అధ్యక్షులు ఆయుష్మాన్ కె మురళి, జనరల్ సెక్రెటరీ భుజంగరావు గైక్వాడ్ , తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామారావు వాగ్మా రే, భారతీయ బౌద్ధ మహాసభ సభ్యులుతెలిపారు.

## సదరం స్లాట్ బుకింగ్ నిరంతర ప్రక్రియ గా మార్చిన రాష్ట్ర ప్రభుత్వం

### వికలాంగులకు వినదగిన మాట అందించింది కాంగ్రెస్ ప్రభుత్వం.

### కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్ నాయక్.

నిర్మల్ మే 20 ( ప్రజా జ్యోతి )
తెలంగాణ రాష్ట్రంలోని వికలాంగులందరికీ శుభవార్త అందించింది . కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం, పుట్టుకతో చాలామంది చెవిటి గుడ్డి కుంటిగా పుట్టిన వారు కాకుండా విధి వంచితులుగా వికలాంగులుగా మారిన ఎందరో ప్రజలు దీనులకు సదరం స్లాట్ బుకింగ్ అంటే చాలా అతిపెద్ద సమస్యగా ఉండేది గత ప్రభుత్వంలో మూడు మాసాలకు ఒకసారి స్లాట్ బుకింగ్ అందివ్వగా అందులో జిల్లాల వారీగా 15 నుండి 20 వరకు వికలాంగుల కు స్లాట్ బుకింగ్ అందేది ప్రకటించిన తేదీ సమయాన స్లాట్ బుకింగ్ సమయం అయిపోయింది అంటూ ఎందరో విధి వంచితులు చెవిటి వారు గుడ్డివారు నిరాశతో



వెనుదిరిగి వెళ్లేవారు అట్టివారికి అతిపెద్ద గొప్ప శుభవార్తగా సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతర స్లాట్ బుకింగ్ ప్రక్రియగా మార్చారు ఇట్టి సదరం సర్టిఫికెట్ స్లాట్ బుకింగ్ నిరంతర ప్రక్రియను వికలాంగులందరూ వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ అన్నారు. ఇక నుండి సదరం స్లాట్ బుకింగ్ అనేది నిరంతర ప్రక్రియగా ఉ ఒటుంది. ఎవరైనా ఎపుడైనా స్లాట్ బుక్ చేసుకోవచ్చు అని అన్నారు. స్లాట్ బుక్ చేసుకోగానే స్లాట్ ఉన్నచో స్లాట్ క్యాంపు తేది, వెన్యూ చూపెడుతుంది. స్లాట్ లేనిచో రిజర్వులో ఉ ఒటుంది. ఎపుడైతే స్లాట్ షెడ్యూల్ ఇస్తారో వారికి ఆటోమేటిక్ గా స్లాట్ అల్లాట్మెంట్ జరుగుతుంది. స్లాట్ బుక్ కాగానే రిజిస్టర్డ్ మొబైల్ నంబర్కు డిపార్ట్మెంట్ ద్వారా ఎస్ఎంఎస్ పంపడం జరుగుతుంది. అందులో క్యాంపు అధికారులు స్లాట్ వివరాలు వారికి ఫోన్ ద్వారా తెలియజేయబడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఈ అవకాశానికి వికలాంగులందరూ రాష్ట్ర ప్రభుత్వానికి జే జే లు కొడుతూ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## ఖానాపూర్ విద్యానగర్ కాలనీవాసుల త్రాగు నీటి సమస్య పరిష్కరించిన మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం

ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మే 20
నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణం విద్యానగర్ కాలనీలో బోరు మోటార్ మరమ్మతులకు గురై త్రాగునీరు లేక కాలనీ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారని కాలనీవాసులు సమాచారం ఇవ్వగా ఈ సమస్యపై వెంటనే స్పందించి ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం కాలనీ వాసులకు మున్సిపాలిటి కార్యాలయం నుండి నూతన బోరు మోటార్ ను ఏర్పాటు చేయించి త్రాగు నీటి సమస్యను పరిష్కరించిన అనంతరం కాలనీవాసులు మున్సిపల్ చైర్మన్ ని అభినందించారు. ఖానాపూర్ పట్టణంలోని ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా వచ్చిన సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న సందర్భంగా పట్టణవాసులు అభినందిస్తున్నారు విద్యానగర్ తాగునీటికి అందించడానికి సహకరించిన మున్సిపాలిటీ వాటర్ సప్లై సిబ్బంది కి విద్యానగర్ కాలనీవాసులు అభినందించి ధన్యవాదాలు తెలిపారు



## జర్నలిస్టును బెదిరించిన అక్రమార్కుని పై హత్య నేరం కింద కేసు నమోదు చేయాలి.

### టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంకగారి భూమయ్య ల డిమాండ్.

నిర్మల్ మే 20 ( ప్రజా జ్యోతి )
సారంగాపూర్ మండలానికి చెందిన ఓ ప్రముఖ దినపత్రిక జర్నలిస్ట్ లక్ష్మీనారాయన ను బెదిరించిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యుజే ఐజేయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండూరి రవీందర్, వెంకగారి భూమయ్య అన్నారు. సోమవారం ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాలు నిర్భయంగా రాస్తున్న జర్నలిస్టుపై కొందరు అక్రమార్కులు దాడులు,





బెదిరింపులకు గురి చేస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే జిల్లా వ్యాప్తంగా జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని అన్నారు. వాస్తవాలను రాస్తూ ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్తున్న అధికారులు సరిగా స్పందించకపోవడం పట్ల ఈరోజు జర్నలిస్టుపై దాడులు జరుగుతున్నాయని అధికారులు కూడా ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. వార్తలు రాసినా రిపోర్టర్ ల పై దాడులు, బెదిరింపులకు గురిచేసిన వారిపై అత్యా నేరం కింద కేసు నమోదు చేసి న్యాయం చేయాలని అన్నారు. నిజాయితీగా వార్తలు వ్రాస్తుంటే అవి చూసి తట్టుకోలేక ఇటువంటి బెదిరింపులు చెయ్యడం సరైన పద్ధతి కాదని అన్నారు.

## దాన్యం దిగుమతులలో సమస్యలను అధిగమించాలి

### మిల్స్ స్టోరేజ్ కెపాసిటీ పై దృష్టి సారించాలి

### క్షేత్రస్థాయిలో ప్రతికూల పరిస్థితులను అంచనా వేయడానికి తహసిల్దారుల

### ఆర్డీవోలకు ప్రత్యేక చర్యలు

### కొనుగోలు కేంద్రాల కంట్రోల్ రూమ్ ద్వారా సమస్యల పర్యవేక్షణ చేయాలి

### సీఎంఆర్ వేగవంతం చేయాలి

### కొనుగోలు కేంద్రాల సమస్యలపై సమీక్ష

### మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి భారతి హొళికేరి

ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి :
రైతులకు ఇబ్బందులేకుండా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని రైస్



మిల్లులకు తరలించి ఎగుమతి,దిగుమతి, మిల్లింగ్ స్టోరేజ్ కెపాసిటీ సమస్యలపై సంబంధిత విషయాలను పరిష్కరించే విధంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి భారతి హొళీ కేరి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సివిల్ సప్లై ఆధ్వర్యంలో దాన్యం కొనుగోలు కేంద్రాల సమస్యలు, రవాణా ఇబ్బందులు, మిల్లర్స్ కెపాసిటీ, సీ.ఎం.ఆర్ జిల్లాలో అమలు తీరు సంబంధిత విషయాలపై మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, నరసాపూర్ ఆర్డిఓ శ్రీనివాస్, తూప్రాన్ ఆర్డిఓ జయచంద్రారెడ్డి, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, డీఏవో గోవింద్, డిసిఓ కరుణ, సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు తాసిల్దారులతో ప్రత్యేక అధికారి భారతీ హొళికేరి సమీక్షించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల సమస్యలను అధిగమించి కొనుగోలు చేసిన ధాన్యాన్ని సమయానికి రవాణా చేసి రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, చర్యలు తీసుకోవాలన్నారు, జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎగుమతి చేసుకోవడానికి మిల్లింగ్ కెపాసిటీ సరి చూసుకోవాలని లేని పక్షంలో, సిద్దిపేట, మెహబూబ్ నగర్ జిల్లాల మిల్స్ కు ధాన్యాన్ని ఎగుమతి చేయాలని చెప్పారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని చెప్పారు. పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పారు ఇందుకుగాను క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాల ప్రతికూల అంశాలను ఎప్పటికప్పుడు ఆర్డీవోలు తాసిల్దారులు పర్యవేక్షించాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో 321 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు దగ్గర నుంచి ధాన్యం సేకరించినట్లు చెప్పారు రైతులకు కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలతో తీసుకురావాలని అవగాహన కల్పిస్తూ , నాణ్యతతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు వాతావరణ అసమతుల్యత కారణంగా వర్షాల ప్రభావంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా టార్పులిన్స్ తో కప్పి రక్షించుకునే విధంగా రైతులకు చర్యలు చేపట్టామన్నారు. కొన్ని కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ మిల్స్ కు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. దాన్యం దిగుమతికి లారీల కొరత లేకుండా చూడాలని ఎగుమతి చేసిన ధాన్యాన్ని పెండింగ్ లేకుండా దిగుమతి చేసుకుని రైతులకు భరోసా కల్పించాలన్నారు కొనుగోలు కేంద్రానికి వచ్చి కాంటా పెట్టిన ధాన్యం ఎంత ఉంది, కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉంచిన ధాన్యం, ఇంకా కొనుగోలు కేంద్రాలకి రావాల్సిన ధాన్యం ఎంత ఉంది ఈ అంశాలపై స్పష్టతకు వచ్చి వీటికి సంబంధించి సమగ్ర నివేదికలు, అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ అభివృద్ధి పనుల పరిశీలన

నేరడిగొండ మే 20 (ప్రజా జ్యోతి ): మండలంలోని బుద్ధికొండ గ్రామపంచాయతీ లో నిర్వహిస్తున్న నర్సరీలను మండల అభివృద్ధి అధికారి రాజు వీర్



పరిశీలించాడని ఏపీవో వసంత్ రావు, పేర్కొన్నారు.అనంతరం ఎంపీడీవో పలు సూచనలు చేశారని రానున్న సంవత్సరానికి కావలసిన మొక్కలను ఈ నర్సరీల లో అభివృద్ధి పరచాలని పెరిగిన మొక్కలను, కంటికి రెప్పలా కాపాడాలని రానున్న సీజన్ కల్లా మొక్కలను సిద్ధం చేయాలని స్థానిక క్షేత్రస్థాయి సహాయ కులు, పంచాయతీ సెక్రటరీలకు సూచించాడని పేర్కొన్నారు.

## కారును ఢీ కొట్టిన లారీ

నేరడిగొండ మే 20 (ప్రజా జ్యోతి) జాతీయ రహదారి 44 పై లక్కంపూర్ సమీపంలో జరిగిన ప్రమాదంలో అదిలాబాద్




ద్వారక నగర్ కు చెందిన చంద్రశేఖర్ గౌడ్ దంపతులు, అదిలాబాదు నుండి నిర్మల్ బయలుదేరుతున్న కారుని వెనుక నుండి వస్తున్న లారీ డ్రైవర్ అధిక స్పీడు అజాగ్రత్తగా నడపడం వల్ల కారును ఢీ కొట్టిందని స్థానికులు తెలిపారు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కారులో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలయ్యాయని తెలిపారు.

## స్పాట్ కౌన్సిలింగ్ ను సద్వినియోగం చేసుకోండి

నేరడిగొండ మే 20( ప్రజా జ్యోతి):
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం బైపిసి, ఎంపీసీ, సీఈసీ,హెచ్ఇసి, ఒకేషనల్ కోర్సులలో స్పాట్ అడ్మిషన్లను ఈనెల 23న బాలికలకు ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్ లో, 25న బాలురకు లాల్ టెక్ డి, ఉట్నూర్ లో కౌన్సిలింగ్ ఉంటుందని టి టి డబ్ల్యూ ఆర్ ఎస్ బుగ్గారం ప్రిన్సిపాల్ కృష్ణవేణి, ఒక ప్రకటనలో పేర్కొన్నారు, ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## క్రీడాకారులకు పారితోషికం అందజేత

నేరడిగొండ మే 20 (ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలో జరగనున్న నేరడిగొండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనే యువ క్రీడాకారులను



ప్రోత్సహించడానికి ముత్యాలి భాయి హమ్ము నాయక్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ ఆడే నూర్ సింగ్ నాయక్, పి ఆర్ టి యు టి జి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు, లీగ్ లో ఆడటానికి అవసరమయ్యే బంతుల కొనుగోళ్లకు 5000 రూపాయల విలువగల బంతులను అందించడం జరిగిందని లీగ్ నిర్వాకులు జాదవ్ పవన్ కుమార్ పేర్కొన్నారు,ఈ కార్యక్రమం లో జట్టు కెప్టెన్ లఖన్ సింగ్, పాండు,మణిరాజ్, అనిల్, దినేష్, గణేష్,సిద్దూ లు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా యువకులకు గ్లోబల్ ఐకాన్ అవార్డ్

నిర్మల్ మే 20 ( ప్రజా జ్యోతి ):
నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన డా.ఈసవేని మనోజ్ యాదవ్,డా.తలకొక్కుల నరహరి లు గత దశాబ్ద కాలంగా ఎన్నో సామాజిక సేవలు చేసినందుకు గాను వారికి మంజునాథ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్లోబల్ ఐకాన్ అవార్డ్ ను సోమవారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో బీసీ కమిషన్ చైర్మన్ వకుళభరణం కృష్ణ మోహన్ రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డా.మనోజ్ యాదవ్ మాట్లాడుతూ అవార్డ్ రావడం పట్ల చాలా సంతోషంగా ఉందని,తమ మీద మరింత బాధ్యత పెరిగిందని యువత సామాజిక సేవ చేయడానికి మరింత ముందుకు రావాలని కోరారు.అవార్డ్ పొందినందుకు పలువురు వీరికి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలియచేశారని అన్నారు.



## శ్రీనివాసులు కు ఆర్థిక సహాయం చేసిన తోటి స్నేహితులు

### అభినందించిన డీఐజీ చౌహాన్

మహబూబ్ నగర్ మే 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ) తోటి స్నేహితునికి ఆర్థిక సాయం చేసిన 10 బెటాలియన్ బీచ్ పల్లి 1995 బ్యాచ్ మిత్రులకు జోన్ 7 జోగులాంబ, డీఐజీ ఎల్. ఎస్.



చౌహాన్, ఐపీఎస్ అభినందనలు తెలిపారు. 10వ బెటాలియన్ బీచుపల్లి నందు, 1995 బ్యాచ్ ఈ కంపెనీకి చెందిన శీనివాసులు హెడ్ కానిస్టేబుల్ 495 గత రెండు సంవత్సరాల క్రిందట పెరలసిస్ వచ్చి డ్యూటీ చేయలేక ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుచుండగా, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కి చెందిన బ్యాచ్ మిత్రులు అందరూ కలిసి 1,20,000/- రూపాయల చెక్ ని జోన్ 7 జోగులాంబ ఆఫీస్ మహబూబ్ నగర్ నందు సోమ వారం డీఐజీ చేతులమీదుగా అందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఐనవారే పట్టించు కోవడం లేదు అలాంటిది తోటి మిత్రులు అందరూ కలిసి ఆదుకోవడం చాలా సంతోష కరమైన విషయమని శ్రీనివాసులు మిత్రులందరికీ నా అభినందనలు అని అన్నారు.
ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు మిత్రులు ఇంతియాజ్, రాంగోవర్ధన్, గోపాల్ నజీర్ పాల్గొన్నారు.

## సామాన్య ప్రజలకు పోలీసులు అండగా ఉండాలి: ఎస్పీ హర్షవర్ధన్

మహబూబ్ నగర్ మే 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ) సామాన్య ప్రజలకు



పోలీసు అండగా ఉండాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యలయంలో ప్రజా పిర్యాదులలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పిర్యాదుదారులు హాజరై సమస్యలను ఎస్పీకి తెలియజేసి అర్జిలను సమర్పించారు. వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యదు దారులకు సత్వరమే న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజా వాణి లో 9 మంది పిర్యాదు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు పోలీసు అండగా ఉండాలని వారితో స్నేహబావంగా మేసులు కోవాలని తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకునికి పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి టౌన్, మే 20 (ప్రజా జ్యోతి): రైతు అధ్యక్షులు చీర్ల శాంతన్న ఇటీవల గుండెనొప్పితో బాధపడుతూ చికిత్స పొందారు. విశ్రాంతి తీసుకుంటున్న శాంతన్న పట్టణ



కేంద్రంలోని మర్రికుంట 9వ వార్డులో గల రైతు ఇంటికి మాజీమంత్రి నిరంజన్ రెడ్డి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా 9వార్డు ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ గౌడ్ ఇటీవల గుండెనొప్పితో బాధపడుతూ శస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరమార్శించించారు. ఆయన వెంట జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, దేవర్ల నరసింహ, మాధవ్ రెడ్డి, జాత్రునాయక్, మర్రికుంట శ్రీను, గోవర్ధన్ సాగర్, శంకర్ నాయక్, బాలకృష్ణ, నరేష్, చిట్యాల రాము, ప్రేమ్, చిన్నారెడ్డి, రాజు నాయక్, బాబు నాయక్, చందు నాయక్ తదితరులు ఉన్నారు.

## ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలి

### అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 20(ప్రజా జ్యోతి): రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం తడచిపోకుండ సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం గోపాల్ పేట లోని ఐ.కే.పి, సహకార సంఘం ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు.జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉన్నందున సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. మిగిలిన ధాన్యం పై టార్పలిన్ లు కప్పి ఉంచాలని, ధాన్యం తడిచిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



## మెడికల్ స్టూడెంట్స్ నెట్ వర్క్ రాష్ట్ర కార్యదర్శి గా అశ్విని నవదీప్

మహబూబ్ నగర్ మే 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ.యం.ఎ) అనుబంధ విభాగమైన మెడికల్ స్టూడెంట్స్ నెట్ వర్క్ ( యం.యస్.ఎన్ ) రాష్ట్ర కార్యదర్శిగా మహబూబ్ నగర్ కు చెందిన వైద్య విద్యార్థి అశ్విని నవదీప్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ఐ యం ఎ అధ్యక్షులు డాక్టర్ పి. కాళి ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జె.విజయ్ రావు, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి డాక్టర్ రాజేంద్ర కుమార్ యాదవ్ లు యం యస్ ఎన్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఐ యం ఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కాళి ప్రసాద్ చైర్మన్ గా వ్యవహరిస్తున్న మెడికల్ స్టూడెంట్స్ వర్క్ రాష్ట్ర కార్యదర్శిగా మహబూబ్ నగర్ కు చెందిన అశ్విని నవదీప్ నియామకం కావడం అభినందనీయం. హన్మకొండ లోని కాకతీయ మెడికల్ కళాశాల లో యం బి బి ఎస్ ఫైనల్ ఇయర్ చదువుతున్న మెడి సర్కిల్ కో ఆర్డినేటర్ గా, కాకతీయ మెడికల్ కళాశాల జూనియర్ డాక్టర్ల సంఘం (జూడా) జాయింట్ సెక్రటరీ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వైద్య విద్యార్థుల సమస్యల సాధనలో చురుకైన పాత్ర పోషిస్తున్న నవదీప్ ను ఐ ఎం ఎ రాష్ట్ర నాయకత్వం గుర్తించి యం యస్ ఎన్ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



**నిరంతరం శ్రమిస్తా నవదీప్**

రాష్ట్ర వ్యాప్తంగా వైద్య విద్యార్థులు ఎదుర్కుంటున్న సమస్యల సాధన కు నిరంతరం శ్రమిస్తానని రాష్ట్ర మెడికల్ స్టూడెంట్స్ వర్క్ కార్యదర్శి గా నూతనంగా ఎన్నికైన అశ్విని నవదీప్ అన్నారు. వైద్య విద్యార్థులు ఎదుర్కుంటున్న ఇబ్బందులపై ఐ యం ఎ సహకారం, యం యస్ ఎన్ కమిటీ సమన్వయంతో ఉన్నతాధికారులకు ఎప్పటి కప్పుడు ఉన్నతాధికారులకు ప్రాతినిధ్యం చేస్తూ వాటి పరిష్కారం కోసం తనదైన శైలిలో కృషి చేస్తానని అన్నారు. ఐ యం ఎ రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని అన్నారు. కాగా తన నియామకానికి సంపూర్ణ సహకారం అందించిన ఐ ఎం ఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి.కాళి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ విజయ్ రావు, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి డాక్టర్ రాజేంద్ర కుమార్ యాదవ్ లకు ఈ సందర్భంగా నవదీప్ ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉండగా అశ్విని నవదీప్ రాష్ట్ర కార్యదర్శి గా నియామకం కావడం పట్ల పలువురు వైద్య విద్యార్థులు అభినందలు తెలియ జేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## లాటరీ పద్ధతిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఔట్ సోర్సింగ్ పోస్టుల భర్తీ : జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 20 : గద్వాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేసేందుకు వివిధ పోస్టులకు వచ్చిన దరఖాస్తుల నుంచి అర్హులైన అభ్యర్థులను నిబంధనల ప్రకారం ఎంపిక చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ (స్థానిక సంస్థలు) తెలిపారు.సోమవారం గద్వాలలోని పాత ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆయా పోస్టులకు సంబంధించి జిల్లా సెలక్షన్ కమిటీ అధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఆదేశాల మేరకు అధికారులు అభ్యర్థులను లాటరీ ద్వారా ఎంపిక చేశారు.ఔట్ సోర్సింగ్ విధానంలో ఎంపిక చేసేందుకు మొత్తం 24 పోస్టులకు గాను 2,370 మంది దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. ఇందులో డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులు 11 ఉండగా 672 మంది, ఆఫీస్ సబార్డినేట్ పోస్టులు 9 కి గాను 1483 మంది,మూడు ల్యాబ్ అటెండెంట్ పోస్టులకు 201 మంది,ఒక థియేటర్ అసిస్టెంట్ పోస్టుకు 14 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇందులో రోస్టర్ ప్రకారం రిజర్వేషన్ల వారీగా అభ్యర్థులు,మీడియా ప్రతినిధుల సమక్షంలో లాటరీ తీయగా థియేటర్ అసిస్టెంట్ పోస్టుకు ఉషారాణి ఎంపికైంది. ల్యాబ్ అటెండెంట్ పోస్టులకు భవాని,సమ్రిన్ బేగం,ఎండి సమీర్ ఎంపికయ్యారు.డాటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాలకు సులోచన రాణి,పూజిత,జయలక్ష్మి,హారిక, లక్ష్మి,శేఖర్ రెడ్డి,సువర్ణ,యశోద, ప్రసాదరావు,శైలజ,భాస్కర్ ఎంపికయ్యారు. ఆఫీస్ సబార్డినేట్ పోస్టులకు అనిత,సుందర్ రాజు,



కళావతి,మంజుల,సుమలత, అన్వర్ భాష,పుష్పలత,ఉమలత, రేపల్లె జనార్దన్ ఎంపికయ్యారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో కాంతమ్మ,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు,జిల్లా ఉపాధి కల్పన అధికారిని ప్రియాంక,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే.జయ రాములు విగ్రహ ఏర్పాటుకు కౌన్సిల్ తీర్మానం చేయాలి

### మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లకు వినతి పత్రం అందజేసిన ఐక్యవేదిక

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 20(ప్రజా జ్యోతి): మాజీఎమ్మెల్యే,స్వర్గీయ.జయరాములు వర్ధంతి ఈనెల 24 న పురస్కరించుకొని ఆయన విగ్రహాన్ని వనపర్తిలో ఏర్పాటు చేసేందుకు కౌన్సిల్ తీర్మానం చేయాలని సోమవారం మున్సిపల్ చైర్మన్. పుట్టపాకల మహేష్, కౌన్సిలర్లకు అఖిల పక్ష ఐక్యవేదిక నాయకులు వినతి పత్రం అందజేశారు.దానికి స్పందించిన చైర్మన్,వైస్ చైర్మన్ ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉందని, దాని తర్వాత ఎమ్మెల్యే,కలెక్టర్ ను సంప్రదించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని తెలియజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ గతంలో కౌన్సిల్ మీటింగ్ జరుగుతున్నప్పుడు ఈ విషయమై అప్పటి చైర్మన్, కౌన్సిల్ సభ్యుల సమక్షంలోనే వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, కానీ దానికి వారు స్పందించలేదని అన్నారు.ఇప్పటివరకు స్వర్గీయ జయరాములు విగ్రహం నిర్మాణనికి తీర్మానం చేయకపోగా, ఆయన పేరు మీద ఉన్న పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ లాక్కొని, ఆ పేరు తొలగించి ఆఫీసు భవనానికి తీసుకున్నారని వాపోయారు.ఇలాంటి చర్యల వలన ప్రజలకు, నాయకులు దూరమవుతారని.. వెంటనే జయరాములు స్మారకార్థం నిర్మించిన పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ ను పునరుద్ధరించి వనపర్తి ప్రజలకు, ప్రజా సంఘాలకు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు గంధం



నాగరాజు, సిపిఐ కార్యదర్శి రమేష్,టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్, నాయకులు శివకుమార్ తదితరులు ఉన్నారు.

## టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలి:జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే20: టిఎస్ స్థానంలో టీజీగా మార్చాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రభుత్వ వివిధ శాఖలు,ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు ఏజెన్సీ పేర్లలో టీ ఎస్ బదులుగా టీ జీ గా



మార్చాలని ఆయన తెలిపారు.జిఓలు,నోటిఫికేషన్లు, నివేదికలు,లెటర్ హెడ్ లలో టీ జీ గా ఉండాలని, ప్రభుత్వ శాఖలు,సంస్థలు,ఆటనామస్ విభాగాలన్నీ దీనిని అధికారులు పాటించాలని ఆదేశించారు.తెలంగాణ ఇప్పటివరకు వాహనాల రిజిస్ట్రేషన్‌కు మాత్రమే పరిమితమైన టీజీ నిబంధన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని అధికారిక వ్యవహారాల కు వర్తింపజేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తక్షణమే ఇది అమల్లోకి వచ్చిందని కలెక్టర్ తెలిపారు.
ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశాల మేరకు ఇకపైన 'టీఎస్'అబ్రివేషన్ స్థానంలో అధికారికంగా 'టీజీ' అని మార్చుకునేల మే 30 వ తేదీన డెడ్ లైన్‌గా ఉందని,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నింటికి ఇది వర్తిస్తుందన్నారు.వెబ్‌సైట్ల తో పాటు అన్ని రకాల ఎలక్ట్రానిక్ డాక్యుమెంట్లు, రిపోర్టుల్లో ఇకపైన 'టీజీ'పదాన్నే (అబ్రివేషన్) వినియోగించాలని స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం'టీజీ' అనే అబ్రివేషన్‌ను అధికారికంగా గుర్తించడంతో ఈ మార్పును అన్ని విభాగాలూ అమల్లోకి తెచ్చేలా ఆయా డిపార్టెమెంట్ల కార్యదర్శులు,హెచ్ఓడీలు పర్యవేక్షించాలని సీఎస్ శుక్రవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారని తెలిపారు.'టీజీ'అనే అబ్రివేషన్‌ను ఇకపైన అధికారికంగా వినియోగించాలని,రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి కలిగిన (అటానమస్) సంస్థలు ఈ మార్పును కార్యాచరణలో పెట్టాలని అధికారులు వాడే లెటర్ హెడ్స్,రిపోర్టులు,నోటిఫికేషన్ లు, నేమ్ బోర్డులు, వెబ్‌సైట్‌లు, ఇతర అన్ని రకాల వినియోగంలో ఈ మార్పును చేపట్టాలని స్పష్టం చేశారన్నారు.దీంతో ఇప్పటివరకూ టీఎస్పీఎస్సీ (తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్), టీఎస్ఆర్టీసీ (తెలంగాణ స్టేట్ ఆర్టీసీ) తదితర పేర్లతో కొనసాగుతున్న సంస్థలు ఇకపైన టీజీపీఎస్సీ,టీజీఆర్టీసీ అని మార్చుకోవాలని అన్నారు.ప్రభుత్వ వివిధ శాఖలు, విభాగాల మధ్య జరిగే అంతర్గత కరస్పాండెన్స్ (ప్రత్యుత్తరాలు)తో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారంలోనూ 'టీజీ' అనే అబ్రివేషన్‌నే వినియోగించాలని స్పష్టం చేశారు.అన్ని శాఖలు, విభాగాలు ఈ మార్పులు చేపట్టిన అంశంపై ఆయా శాఖల కార్యదర్శులు ఈ నెల 30 వ తేదీ లోగా సాధారణ పరిపాలన శాఖ జాయింట్ సెక్రటరీ (కోఆర్డినేషన్)కు రాతపూర్వకంగా (యాక్షన్ టేకెన్ రిపోర్టు) తెలియజేయాలని సీఎస్ తాజా ఉత్తర్వుల్లో పేర్కొన్నారని, ఈ సందర్భంగా అన్ని కార్యాలయాల్లో టీ ఎస్ కు బదులు టీజీ గా మార్చి 26వ తేదీ లోగా నివేదికలు సమర్పించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

## బండారు రాధాకృష్ణ గారి దశ దినకర్మ లో పాల్గొన్న వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 20(ప్రజా జ్యోతి): వనపర్తి జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 31 వ వార్డు కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ దశ దినకర్మలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్స్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది.కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ కుటుంబానికి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ధశ దినకర్మలో నాయకులు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు, చీర్ల సత్యం, విభూతి నారాయణ,నందిమల్ల భువనేశ్వరి,లక్ష్మి రవి యాదవ్, జయసుధ మధు గౌడ్, వనపర్తి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణ బాబు, పజిల్, ఆదిత్య, శాంతన్న, సురేష్, కందికోట శ్రీను పాల్గొన్నారు.



## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

### పేకాట ఆడుతున్న 8 మంది వ్యక్తులపై కేసు నమోదు

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 20 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని మాగనూర్ మండలం వడ్వాట్ గ్రామ శివారులోని వెంకటరామ్ రెడ్డి అనే వ్యక్తి ఇంట్లో కొంతమంది డబ్బులు



పందెం పెట్టుకొని పేకాట ఆడుతుండగా నమ్మదగిన సమాచారంతో టాస్క్ ఫోర్స్,మాగనూరు పోలీసులు పేకాట స్థావరం దాడులు నిర్వహించారు. పేకాట స్థావరంపై పోలీసులు నిర్వహించిన దాడులలో 8 మంది వ్యక్తుల వద్ద 13,100/- రూ 7 సెల్ ఫోన్లు, పేక ముక్కలు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి గేమింగ్ ఆక్ట్ ప్రకారం 8 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మాగనూరు ఏఎస్ఐ మన్నన్ తెలిపారు.

## మక్తల్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా డీవీ. చారి ఎన్నిక

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 20 (ప్రజా జ్యోతి): లయన్స్ క్లబ్ మక్తల్ భీమా నూతన అధ్యక్షుడిగా 2024-2025 సంవత్సరానికి గాను డీవీ చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొత్త శ్రీనివాస్ గుప్తా ఎన్నికల అధికారిగా వ్యవహరించగా సీనియర్ సభ్యులు చంద్రకాంత్ గౌడ్,బి.కొండయ్య తదితరుల సమక్షంలో ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఇందులో భాగంగా సభ్యులందరూ ఏకగ్రీవంగా డీవీ చారిని నూతన లయన్స్ క్లబ్ మక్తల్ భీమా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు



డీవీ చారికి శుభాకాంక్షలు తెలిపారు. జులై నెలలో నూతన అధ్యక్షుడిగా డీవీ చారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కార్యక్రమంలో ప్రస్తుత అధ్యక్షుడు అంబాదాస్ రావు, సెక్రటరీ మఠం వాదిరాజ్, కోశాధికారి అంజన్ ప్రసాద్, ఎ.రవి కుమార్,అనుగొండ శ్రీనివాసులు, వీరేశం,కోళ్ళ వెంకటేష్, సత్యాంజనేయులు, గవినోళ్ల జైపాల్ రెడ్డి, సూగురు జైపాల్ రెడ్డి, ఆడెం శ్రీనివాస్,కట్టా వెంకటేష్,అంజిరెడ్డి, రాకేశ్,సాయి జ్యోతి వెంకటయ్య, సుజాత టీచర్,అరుణ టీచర్,జయశ్రీ టీచర్,తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ప్రజావాణి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 20(ప్రజా జ్యోతి): జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించే పోలీస్ ప్రజా వాణికి వచ్చే పిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వనపర్తి అడిషనల్ ఎస్పీ.రామదాసు తేజోవత్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని



నిర్వహించారు.అయా మండలాల నుంచి పిర్యాదుదారులు ప్రజావాణిలో ఏఎస్పీకి వినతులు సమర్పించారు.ఫిర్యాదుదారుల సమస్యలను విన్న ఆయన వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు ఆదేశించారు.జిల్లా నలుమూలల నుండి 06 పరస్పర గొడవలు, 04భార్యాభర్తల ఫిర్యాదులు, 04 భూతగాదా ఫిర్యాదులు పిర్యాదులు రాగ...మొత్తం 14 ఫిర్యాది దారులు వచ్చాయని అన్నారు.

## వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 20(ప్రజా జ్యోతి ): వనపర్తి నియోజకవర్గంలో మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.సోమవారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ కూతురు కుమారుడు పుట్టు పంచ కార్యక్రమంలో పాల్గొని ఆ చిన్నారులను ఆశీర్వదించారు.అనంతరం యాపర్ల గ్రామంలో సీనియర్ నాయకులు



అలిపిరి అనారోగ్యంతో ఉండడం వలన వారిని పరామర్శించి తగు సూచనలు తెలియపరిచారు.అలాగే ఖుణ్యాదిపూర్ గ్రామంలో సీనియర్ కార్యకర్త బాలరాజు తండ్రి చనిపోవడం విషయం తెలుసుకుని ఆ ఇంటికి వెళ్లి వారికి నివాళులర్పించారు.అనంతరం ఆ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందించారు.అదేవిధంగా వనపర్తి పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ జహంగీర్ మేనకోడలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం వారితో ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మీడియా కోఆర్డినేటర్ నందిమల్ల అశోక్,మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు, పెబ్బేరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కర్రే స్వామి,మాజీ ఎంపీపీ రాజశేఖర్,సీనియర్ నాయకులు మాధవరెడ్డి, సితార విద్యార్థి విభాగం అధ్యక్షుడు కిషోర్ కుమార్ రెడ్డి,మీడియా కోఆర్డినేటర్ రమేష్,సీనియర్ నాయకులు తదితరులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## సిపిఐ పోరాటంతో కూలీలకు సౌకర్యాలు ఏర్పాటు

**కేసముద్రం, మే 20(ప్రజా జ్యోతి):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న కూలీలకు సౌకర్యాలుకల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించడం వలన కూలీలకు అధికారులు కనీస సౌకర్యాలు కల్పించారని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. సోమవారం మండల మండల కేంద్రంలో ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ అమీనాపురం గ్రామంలో ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశంలో కనీస సౌకర్యాలైన త్రాగునీరు, టెంటు (నీడ), ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో లేకపోవడం వలన కూలీలు ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో పని ప్రదేశం దగ్గర వెళ్లి కూలీల సమస్యలను తెలుసుకొని వారి సమస్యల పరిష్కారం కోసం అధికారుల దృష్టికి పత్రికల ద్వారా తెలపడం జరిగిందన్నారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం కూలీలకు సౌకర్యాలు తక్షణమే కల్పించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిక చేసిన నేపథ్యంలో స్పందించిన గ్రామపంచాయతీ కార్యదర్శి కందిపాటి శిరీష, ఫీల్డ్ అసిస్టెంట్ చీపిరి మల్లయ్య లు కూలీలకు సౌకర్యాలు కల్పించారన్నారు. భవిష్యత్తులో కూలీలకు ఏ సమస్యలు వచ్చిన సిపిఐ పార్టీ వారికి అండగా ఉండి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందన్నారు. కనీససౌకర్యాలు కల్పించేందుకు కృషి చేసిన సిపిఐ పార్టీకి, అధికారులకు కూలీలు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి దాసరి లింగస్వామి పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేయాలి

జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి బ్యూరో మే 20(ప్రజా జ్యోతి):** జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాల నుంచి వచ్చిన 13 మంది పిర్యాదుదారుల నుంచి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఫిర్యాదులను స్వీకరించి, ఆయా ఫిర్యాదులను సంబంధిత పోలీసు స్టేషన్ల అధికారులు సత్వరంగా పరిష్కరించాలని ఆదేశించారు. పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడం బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సివిల్ వివాదాలను కోర్టులోనే పరిష్కరించుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ పోలిసు అధికారులను ఆదేశించారు.

## ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మే 20.** ప్రజావాణి కార్యక్రమంలో సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు అందచేసిన దరఖాస్తులు పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 15 దరఖాస్తులను ఆయన స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖలకు ఆయన ఎండార్స్మెంట్ చేశామని ఆయన పేర్కొన్నారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే అధికారులను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**కేసముద్రం, మే 20(ప్రజా జ్యోతి):** రెవిన్యూ పరంగా అత్యధిక ఆదాయం కలిగిన కేసముద్రం రైల్వే స్టేషన్లో ప్రయాణికుల సౌకర్యార్థం మరో రెండు రైళ్లకు.హాల్టింగ్ కల్పించాలని, అదేవిధంగా ప్రయాణికుల సౌకర్యార్థం కోచ్ డిస్ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలని సోమవారం రైల్వే అధికారులను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వివిధ పార్టీలకు చెందిన నాయకుల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని చీఫ్ కమర్షియల్ మేనేజర్ ప్రవీణ్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు . కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులురావుల మురళి,కాంగ్రెస్ జిల్లా నాయకులుబండారు దయాకర్, పిసిసి మాజీ సభ్యులు గుగులోతు దస్రు నాయక్, బనిశెట్టి వెంకటేష్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పొదిలనరసింహారెడ్డి, ఇంటర్సిటీ మణుగూరు ఎక్స్ప్రెస్ హాల్టింగుల కొరకు రైల్వే అధికారులను కాంగ్రెస్ నాయకులు కలిశారు.ఈ సందర్భంగా రైళ్ల హాల్టింగు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, టౌన్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి, జిల్లా నాయకులు బండారు దయాకర్, మండల పార్టీ కోశాధికారి చిదురాల వసంతరావు, కాంగ్రెస్ నాయకులు బనిశెట్టి వెంకటేష్, భూలోక రెడ్డి, జున్నుతుల దేవేందర్ రెడ్డి, పోలేపల్లి పుల్లారెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందవద్దు

* చివరి గింజ వరకు కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదే.
* రైతులను రైస్ మిల్లర్లు ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవు..
* నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట మే 20 (ప్రజా జ్యోతి) గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.ఆదివారం నర్సంపేట నియోజకవర్గం వ్యాప్తంగా అలాగే గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలను పట్ల ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడారు. వర్షాలకు ధాన్యం తడిసిందని రైతులు ఆందోళన చెందవద్దని,కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు భరో సా ఇచ్చారు.తడిసిన ధాన్యాన్ని నాణ్యత లోపం పేరుతో రైతులను రైస్ మిల్లర్లు ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.అలాగే తడిసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు కటింగులు చేయరాదని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన తరలించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.
ధాన్యం కొనుగోళ్లపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు.రైతు సంక్షేమానికే కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.తడిసిన ధాన్యం పట్ల రైతులను ప్రతిపక్ష పార్టీల నాయకులు ఉసిగొల్పడాన్ని ఖండిస్తున్నట్లు ప్రకటించారు.ధాన్యం కొనుగోళ్లపై తక్షణమే దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశిస్తూ కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహించరాదన్నారు.నిత్యం నియోజకవర్గ రైతులకు అండగా నిలుస్తానని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు.

## అధికారులు ప్రభుత్వ పథకాలపై సమగ్రమైన అవగాహన ఉండాలి



అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు.

**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి, మే20.** అసిస్టెంట్ సెక్షన్ అధికారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేయు పథకాలపై సమగ్రమైన అవగాహన పెంపొందించుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో ఐదు రోజుల పాటు జిల్లా పర్యటనకు విచ్చేసిన 27 మంది అసిస్టెంట్ సెక్షన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజల జీవన విధానంపై చిట్టచివరి ఇంటిని కూడా పరిశీలించి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సిబ్బంది విధులు ఇలా అన్ని రకాల అంశాలపై శాఖల వారీగా అవగాహన కల్పించుకోవాలని తెలిపారు. గ్రామస్థాయి పర్యటన భవిష్యత్ ఉద్యోగ జీవితానికి ఎంతో ఉపయోగపడుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజాసేవలో మంచి ఉద్యోగులుగా రాణిస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఆయన పేర్కొన్నారు. ఉత్తర రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రానికి చాలా వ్యత్యాసం ఉంటుందని గ్రామీణ ప్రాంతాలు అత్యధికంగా కలిగిన టువంటి రాష్ట్రం కాబట్టి ప్రజల జీవన విధానం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ నెల 20వ తేదీ నుండి 24వ తేది వరకు కేంద్ర ప్రభుత్వ అసిస్టెంట్ సెక్షన్ అధికారుల బృందం జిల్లాలో పర్యటిస్తుందని, పర్యటనలో భాగంగా గ్రామాల్లో బస చేయాల్సి ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు రాకుండా పర్యవేక్షణ చేయాలని ఎంపిడిఓ లకు సూచించారు. 27 మంది అధికారులు 5 రోజుల పాటు గన్ పూర్ మండలంలోని చెల్పూర్, రేగొండ మండలంలోని కొడవటంచ, కాటారం మండలంలోని గంగారం,మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం, భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు గ్రామాల్లో అధికారుల బృందం పర్యటించనుందని ఆయన తెలిపారు.
అదే గ్రామాల్లో అధికారులు బస చేయాల్సి ఉంటుందని అందువల్ల సౌకర్యాలు కల్పనలో ఎలాంటి లోటు పాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలని ఎంపి డిఓలను ఆదేశించారు. భౌగోళిక, సామాజిక, ఆర్థిక స్థితిగ తులు, ప్రజల జీవన విధానం, పంటలు, ఎస్సి, ఎస్టీ ఆవా సాలు వారి జీవన ప్రమాణాలు తదితర అంశాలను క్షుణ్ణం గా అధ్యయనం చేయాలని అన్నారు. ఆయా గ్రామాల్లో అధికారులు పరిశీలించే అంశాలపై ఎంపిడిఓలు కార్యాచరణ ప్రణాళికను అందచేయాలని తెలిపారు.ఈ సమావేశంలో డాక్టర్ మర్రిచెన్నారెడ్డి ఇన్స్టిట్యూట్ ట్రైనింగ్ మేనేజర్ కుమార స్వామి, సిపిఓ శామ్యూల్, డిఆర్డిఓ నరేష్, ఆయా మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## జనగామను వీరనారి చాకలి ఐలమ్మ జిల్లాగా నామకరణం చేయాలి




**పాలకుర్తి మే 20( ప్రజా జ్యోతి)** చారిత్రక నేపథ్యం ఉన్న జనగామ జిల్లాకు తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని తెలంగాణ రజక ఉత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మధార్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నియోజకవర్గం కేంద్రంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం సంఘం కార్యాలయంలో వృత్తిదారుల సంఘం మండల ఉపాధ్యక్షులు గుమ్మడి రాజు పాపయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మధార్ పాల్గొని మాట్లాడుతూ జనగామ ప్రాంత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పుట్టినిల్లుని, చారిత్రక సాయుధ పోరాటములో నిజాం ప్రభుత్వానికి ఎదురొడ్డు పోరాడిన గడ్డ జనగామ వారసత్వ సాయిద రైతాంగ పోరాటానికి ప్రాణాలు ఎదురొడ్డి పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు.. భాంచంన్ దొర నీ కాళ్ళు మొక్కుతా అనే గులాంగిరి విధానానికి తిరుగుబాటు చేసి తెలంగాణలో పేరుగాంచిన స్థానిక జమీందార్ రాపాక రామచంద్రారెడ్డికి ఎదురొడ్డిన పోరాటం చేసిన వీర వనిత ఐలమ్మని భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం తాడిత పీడిత సబ్బండ కులాలను ఏకం చేసి భూస్వాముల విధానాలకు వ్యతిరేకంగా శ్రామిక వర్గ ప్రయోజనం కొరకు తన జీవితాన్ని ధారపోసిన వీరవనిత చాకలి ఐలమ్మ జిల్లాగా జనగామ కు పేరు పెట్టాలని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా తీర్మానం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం నాయకులు చిట్యాల వెంకన్న, డాక్టర్ లొంక మల్లేష్, గుమ్మడి రాజు కొమురయ్య, చిట్యాల మధు, చిట్యాల సంపత్, గుడికందుల రవి,తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలకు వాత పెట్టాలి

**తొర్రూరు, మే 20 ( ప్రజా జ్యోతి):**వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు కర్రు కాల్చి వాత పెట్టాలి అని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం తొర్రూరు లో స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.ఈసమావేశంలో వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గారు, కామారెడ్డి ఎమ్మెల్యే, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జీ కాటిపల్లి వెంకట రమణా రెడ్డి లు పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈసందర్భంగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ మోసపూరిత హామీలను ఇచ్చి నిరుద్యోగులను, ఉపాధ్యాయులను, విద్యార్థుల ను,మేధావులను మోసం చేసి అధికారంలో కొనసాగిన, కొనసాగుతున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ లకు ఉ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని, ఈ ఎన్నికల్లో ఈ రెండు పార్టీల కు సరైన బుద్ధి చెప్పాలని కోరారు.అనంతరం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి గారు మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రదాని నరేంద్ర మోడీ గారి కి కానుకగా అందించాలని కోరారు.ఉపాధ్యాయ,ఉద్యోగ, నిరుద్యోగ మరియు విద్యార్థుల పక్షాన గత ముప్పై సంవత్సరాలుగా పోరాడుతున్న బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గారు ఎమ్మెల్సీ గా గెలిపిస్తే మండలిలో సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి,ప్రజల పక్షాన నిలబడి పోరుబాట పట్టి ప్రశ్నించే గొంతుక అవుతాడని, పట్టభద్రులు విచక్షణతో ఆలోచించి బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.
ఈసమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల అశోక్ రెడ్డి,లేగా రాం మోహన్ రెడ్డి, జిల్లా, మండల నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, పల్లె కుమార్, రంగు రాములు,దొంగరి మహేందర్,దుబ్బ రాజశేఖర్, సుంకరనేని కోటేశ్వర్,రచ్చ కుమార్, సాయిని ఝాన్సీ, మోడపల్లి సోమన్న,అలిసేరి రవిబాబు,గడ్డం నరేందర్, శ్రీకాంత్, చలువాది సత్యనారాయణ, కిన్నెర యాదగిరి, సురేష్, సుధాకర్, రాజేష్, మంగళపల్లి యాకయ్య, గడల శేఖర్, రాజకుమార్, నవీన్, సంతోష్, శివ, రాజు, అనిల్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ భూములను కాపాడాలి

- ఎండోమెంట్ శాఖ పరిశీలకులుశ్రీమతి నందనం కవిత



**మరిపెడ,మే20(ప్రజా జ్యోతి)** మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో శ్రీ అగస్తేశ్వర స్వామి ఆలయ భూములను కాపాడుకోవాలని ఆమె గ్రామస్తులకు సూచించారు. సోమవారం దేవుని భూముల కౌలు వేలంపాటకు హాజరైన ఆమెకు ఆలయ పూజారి ప్రసాద్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన వేలంపాటలో ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 285 సర్వే నెంబర్లు 14 ఎకరాల 25 గుంటలు, 290 సర్వే నెంబర్లు ఏడు ఎకరాలు, 291 సర్వే నెంబర్లు 7 ఎకరాల 5 గుంటలు, 292 ,294,295,296 సర్వే నెంబర్లలో ఆరు ఎకరాల రెండు గంటలు వ్యవసాయ భూమి కలదు అన్నారు. అయితే ఈ భూములలో గతంలో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు మట్టి తవ్వకాలు, జరిపారని అలాంటి చేసినట్లయితే దేవదాయ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ భూములను రక్షించుకునే బాధ్యత గ్రామస్తులదేనని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ ఈవో కె వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ మార్క్ శేఖర్, అర్చకులు ప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

-దేవుని భూమి
కౌలు వేలం పాట 27 ఎకరాలకు రూ:లక్ష 18 వేలు

శ్రీ ఆగస్టేశ్వర స్వామి ఆలయం సంబంధించిన భూములను దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో గ్రామస్తులు వేలం పాడారు. 27 ఎకరాల భూమికి లక్ష 18 వేల రూపాయలను గ్రామానికి చెందిన రైతులు కౌలుకు వేలంపాట పాడారు.ఈ వేలం పాట కార్యక్రమంలో దేవాదాయ శాఖ డివిజనల్ పరిశీలకులు శ్రీమతి నందనం కవిత, ఈవో కె వేణుగోపాల్, జూనియర్ అసిస్టెంట్ మార్క్ శేఖర్, అర్చకులు ప్రసాద్ శర్మ, గ్రామస్తులు ఒంటి కొమ్ము సుధాకర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి చంద్రారెడ్డి, తల్లాడ వెంకట రామారావు, రావుల వెంకటరెడ్డి, కురియాల రాములు, జినక వీరయ్య జిన్నలచ్చయ్య, రాయల రవి, అలవాల యాదగిరి, జినక ఉపేందర్, పోలేపొంగు ఎల్లయ్య, మేస్త్రి వెంకయ్య, జినక ఉప్పలయ్య, జిన్నా ఎల్లయ్య,జినక వెంకన్న, తదితరులు ఉన్నారు.

## సమాజానికి స్ఫూర్తి బిపిన్ చంద్ర పాల్



ఆర్ఎస్ ఎస్ కార్యవాహక్ చేపూరి రామచందర్ రా వు స్వాతంత్ర్య పోరాటంలోఆనాటి బ్రిటిష్ సేనలతో పోరాడిన యోధుడు వందేమాతరం ఉద్యమ సారథి బిపిన్ చంద్ర పాల్ నేటి యువతకు స్పూర్తి కావాలని ఆర్ఎస్ఎస్ కార్యవాహక్ చేకూరి రామచందర్ రావు అన్నారు. బిపిన్ చంద్ర పాల్ 92వ వర్ధంతి కార్యక్రమం సోమవారం మానుకోట నేతాజీ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ కందుల నాగరాజు ఆధ్యక్షతహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారతీయులంతా స్వాతంత్ర్య పోరాట వీరులను తప్పక స్మరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో, కుదురు పాక వివేక్, భారత్ వికాస్ పరిషత్ సభ్యులు వివి నాగేందర్, తక్షశిల విశ్వవిద్యాలయం కరస్పాండెంట్ దామోదర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మనోజ్ పురోహిత్, మామిడాల సుధర్శనం, చిట్టిమల్ల రఘు, దుగ్గి రాజు, శ్రీరంగం శోభన్ బాబు, లక్ష్మి నారాయణ, గంటా వెంకటరమణారెడ్డి, ప్రజ్వల్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి



**పాలకుర్తి మే 20 ( ప్రజా జ్యోతి)** రానున్న పట్టభద్రుల ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికు _మీ అమూల్యమైన మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జిల్లా నాయకులు, బిఆర్ఎస్ మండల ఇన్చార్జి పల్ల సుందర్ రాంరెడ్డి కోరారు. మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాలతో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పళ్ళ సుందర్ రామ్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్గొండ ఎం ఎల్ సి పట్టభద్రుల ఎన్నికలలో ఉద్యమ నాయకుడు పళ్ళ రాజేష్ రెడ్డికీ మొదటి ఒకటవ ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించగలరని తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్, బాజీ సర్పంచ్ యాకాంతరావు, ఎంపీటీసీ ఎడవెల్లి పురుషోత్తం, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 24న పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**ఈనెల 24 శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా డిప్లొమా కోర్సులలో ప్రవేశానికి పాలిసెట్- 2024 ఎంట్రన్స్ పరీక్షను నిర్వహిస్తున్నట్లు పాలిసెట్ - 2024 ములుగు జిల్లా కో ఆర్డినేటర్,ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం తెలిపారు.ములుగు జిల్లాలో రెండు సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒక సెంటర్, బండారుపల్లి మోడల్ స్కూల్ లో మరో సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ రెండు సెంటర్లలో ఇప్పటివరకు 675 మంది విద్యార్థులను కేటాయించినట్లు తెలిపారు. విద్యార్థులకు ఈ క్రింది సూచనలు చేశారు.24న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 నిమిషాల వరకు పరీక్ష ఉంటుంది. విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షకు నిర్ణీత సమయం కంటే ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించబడదు.అదే విధంగా పరీక్ష పూర్తయ్యే వరకు పరీక్ష హాలును విడిచి వెళ్ళరాదు.పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఇటీవల డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ తో మాత్రమే హాజరు కావలసి ఉంటుంది. విద్యార్థులు తమ వెంట హెచ్ బి పెన్సిల్,పెన్ను, ఎరేజర్,షార్ప్నర్ వంటివి మాత్రమే తీసుకురావల్సి ఉంటుందని పేర్కొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రహరీ గోడను నిర్మించాలి

•డిప్యూటీడిఎంహెచ్వో అంబరీష

**కేసముద్రం, మే 20(ప్రజా జ్యోతి):** మండలం లోని తాళ్ళపూసపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రహరీ గోడను నిర్మించాలని సోమవారం డిప్యూటీ డిఎంహెచ్వో అంబరీష దృష్టికి సిపిఎం మండల నాయకుడు గోడిశాల వెంకన్న తీసుకెళ్ళారు. ఈ మేరకు ప్రహరీ గోడ నిర్మాణానికి పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిర్మాణానికి కృషి చేస్తానని డిప్యూటీ డిఎంహెచ్ఓ సానుకూలంగా స్పందించారు.



## రైతులకు సబ్సిడీపై విత్తనాలను అందుబాటులో ఉంచాలి:

హుజూర్ నగర్ మే 20 ( ప్రజా జ్యోతి)
వర్షాకాలం సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు సబ్సిడీపై జీలుగ,పెసలు,కందులు,వేరుశనగలు అందుబాటులో ఉంచాలని,హుజూర్



నగర్ ఏవో స్వర్ణ కు తెలంగాణ రైతు సంఘం కౌలు రైతుల రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కి రైతులకు సబ్సిడీపై ఎరువులు అందించాలని కోరారు. ఆయకట్టు ప్రాంతంలోని రైతులు వ్యవసాయ పనులకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకుంటున్నందున వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి, వారికి తగిన సూచనలు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపాకుల మురళి,పాశం వీరబాబు, ఇందిరాల లక్ష్మి,వెంకటి,వెంకన్న,వీరయ్య,సైదులు, పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న గెలిపించాలి: ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్

తుంగతుర్తి మే 20 (ప్రజా జ్యోతి)
ఈనెల 27 న జరగనున్న ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు తప్పట్ల శంకర్ కోరారు.



సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశమైన ఆయన మాట్లాడుతూ... ప్రశ్నించే గుంతక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పట్టపదుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. రాజ్యాంగాన్ని నాశనం చేయాలని బిజెపి కుట్ర చేస్తుందని, గిరిజనులు దళితులు వెనుకబడిన వర్గాలకు కల్పించిన రిజర్వేషన్లను రద్దు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం వల్ల దళిత గిరిజనులు బలహీన వర్గాలు తమ హక్కులను, వారికి రావలసిన వాటాలను కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత గిరిజ బహుజనులకు వెనుకబడిన వర్గాలకు దేశంలో ఆషామాషాగా రిజర్వేషన్లు రాలేదని, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ అమలు చేయడం వల్ల రిజర్వేషన్ అమలులో ఉన్నాయని అన్నారు. అలాంటిది నేడు బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చూస్తుందన్నారు. పట్టబద్ధుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న తనకున్న ఆస్తిని ప్రభుత్వానికి రాసిచ్చి ఎమ్మెల్సీగా పోటీ చేయడం మామూలు విషయం కాదన్నారు. తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులంతా అండగా నిలిచి ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓట్లతో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జీవో 46తో నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ.. బంగారం, నగదు అపహరణ

చౌటుప్పల్ , మే 20( ప్రజా జ్యోతి ) :
తాళం వేసి ఉన్న ఇంటి తాళం పగుల గొట్టి బంగారం, నగదును చోరీ





చేసిన ఘటన చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం లో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం..దేవలమ్మ నాగారం గ్రామానికి చెందిన వరకాంతం రంగారెడ్డి తండ్రి ప్రతాఫ్ రెడ్డి ఈనెల 18 న భార్య తో కలిసి ఆరోగ్యం బాగాలేదని హైదరాబాద్ ఆసుపత్రికి వెళ్లారు.

ఈనెల 20వ తేదీ సోమవారం ఉదయం ఇంటి తలుపు తెరిచి ఉన్నాయని గమనించిన ఇంటి పక్కన వాళ్ళు రంగారెడ్డి కి సమాచారం ఇచ్చారు. రంగారెడ్డి హైదరాబాద్ నుంచి దేవలమ్మ నాగారం వచ్చి చూడగా ఇంటితాళం విరగొట్టి తలుపులు తెరిచి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లిచూడగా బీరువాలు పగులగొట్టి అందులో ఉన్న 5 తులాల బంగారం, కొంత నగదు చోరి జరిగినట్లు గుర్తించారు. ఈ ఘటనపై సోమవారం బాధితుడు రంగారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యాదగిరి తెలిపారు.

# ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డిని గెలిపించండి

తుంగతుర్తి మే 20 (ప్రజా జ్యోతి)
పట్టభద్రుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రశ్నించే గొంతుకైనా రాకేష్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మట్టపల్లి వెంకట్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. రాకేష్ రెడ్డి హన్మకొండ జిల్లాలోని ఒక మారుమూల గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించారని ప్రతిష్టాత్మక సంస్థ బిట్స్ పిలానీలో విద్యాభ్యాసం చేశారని పేర్కొన్నారు. రాకేష్ రెడ్డి కే తొలి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో వేసి గెలిపించాలని కోరారు. ప్రజాసేవ చేయాలనే ఉద్దేశంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి



అడుగుపెట్టారని అన్నారు. రాకేష్ రెడ్డి అద్భుతమైన వాగ్దాటితో పాటు పోరాట పటిమ,ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వం కలిగిన వ్యక్తి అన్నారు. సమకాలీన రాజకీయ అంశాలపై ఆర్థిక స్థితిగతులపై ప్రముఖ వార్తాపత్రికల్లో రాకేష్ రెడ్డి ఆర్టికల్స్ రాశారని తెలిపారు. విద్యార్థి నిరుద్యోగ ఉద్యోగుల సమస్యల హక్కులపై టీవీ చర్చల్లో చురుగ్గా పాల్గొని గళం విప్పిన నేత రాకేష్ రెడ్డి అన్నారు. వరంగల్లో వరదలు వచ్చినప్పుడు కరోనా మహమ్మారి సమయంలో ప్రజలకు అండగా నిలిచి తన వంతు సహాయాన్ని అందించారని అన్నారు. ఉన్నత విద్యావంతుడు ప్రశ్నించే తత్వం కలిగిన రాకేష్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపిస్తే పట్టభద్రుల గొంతుకగా నిలిచి నిరుద్యోగుల కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తారని కోరారు.

## పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న ను భారీ మెజారిటీతో గెలిపించాలి

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి,మే 20(ప్రజాజ్యోతి)
నల్లగొండ,ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో





కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి,తీన్మార్ మల్లన్న ను అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని కోరిన భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి పట్టణం లోని వై ఎస్ ఆర్ గార్డెన్ లో జరిగిన భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యావంతుడు స్నేహ శీలి కష్ట కాలంలో సామాన్య ప్రజలను విద్యార్థులను అన్ని విధాలా, ఆదుకున్న ప్రజా సేవకుడు తీన్మార్ మల్లన్న అని కొనియాడారు అదే విధంగా, నిరుద్యోగులకు ప్రభుత్వ పరంగా ఉద్యోగాలు కల్పించేందుకు మరియు ప్రయివేట్ పాఠశాల సమస్యలు తీర్చడం లో కృషి చేయడం తో పాటు ప్రయివేట్ కళా శాలలో, పెండింగ్ లో ఉన్న ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయడం లో ప్రభుత్వం తో నేరుగా,మాట్లాడి పట్టభద్రుల సమస్యలు పరిష్కారం చేస్తాడని అన్నారు. అలాగే ప్రభుత్వం వచ్చిన 5నెలల్లో 30.000ఉద్యోగాలు ముఖ్యమంత్రి కల్పించారని అన్నారు. అదే విధంగా పట్టభద్రుల సమస్యలన్నీ పరిష్కార%శీ% కావాలంటే పట్ట బద్రులైన విద్యార్థులు ఉద్యోగులు ఉపాధ్యాయులు అధ్యాపకులు, ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో పనిచేసే, పట్ట బద్రులందరూ తీన్మార్ మల్లన్న రెండవ సీరియల్ నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేష్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల,వలిగొండ ఎంపీపి నూతి రమేష్.పీసీసీ కార్యదర్శి తంగెల్లపల్లి రవికుమార్ మున్సిపల్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ అసెంబ్లీ అధ్యక్షులు అవేస్ చిస్తీ,యువజన జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్ మహిళ పట్టణ అధ్యక్షులు కాళ్ళ స్వాతి,మాజీ చైర్మన్ దొనకొండ వనిత చిక్కుల వెంకటేష్. శామ్ గౌడ్ మాజీ సర్పంచ్ ఆదినారాయణ ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ రంగంలో భారత్ ను ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిపింది మోడీ

కోదాడ టౌన్ మే 20 ( ప్రజా జ్యోతి)
నిర్మాణ రంగంలో భారతదేశాన్ని ప్రపంచంలో నేడు నెంబర్ వన్ స్థానంలో నిలిపిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీదే నని





మాజీ మంత్రి ఈటల రాజేందర్ బిజెపి పార్టీ జాతీయ నాయకులు బిబి పాటిల్ లు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల శాసనమండలి బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ నుండి విజయాన్ని ఆకాంక్షిస్తూ నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు 1947 నుండి 2014 వరకు దేశంలో జాతీయ రహదారులు అధ్వానంగా ఉండేవని 2014 నుండి 24 వరకు పదేళ్ల కాలంలో ప్రపంచం గుర్తించిన విధంగా భారతదేశంలో జాతీయ రహదారులు నిర్మించిన రికార్డు మోడీదే అన్నారు గతంలో రోజుకి 11 కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మిస్తే మోడీ పాలనలో రోజుకు 37 కిలోమీటర్ల జాతీయ రహధారులు నిర్మించారన్నారు. గరీబీ హఠావో అని ఇందిరాగాంధీ నుండి మొదలు కొని నేడు రాహుల్ గాంధీ వరకు అంటున్నారే తప్ప వాళ్ళ హయాంలో పేదలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు.

## బాక్స్ డ్రైన్ పనులు వేగవంతానికి చర్యలు

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మే 20, (ప్రజాజ్యోతి):
కాలనీలలో బాక్స్ డ్రైన్ పనులను వేగవంతం చేస్తామని అందుకు సంబంధించిన అధికారులను ఆదేశించ నున్నట్లు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవా రం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని షిరిడీ నగర్, కళ్యాణ్ నగర్, సిఫె ల్ కాలనీల ప్రజలు తమ కాలనీలలో గతంలో చేపట్టిన బాక్స్ డ్రైన్ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరుతూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతి ప త్రం సమర్పించారు. దీనికి సానుకూలంగా స్పందిం చిన ఎమ్మెల్యే మాట్లాడు తూ..కాలనీలలో బాక్స్ డ్రైనేజీ పనులను వేగవం తం చేసేందుకు అవసర మైన చర్యలు తీసుకుం టామని చెప్పారు. ఈ కార్యక్రమంలో షిరిడీ నగర్ కాలనీ అధ్యక్షుడు రంజి త్ కుమార్, ఉపా ధ్యక్షుడు ఆనంద్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ రాధా రాణి, ప్రసాద్ రెడ్డి, సాయి కిరణ్ గౌడ్, సూర్యకిరణ్ గౌడ్ తదితరులు పాల్గొ న్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికలలో బీఆర్ఎస్ దే విజయం

– మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి

హాలియా,మే20(ప్రజా జ్యోతి) : నల్లగొండ–ఖమ్మం–వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ దే విజయం అని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం హాలియా మున్సిపల్ లోని లక్ష్మీనరసింహా ఫంక్షన్ హాల్ లో బూత్ లెవెల్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈనెల 27న జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నేడు మంగళవారం హాలియా మున్సిపాలిటీలో జరిగే సన్నాహక సమావేశానికి బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు హాలియా పట్టణానికి విచ్చేయుచున్నారని తెలిపారు. కేటీఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి,మాజీ ఎమ్మెల్యే నోముల భగత్,శ్రీనివాస్ గౌడ్,ఎంపీపీ సుమతీ పురుషోత్తం, ఫాక్స్ చైర్మన్ రామారావు,ఎంపీపీ సలహాదారుడు సుందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు,పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్,రవి నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,కౌన్సిలర్లు నల్లగొండ సుధాకర్, వర్ర వెంకటరెడ్డి,రమేష్ జి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోనె విష్ణువర్ధన్ రావు, కామెర్ల జానయ్య,షేక్ అబ్బాస్,అనుముల శ్రీనివాస్ రెడ్డి, రమణ రాజు,నడ్డి లింగయ్య నాయకులు,బూత్ కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గేదేను ఢీకొట్టిన ద్విచక్రవాహనం.. వ్యక్తి మృతి

గరిడేపల్లి మే 20(ప్రజా జ్యోతి): గేదేను ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని రాయునిగూడెం గ్రామ శివారులో జరిగింది. స్థానిక ఎస్ఐ ఈటె సైదులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మంగాపురం గ్రామానికి చెందిన పేరబోయిన నాగరాజు(40) ఆదివారం తన ద్విచక్ర వాహనం పై పని నిమిత్తమై హుజూర్ నగర్ వెళ్ళాడనీ, హుజూర్ నగర్ నుంచి తిరిగి వచ్చే క్రమంలో రాయిని గూడెం గ్రామ శివారు కు చేరుకునేసరికి రాత్రి (10:45) కావడంతో తనకు ఎదురుగా రోడ్ పై ఉన్న గేదె కనపడక ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనంతో ఢీ కొట్టాడని అన్నారు. దీంతో మృతుని తలకు,ఛాతికి బలమైన దెబ్బలు తగలడంతో వెంటనే హుజూర్ నగర్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారని, మెరుగైన చికిత్స కొరకు ఖమ్మంలోని కిమ్స్ హాస్పిటల్ కు తరలించగా నాగరాజును



పరీక్షించిన వైద్యులు సీరియస్ గా ఉందని, మరొక హాస్పిటల్ కు తరలించమని సూచించారని, మరొక హాస్పిటల్ కి తరలించే క్రమంలో మృతి చెందినాడని అన్నారు. మృతుని భార్య పేరబోయిన మమతా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యస్ఐ ఈట సైదులు తెలిపారు. కాగా మృతునికి ఒక కుమార్తె, కుమారుడు కలరు.

## పట్టభద్రుల ఎన్నికలలో తీన్మార్ మల్లన్నను గెలిపించండి

**పస్తాల గ్రామశాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్రమ్ గౌడ్.**

నాగారం మే 20 ప్రజా జ్యోతి.
ఖమ్మం, నల్లగొండ,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గారిని భారీ మెజారిటీ తో గెలిపించాలని పస్తాల గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పోగుల విక్రమ్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కష్ట కాలంలో విద్యార్థులను, సామాన్య ప్రజలను ఆర్థికంగా, ఇతర విధాలుగా ఆదుకునే నాయకుడు ప్రభుత్వంలో తీర్మార్ మల్లన్న మాట్లాడి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించే విధంగా చొరవ తీసుకుంటాడని అన్నారు. పట్టబద్ధుల సమస్యలు తీరాలంటే తీర్మాన్ మల్లన్నను విద్యార్థులు, ఉద్యోగులు ఉపాధ్యాయులు, ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేసే పట్టబద్రులు అందరు కలిసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



## ధాన్యం నిల్వ చేసుకోవడానికి మా రైస్ మిల్లు లో స్థలం లేదు

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మార్త వెంకటేశం



భువనగిరి,మే 20(ప్రజాజ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లాలో 39 బాయిలు రైస్ మిల్లులకు రబీ,ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం నిల్వలు పేరుకుపోయాయని, ధాన్యం నిల్వ చేసుకునే సామర్థ్యం రైస్ మిల్లుల వద్ద లేదా అని రైస్ మిల్లర్స్, అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మార్త వెంకటేశం తెలిపారు. సోమవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ రబీ 2022–2023 సీజన్ కు సంబంధించి 1,80,000 టన్నులు, ఖరీఫ్ 2023–24 సీజన్ సంబంధించి 2,20,000 టన్నులు ధాన్యం దిగుమతి చేసుకున్నామని,ప్రస్తుతం మా మిల్లులలో 5,40,000 టన్నుల ధాన్యం సుమారుగా నిల్వ ఉన్నదని జిల్లాలో 39 బాయిల్డ్ రైస్ మిల్లులో ధాన్యం విలువ కెపాసిటీ సుమారు 3,00,000 మాత్రమేనని,2,40,000 టన్నుల ధాన్యం మా యొక్క మిల్లు ఆవరణలో,ప్రభుత్వ ప్రైవేటు గోదాములలో నిల్వ ఉన్నాయని తెలిపారు. మా యొక్క మిల్లుల వద్ద ఇంక నువ్వు దిగుమతి చేసుకో వాల్సిన లారీల ధాన్యం సుమారుగా10,000 టన్నులు ఉందని,ఈ ధాన్యాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు దిగుమతి చేసుకుంటామని, ప్రస్తుతం మా వద్ద దిగుమతికి స్థలం లేనందున దిగుమతి చేసుకోలే కపోతున్నామని తెలిపారు.
ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి కోట మల్లారెడ్డి, కోశాధికారి గారిశెట్టి అశోక్ లు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

చండూరు, మే ,20(ప్రజా జ్యోతి): మునిసిపాలిటీ పరిధిలోని 6వ వార్డుకు చెందిన రాపోలు సాంబమ్మ నిరుపేద మహిళ అకాల మరణం చెందారు.



విషయం తెలుసుకున్న స్థానిక గాంధీజీ ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం నిత్యావసర సరుకులు 50 కెజీ ల బియ్యం, పప్పు దినుసులు,ఇతర కిరణ వస్తువులు అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పున్న బిక్షమయ్య, రావిరాల రాజేంద్రప్రసాద్, తిరందాసు నందు, ఏలె సుధాకర్, సరికొండ వెంకన్న, రుద్ర యాదగిరి, గుర్రం అంజయ్య, జూలూరు వెంకటేశ్వర్లు, సంగిశెట్టి సాయి, బోడ విజయకుమార్ పాల్గొన్నారు.

## హెచ్ఆర్సిఐ ద్వితీయ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి:నర్సింహా



వలిగొండ (ప్రజాజ్యోతి న్యూస్):
హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా(హెచ్ఆర్సిఐ) ద్వితీయ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా హెచ్ఆర్సిఐ మీడియా కార్యదర్శి గన్నెబొయిన నర్సింహా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కులు కర్తవ్యాలపై అవగాహన కల్పిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ దేశానికి సేవలు అందించడంలో తనదైన ముద్రను వేసుకుందని పేర్కొన్నారు. ఈనెల 25న హెచ్ఆర్సిఐ వార్షికోత్సవం విశాఖపట్నం సింహాచలం ఎస్ ఎన్ ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హెచ్ఆర్సిఐ జాతీయ అధ్యక్షులు చెన్నుపాటి శ్రీకాంత్ జాతీయ ప్రధాన కార్యదర్శి నందం నరసింహారావు హాజరవుతున్నారని అన్నారు. ఈ వార్షికోత్సవంలో హెచ్ఆర్సిఐ ద్వారా బాధితులకు అండగా నిలిచిన వారికి సన్మానించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి హెచ్ఆర్సీఐ ఆయా రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొంటారని సంస్థ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై ఈ ద్వితీయ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రుద్రూర్ బస్టాండ్ ప్రాంగణంలో మరుగుదొడ్ల కరువు

### - పట్టించుకోని ఆర్టీసీ అధికారులు



రుద్రూర్, మే 20 (ప్రజాజ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో మరుగుదొడ్ల కరువయ్యాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. బస్టాండ్ ప్రాంగణంలో మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇంత పెద్ద మండలంగా పెరుగాంచిన రుద్రూర్ బస్టాండ్ ప్రాంగణంలో కనీస వసతులు కరువయ్యాయని ప్రయాణికులు వాపోతున్నారు. ఆర్టీసీ అధికారులు నామ మాత్రంగా వచ్చి చూసి వెళ్తుంటారన్నారు. కానీ ఈ విషయం పై పలుమార్లు విన్నవించిన పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికులకు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలనీ ప్రయాణికులు కోరుతున్నారు.

### మైనారిటీ రెసిడెన్సియల్ స్కూల్ నాగారంలో

## రెండవ సెక్షన్‌ను ప్రారంభించలని ఎంపీజే వినతి





(ప్రజాజ్యోతి, నిజామాబాద్ ) నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాగరం లో గల బాలుర మైనారిటీ రెసిడెన్సియల్ స్కూల్ యొక్క 5వ తరగతి లో రెండవ సెక్షన్ ప్రారంభించలని కోరుతు ఎం పి జే (మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ) నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు జహీరుద్దీన్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సోమవారం ట్రైమ్రీస్ రిజియానల్ అధికారి బషీర్ మరియు స్కూల్ ప్రిన్సిపాల్ కిరణ్ గౌడ్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జహీరుద్దీన్ మాట్లాడుతూ నాగారం స్కూల్ ప్రిన్సిపాల్- అధ్యాపక బృందం యొక్క నిరంతర కృషి వలన మంచి ఫలితాలు వస్తున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను నాగారం మైనారిటీ రెసిడెన్సియల్ స్కూల్ లో చేర్పించాలని మక్కువ చూపుతున్నారు కానీ ఒకే సెక్షన్ ఉండడం వలన సీట్లు సరిపోక పిల్లలను ఎక్కువ సంఖ్యలో చేర్పించలేకపోతున్నారు కావున రెండవ సెక్షన్ ఏర్పాటు చేయాలనీ అధికారులకు వినతి పత్రం ఇచ్చినమని తెలిపారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించారాని అయన కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్రమం లో కార్యదర్శి సజ్జద్, అన్వర్ అలీ, షేక్ గౌస్ తదితరులు వున్నారు.

## బిచ్కుందలో మొరం మాఫియా ఆగడాలు



మే 20 బిచ్కుంద (ప్రజా జ్యోతి న్యూస్) కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని కందర్ పల్లి గ్రామ శివారులో నిర్మిస్తున్న ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం మొరం మాఫియాతో కుమ్మక్కై ఇష్ట రీతిలో అడ్డు అదుపు లేకుండా ప్రవర్తిస్తున్నారు. అధికారం మాది.. అడ్డుకునేది ఎవరు.. అన్న రీతిలో నిబంధనలోతో సంబంధం లేకుండా బిచ్కుంద మండలంలో మొరం దందా అనుమతులు లేకున్నప్పటికిని పోరుగు మండలం నుండి మొరం దందాను నడిపిస్తూ అక్రమార్కులు దోపిడీనే పరమావధిగా చెలరేగిపోతున్నారు. చేతనైంది చేసుకోండి.. మొరం దందాను మాత్రం ఆపేదిలేదంటూ పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసుకున్న ప్రైవేట్ సైన్యం బరితెగిస్తున్నారు. పాత్రికేయులను బెదిరిస్తూ ఇష్టారాజ్యంగా మొరం మాఫియా రెచ్చిపోతోంది. ఎవరైనా ఇదేంటి అని ప్రశ్నిస్తే.. అడ్డొస్తే పైనుంచి లారీలను ఎక్కిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. అధికారులు ఎంత అడ్డుకట్ట వేసినా ఆగడాలు ఆగడం లేదు. దీనికి తోడు ఓ బడా సామాజిక వర్గానికి చెందిన బడా రాజకీయ నాయకులకు ప్రత్య క్షంగానో, పరోక్షంగానో సంబంధాలు ఉండటంతో నిజాయితీపరులైన అధికారులు కూడా చూసీచూడనట్లు పోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఎవరైనా ఆపేందుకు ప్రయత్నం చేసినా.. అడ్డుకున్నా.. అధికారులనే మందలించే దురదృష్టకర పరిస్థితులు నెలకొన్నాయి. పాఠశాల యాజమాన్యం ఏర్పరచుకున్న కొందరు ప్రైవేట్ వ్యక్తులు కింది స్థాయి అధికారులను సైతం బెదిరించడనికి వెనకాడకపోవడంతో మొరం పట్టుకునేందుకు జంకుతున్నారు. అనీ పలువురు గుసగుసలాడుకుంటున్నారు. మరోవైపు పాఠశాల యాజమాన్యం సంబంధిత అధికారులను గుప్పెట్లో పెట్టుకుని వారి కనుసన్నల్లోనే ఈ దందా సాగుతుందనే ఆరోపణలున్నాయి.

## రైతాంగానికి సకాలంలో విత్తనాలు రుణాలు అందించాలి

### అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం బోధన్ మండల అధ్యక్షుడు పడాల శంకర్




బోధన్ మే 20(ప్రజా జ్యోతి) 2024 ఖరీఫ్ సీజన్ కి రైతాంగానికి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సకాలంలో అందించాలని మరియు రైతు రుణాలను ఏకకాలంలో రెండు లక్షలు మాఫీ చేయాలని నూతన రుణాలను అందించే విధంగా చర్యలు చేపట్టాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం( %ూ ×ౌ ఖ ూ% )బోధన్ మండల అధ్యక్షుడు పడాల శంకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బోధన్ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ గారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (%ూ ×ౌ ఖ ూ% )బోధన్ మండల అధ్యక్షుడు పడాల శంకర్ మాట్లాడుతూ 2024 ఖరీఫ్ సీజన్లో వ్యవసాయ పనులు చేయుటకు రైతాంగం సిద్ధమవుతున్నారని అయితే ప్రభుత్వం రైతాంగానికి అవసరమైన అన్ని రకాల విత్తనాలు కాకుండా కేవలం జనుము, జీలుగు విత్తనాలను మాత్రమే పంపిణీకి సిద్ధం చేసిందని వీటితోపాటు అన్ని రకాల విత్తనాలు,ఎరువులు, పురుగు మందులు వ్యవసాయ ఉత్పత్తి సాధనాలు మినీ ట్రాక్టర్ 50 శాతం సబ్సిడీతో ఇవ్వాలని దళిత, గిరిజన, చిన్న, సన్నా కారు రైతులకు ఉచితంగా ఇవ్వాలని %ూ ×ౌ ఖ ూ% డిమాండ్ చేస్తుందన్నారు. దేశంలో అనేక దశాబ్దాల కాలం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు,విత్తనాలు, వేరువులు, పురుగుమందులు 40 శాతం కు పైగా సబ్సిడీతో ఇచ్చారని కానీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని నాశనం చేయటానికి ఉన్న సబ్సిడీలను రద్దు చేశాయి అని మండిపడ్డారు . తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సర్వరోగ నివారిణి లాగా రైతు బందును చూపించి రైతులను మోసం చేసిందన్నారు. కేవలం బ్యాంకు అప్పులు తీసుకున్న రైతులకు మాత్రమే పంటల బీమా పథకాన్ని వర్తింపజేశాయని, కేంద్ర ప్రభుత్వం పసల్ భీమా అందరికీ అని కొందరికి మాత్రమే వర్తింపజేశాయని ఆ విధంగా కాకుండా క్షేత్రస్థాయిలో సర్వే చేసి బ్యాంకు రుణాలతో సంబంధం లేకుండా పంటల భీమా పథకాన్ని దాని ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గత రెండు సంవత్సరాల నుండి పకృతి విలయతాండవం, వడగండ్ల వర్షంతో నష్టపోతున్న రైతులకు గత ప్రభుత్వం ఇస్తానన్న పదివేల రూపాయలు చొప్పున కూడా ఇవ్వలేదని ప్రస్తుతం నష్టపోయిన అన్ని పంటలకు ఎకరాకు 25 వేలు చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం బోధన్ మండల ప్రధాన కార్యదర్శి సుల్తాన్ సాయిలు, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సీతారాం, మండల నాయకులు సిహెచ్. గంగయ్య, పి. పోశెట్టి,డి.పోశెట్టి, పి. రాములు,సిహెచ్. పోశెట్టి, బీమ్ రావ్, ఏ.గంగారాం, జి. లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటి మురళి కృష్ణ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### - బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్



రుద్రూర్, మే 20 (ప్రజా జ్యోతి) : అక్బర్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలపాటి మురళి కృష్ణ(70) కన్నుమూశారు. ఆదివారం ఉదయం హైదరాబాద్ లో చికిత్స పొందుతూ ఆయన తుది శ్వాస విడిచారు. ఆలపాటి మురళి కృష్ణ భౌతికాయానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూర్ చంద్రశేఖర్, రుద్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ మృతదేహానికి నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మురళి అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను నమ్మి జీవితకాలం పార్టీ కోసం కృషి చేశారని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం వర్ని వైకుంఠధామం లో ఆయన అంత్యక్రియలు ముగిసాయి. మురళి కృష్ణ భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూర్ చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్, గ్రామ అధ్యక్షులు రాంబాబు, మాజీ ఉప సర్పంచ్ నీరడి శంకర్, బాబురావు, మురళి, కృపారావు, మాచిని కిష్టయ్య,టివి లక్ష్మణ్, రాజ్ కుమార్, కాంతారావు, తదితరులు ఉన్నారు.

## కబ్జాకు గురైన తిర్మాన్ చెరువును పరిశీలించిన ఆర్డీవో



మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 20 మండలంలోని చిన్నాపుర్ గ్రామ తీర్మన్ చెరువు కబ్జాకు గురై పట్టా అయినందున గ్రామస్తుల పిర్యాదు మేరకు నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్,డిప్యూటీ సర్వే ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,తహశీల్దార్ షబ్బీర్,ఇరిగేషన్ ఏఈ దివ్య భారతి లు కలిసి సోమవారం పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎఫ్ టీ లు సర్వే నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.పట్టా భూమి ఉన్నందున చెరువు నిండినప్పుడు వదిలేసి చెరువు నిండనప్పుడు పంట సాగు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గంగారెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్ పార్క్‌ను సందర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్

### - గడ్డ ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 20. సోమవారం కామారెడ్డి పట్టణంలోని గోదాం రోడ్ మున్సిపల్ ఓపెన్ జిమ్ పార్క్ ను మున్సిపల్ చైర్ పర్సన్, గడ్డం,ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి, సోమవారం సందర్శించారు, పార్కులో ఉన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు, జిమ్ లో సంబంధించిన పరికరాలను, మరమ్మత్తులు, పార్క్ అభివృద్ధి కృషి చేస్తానని, చైర్ పర్సన్, హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్, పాత శివ కృష్ణమూర్తి, మహమ్మద్ సలీం,చాట్ల వంశీకృష్ణ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ఈనెల 24 లోగా పూర్తి చేయాలి

### - ఉమ్మడి జిల్లాల ప్రత్యేక అధికారి డా శరత్





కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 20. జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ఈ నెల 24 లోగా పూర్తి చేయవలసినదిగా కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల ప్రత్యేకాధికారి డా. శరత్ అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోళ్ల పై సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ చంద్ర మోహన్, పౌర సరఫరాల అధికారులు, సహకార శాఖ అధికారులు, ఐకెపి, ఆర్డీఓలు, వ్యవసాయ శాఖాధికారులు, తహసీల్దార్లతో ఏర్పాటు చేసిన టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ వేగవంతంగా చేస్తున్నారని, రైస్ మిల్లర్లు కూడా సహకరిస్తున్నారని ప్రశంసిస్తూ ఇదే స్ఫూర్తితో అధికారులు సమన్వయంతో శుక్రవారం లోగా కొనుగోళ్ళ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసి కేంద్రాలను మూసివేసిన 180 కేంద్రాల సిబ్బందిని, హమాలీలలను, తూకం యంత్రాలను వడ్లు ఎక్కువగా ఉన్న కేంద్రాలకు తరలించి త్వరితగతిన మిల్లులకు తరలించేలా చూడాలన్నారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తరలింపులో కాస్త ఇబ్బందులెదురైనా ప్రస్తుతం వాతావరణం పొడిగా ఉన్నందున రోజు 10 వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం తరలించుటకు నేటి నుండి కొనుగోలు కేంద్రాలు పగలు, రాత్రి పనిచేసేలా చక్కటి కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు. తహసీల్దార్లు, వ్యవసాయాధికారులు, ఎపిఎం లు భాద్యత తీసుకొని కేంద్రాలను సందర్శించి కేంద్ర నిర్వహకలు వచ్చే నాలుగు రోజులల్లో పూర్తి ధాన్యం సేకరించేలా చూడాలన్నారు. మిల్లర్లను నుండి ఎటువంటి సమస్యలు రాకుండా చూడాలని, సమయానుకూలంగా కేంద్రాలకు లారీలు సమకూర్చేలా ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో సమన్వయము చేసుకుంటూ కేంద్రాలలో, మిల్లులలో సకాలంలో లోడింగ్, అన్ -లోడింగ్ జరిగేలా మానిటరింగ్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో 350 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 2.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 97 శాతం ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసి 2.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి డబ్బులు చెల్లించామని ప్రత్యేకాధికారికి తెలిపారు. కాగా ఇందులో 230 కేంద్రాలలో పూర్తిగా ధాన్యం కొనుగోలు చేశామని, అక్కడి హమాలీలలను, తూకం కొలిచే యంత్రాలను వడ్లు ఎక్కువగా ఉన్న కేంద్రాలకు తరలించి ప్రతి రోజు కొన్ని కేంద్రాల చొప్పున మిగిలిన 120 కేంద్రాలలో శుక్రవారం నాటికీ పూర్తిగా కొనుగోలు చేసే విధంగా రోజువారీ కార్యాచరణ రూపొందించి అధికారులతో మానిటరింగ్ చేస్తున్నామన్నారు. అన్నిబాయిల్డ్ రైస్ మిల్లులలో స్టోరేజి ఎంత ఉందో చూస్తూ మిల్లుల సామర్థ్యము మేరకు ధాన్యం తరలిస్తున్నామన్నారు. కాగా అడ్లూర్, తలమడలో పంట కోతలు నడుస్తున్నాయని ఇంకా 760 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశముందని వ్యవసాయాధికారులు తెలిపారని, అట్టి ధాన్యాన్ని కూడా మిల్లులకు తరలించుటకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి రోజు కేంద్రం వారీగా ఎన్ని ధాన్యం కుప్పలు ఉన్నాయో మానిటరింగ్ చేస్తూ సింగిల్ డిజిట్ లారీలు అవసరమున్న త్వరగా ధాన్యం తరలించి మిగతా కేంద్రాలకు రోజు 10,12 లారీల చొప్పున పంపుతూ వచ్చే నాలుగు రోజులలో ధాన్యం సేకరణ పూర్తయ్యే విధంగా చూస్తామని చెప్పారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో డీఎస్ ఓ మల్లికార్జున్ బాబు, ఇంచార్జి జిల్లా మేనేజర్ నిత్యానందం, వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి, సహకార శాఖ అధికారులు ప్రశాంత్ రెడ్డి, భూమయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, ఆర్డీఓలు, తహసీల్దార్లు, వ్యవసాయాధికారులు, ఐకెపి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### రక్తహీనతతో బాధపడుతున్న

## పరమల్ల వాసికి ఓ పాజిటివ్ రక్తం అందజేత

### - ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 20 కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం పరిమల్ల గ్రామానికి చెందిన రాములు పట్టణంలోని వేద గ్యాస్ట్రో వైద్యశాలలో రక్తహీనతతో బాధపడుతూ ఉండడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో కామారెడ్డి రక్తదాతల సమూహ సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్ సహకారంతో అడ్లూరు గ్రామానికి చెందిన భార్గవ్ కు తెలియజేయడంతో వెంటనే స్పందించి కేబిఎస్ రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు. రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాత భార్గవ్ కు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్, ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు. వేసవికాలం కావడం వలన రక్త నిల్వలు లేకపోవడంతో పేషెంట్లు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని రక్తదానానికి యువకులు ముందుకు రావాలని అన్నారు.

## అన్ని డ్వాక్రా సంఘాలు ఏ గ్రేడ్‌లో ఉండాలి

### - ఏపీఎం జగదీష్ కుమార్



నాగిరెడ్డిపేట్ మే 20(ప్రజా జ్యోతి) మండలంలోని అన్ని డ్వాక్రా సంఘాలు ఏ గ్రేడ్‌లో ఉండాలని ఏపీఎం జగదీష్ కుమార్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని సమాఖ్య కార్యాలయంలో మండల సమాఖ్య కార్యవర్గ సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి సంఘం నిర్ణీత తేదీ ప్రకారం సమావేశం ఏర్పాటు చేసుకొని సమావేశంలోనే అన్ని రకాల లావాదేవులు, బ్యాంకు తదితర రుణాలు సద్వినియోగం చేసుకొని ఏ గ్రేడ్ లో ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. ప్రతి సంఘం కచ్చితంగా సక్రమమైన వాయిదాలు రుణ చెల్లింపులు చేసి కొత్త రుణాలు తీసుకోవడం ద్వారా ఆస్తులు పెంచుకొని వివిధ వ్యాపార మార్గాల ద్వారా స్వయం ఉపాధిలో రాణించాలని ఆయన కోరారు.ఆక్వా కల్చర్ మరియు ప్రభుత్వం ద్వారా చేపడుతున్న ఇతర కార్యక్రమాల వివరించారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షులు శాంత, సీసీలు దత్తు, నారాయణ, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, సుజాత, అకౌంటెంట్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఏడుపాయల హుండీ ఆదాయం రూ.47.50 లక్షలు

**పాపన్నపేట,మే 20( ప్రజాజ్యోతి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.సోమవారం గోకుల్ షెడ్ లో ఫంక్షన్ హాల్ లో ఆలయ హుండీ లెక్కింపు చేపట్టారు.కాగా.గడిచిన 70 రోజులకు గాను రూ. 47.50 లక్షల ఆదాయం దేవస్థానానికి సమకూరినట్లు ఆలయ ఈవో మోహన్ రెడ్డి,చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్ తెలిపారు.ఇందులో భాగంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ శివరాజ్,పరిశీలకులు రంగారావు,ఆలయ సిబ్బంది లక్ష్మీనారాయణ,సూర్య శ్రీనివాస్, మధుసుదన్, పాలక మండలి సభ్యులు ఉప్పరి వెంకటేశం, రాగిచక్రపాణి,మోహన్ రావు, మనోహర్,శ్రీరాజరాజేశ్వరి సేవాసమితి సభ్యులు సునితా రెడ్డి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కాపల్లి భూ లక్ష్మమ్మ జాతర సందర్భంగా కుస్తీల పోటీలు



**నారాయణ్ ఖేడ్ మే 20(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ మండల పరిధిలోని తుర్కాపల్లిలో భూ లక్ష్మమ్మ జాతర సందర్భంగా సోమవారం కుస్తీ పోటీలు నిర్వహించడం జరిగింది.ఇతర రాష్ట్రాల నుండి ఈ కుస్తీ పోటీల్లో పాల్గొన్నారు. లేడీస్ కూడా కుస్తీ పోటిల్లో పాల్గొన్నారు. కుస్తీల పోటీలల్లో గ్రామ పెద్దలు మాజీ ఎంపిటిసి దత్త గౌడ్, ఉప సర్పంచ్ సాయిరెడ్డి, యూత్ కాంగ్రెస్ లీడర్, మండల అధ్యక్షుడు, శివకుమార్, నరసింహారెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ విట్టల్ గౌడ్, ఉప్పరి వెంకన్న, వెంకటరామిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మల్లేశం, జ్ఞానేశ్వర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ఇతర రాష్ట్రాల నుండి ఈ కుస్తీ పోటీల్లో పాల్గొన్నారు లేడీస్ కూడా పాల్గొన్నారు.

## జీలుగా సాగుతో లాభాలు

-ఏ ఓ నాగేందర్ రెడ్డి



**మర్కూక్ మే 20(ప్రజాజ్యోతి)** మర్కూక్ మండలం లో, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం గణేష్ పల్లి లో జీలుగు విత్తనాలు రాయితీ పై లభ్యం అవు తున్నాయి అని మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి తెలియ జేసారు. వ్యవసాయ అధికారి మాట్లా డుతూ జీలుగు వేయడం వల్ల ఎకరా నికి 10 టన్నుల పచ్చి రొట్ట లభిస్తుంది. 60 కిలోల నత్రజని, 15 కిలోల భాస్వరం, 50 కిలోల పొటాష్ భూమిలో కలుస్తుంది.జీలుగు వేసుకోవడం వల్ల నేల భౌతిక స్థితి మెరుగుపడి, భూమి గుల్లగా మారి నేలలోనికి నీరు ఇంకే గుణం పెరుగుతుంది.నేలలో సేంద్రియ పదార్థం వేయడం వల్ల సూక్ష్మ జీవులు వృద్ధి చెంది , జీవ రసాయనిక చర్యల వలన నేల సారం పెరగడమే కాక, నేల సంపూర్ణ ఆరోగ్యాన్ని సంత రించుకుని ఉత్పాదకత సామర్థ్యాన్ని పెంచుకుంటుంది. భూమిలో రసాయన ఎరువులు వేసినప్పుడు వాటి లభ్యత పెరగడానికి హరిత ఎరువులు ఉపయోగపడతాయి. కలుపు మొక్కలు పెరగకుండా నివా రించ వచ్చు. చౌడు భూముల పునరుద్ధరణకు ఉపయోగపడతాయి అని తెలియజేసారు. ఎకరానికి 12 నుండి 15 కిలోల విత్తనం అవసరం అని తెలియజేసారు.

## తేమతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు అన్ని రకాల వడ్లకు క్వింటాలకు రూ.500 బోనస్ హామీ అమలు చేయాల్సిందేనని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మైపాల్ రెడ్డి కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సత్తు తిరుమల్ రెడ్డి డిమాండ్ చేశారు కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి సూచన మేరకు సోమవారం రైతు సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ముందస్తు సమాచారం ఇచ్చినప్పటికీ కల్లాల మీద ఉన్న వడ్ల కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసేలా చర్యలు తీసుకోకపోవడం దారుణమని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రైతాంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని ఆరోపించారు.తాలు,తరుగు,తేమతో సంబంధం లేకుండా కనీస మద్దతు ధర చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వర్షాలకు వడ్లు తడవకుండా కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించలేదని ధ్వజమెత్తారు.అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ముత్తినేని రాజు ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి,కృష్ణ కార్యదర్శులు మర్కంటి ఎగొండ, అజిత్ యాదవ్,కర్నాల నర్సింలు సోషల్ మీడియా కన్వీనర్ లంబ నాగరాజు,మద్దుల యాదవ రెడ్డి,రాజు,పంజా బాలయ్య,పూల కరుణాకర్,రాజిరెడ్డి,చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మొలకెత్తుతున్న ధాన్యం కొనుగోలు చేసేది ఎప్పుడు..??

-దిక్కుతోచని స్థితిలో రైతులు
-ఐకేపీ కేంద్రలో నత్తనడకన ధాన్యం కొనుగోలు.
-తడిసిన వడ్లను కొనుగోలు చేయాలని అన్నదాతల డిమాండ్.



**రాయపోల్ మే 20 (ప్రజా జ్యోతి):** గత అయిదు రోజుల నుండి కురుస్తున్న ఆకాల వర్షాల వల్ల అన్నదాతలు ఆగమవుతున్నారు. గత వారం రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడిగాపులు గాసిన తేమ శాతం ఎక్కువగా ఉందని వడ్లు కొనుగోలు చేయడం లేదు.కేంద్రాలలోనే ధాన్యం రాసులు తడిసి ముద్దయ్యాయని వర్షాలకు మొలకలు వస్తున్నాయి.దీనితో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. రాయపోల్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఐకేపీ కేంద్రంలో వెంటవెంటనే ధాన్యం కొనుగోలు చేపట్టకపోవడంతో వడ్ల పై కప్పిన టార్పిలిన్ కవర్ ల పై నీటిని ఎత్తిపోయడం, మళ్లీ కప్పుడం రైతులకు ప్రతి రోజు తప్పడం లేదు రైతులు పండించిన ధాన్యం త్వరగా కొంటమని అంటున్న ప్రభుత్వం అకాల వర్షలతో అన్నదాత బతుకులు ఆగమగుతున్నాయి. మండలంలోని కొత్తపల్లి గ్రామ ఐకేపీ కేంద్రంలో రైతుల వడ్లు మొలకలు రావడంతో రైతులు ఆందోళన చెందున్నారు. తమ గోడును ఎవరు పట్టించుకోవడంలేదని గ్రామ రైతులు ములకెత్తిన వడ్లను చూపిస్తూ బోరుమంటు న్నారు. అధికారల నిర్లక్ష్యమే తమ పరిస్థితులకు కారణమని రైతులు ఆందోళన వ్యకం చేస్తున్నారు. ఓవైపు ధాన్యం కొనుగోలులో ఆలస్యం మరోవైపు వరుసగా కురుస్తున్న వర్షాలతో అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మండలంలోని చాల గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది.ధాన్యం బహిరంగ ప్రదేశాల్లో అరబేడుతున్న వర్షాలకు తడిసి ముద్దవుతున్నాయి. ఆ తర్వాత కూడా వడ్లు ఆరే పరిస్థితి లేకపోవడంతో ధాన్యం మొలకెత్తి రైతులకు గుండెకోతను మిగిలిస్తుంది. ఇప్పటికైన అధికారులు స్పందించి తడిసిన ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు.

# కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది



టీపీసీసీ ఇంటలెక్చువల్ చైర్మన్, క్రమశిక్షణ సంఘం సభ్యులు అనంతుల శ్యామ్ మోహన్

**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :** దేశంలో కాంగ్రెస్ పార్టీ 260 - 270 సీట్లతో అధికారంలోకి వస్తుందని, తాను జోస్యం చెప్పడం లేదని, వివిధ రాష్ట్రాల మేధావులతో మాట్లాడిన తర్వాతనే చెబుతున్నానని టీపీసీసీ ఇంటలెక్చువల్ చైర్మన్, క్రమశిక్షణ సంఘం మెంబర్ అనంతుల శ్యామ్ మోహన్అన్నారు. సోమవారం హరిత హోటల్ లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన పాదయాత్ర ప్రజలలో చైతన్యము తీసుకొచ్చిందన్నారు. రాష్ట్రంలో 10 నుండి 12 ఎంపీ స్థానాలు గెలవనున్నట్లు తెలిపారు. మహారాష్ట్ర, బీహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీకి మంచి స్పందన వచ్చిందన్నారు. ఫలితాల అనంతరం దేశంలో పాలనలో మార్పులు వస్తాయన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన బాగుందని, తమ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలో 100 శాతం అమలవుతాయని అన్నారు. ప్రతిపక్ష నాయకులు వ్యవధి ఇవ్వకుండానే గ్యారెంటీలు అమలు చేయాలని సంస్కారం, సభ్యత లేకుండా మాట్లాడుతున్నారని, మాపై రాళ్లు వేయడం తగదన్నారు. జిల్లా కలెక్టర్ మంచి పని వంతుడు ఉన్నాడని, ఆయనను మొదటిసారి కలిసినట్లు తెలిపారు. కొండపాక మండలం, కొండపాక గ్రామ ప్రజల అభివృద్ధి గురించి ఆయనతో మాట్లాడినట్లు తెలిపారు. గ్రామానికి కష్టం, ప్రజలకు నష్టం రాకుండా ఆలోచించాలని, మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని కలెక్టర్ తో చర్చించినట్లు తెలిపారు. కొండపాకలో ఉన్న రుద్రేశ్వర ఆలయాన్ని కలెక్టర్ ను సందర్శించాలని కోరినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మార్క సతీష్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కడుపునొప్పి భరించలేక వ్యక్తి మృతి



**రాయపోల్ మే 20 (ప్రజా జ్యోతి):** అనారోగ్యం భరించలేక ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండల కేంద్రానికి చెందిన తుడుం నర్సయ్య (60) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. అతనికి ఇద్దరు కుమారులు ఉన్నారు. గత సంవత్సర కాలం నుంచి నర్సయ్య తీవ్రమైన కడుపునొప్పి , ముక్కులో నుంచి రక్తం కారడం వంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. హైదరాబాద్ ఈఎన్ టీ ఆసుపత్రిలో వైద్యం చేయించినప్పటికీ తగ్గలేదు. ఆరోగ్యపరంగా తరచూ ఇబ్బంది పడుతున్నాడు. ఆదివారం రాత్రి అందరితో పాటే భోజనం చేసి ఇంట్లో నిద్రపోయాడు. సోమవారం కుటుంబ సభ్యులు నిద్రలేవకముందే తెల్లవారుజామున వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు.ఎన్ని రోజులు ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నగాని ఆరోగ్యం కుదుటపడడం లేదని బాధపడుతూ జీవితం పై విరక్తి చెంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. తెల్లవారిన తర్వాత గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించడంతో వాళ్లు వచ్చి చేసేసరికి నర్సయ్య అప్పటికే మృతి చెందాడు. మృతి దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ జీవితం పై విరక్తి చెంది మా నాన్న ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారని మృతుడి చిన్న కుమారుడు అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్ఐ రఘుపతి తెలిపారు.

# కొనెక్స్ టైలర్ యజమాని ఆంజనేయులు మృతి



**చేర్యాల మే 20(ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణానికి చెందిన కొనెక్స్ టైలర్ యజమాని గోరంతల ఆంజనేయులు (68) ఆదివారం రాత్రి అకస్మాత్తుగా గుండెపోటు గుర్రై పంజాగుట్టలోని నిమ్స్ ఆసుపత్రిలో చేరి కన్నుమూశారు. సుమారు 50 సంవత్సరాల నుండి టైలర్ వృత్తిలో రాణిస్తూ ఎంతో మందికి టైలర్ పనిని నేర్పించారు. టైలర్ పనితో పాటు కుట్టు మిషన్ రిపేర్ లో నైపుణ్యం కలిగిన వ్యక్తి ఆయన. చేర్యాల పట్టణంతోపాటు వివిధ మండలాలు గ్రామాల నుండి వచ్చే కస్టమర్లకు అనేక సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నాడు. సీనియర్ టైలర్ గా పేరు పొందిన ఆంజనేయులు మృతి చెందడం పట్ల సోమవారం చేర్యాల లోని ఆయన నివాసం వద్ద పార్థివ దేహంపై పలువురు పూలమాలవేసి నివాళులర్పించారు.

నివాళులర్పిం చిన వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల నర్సయ్య, బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు శివగారి అంజయ్య, కౌన్సిలర్లు ఆడెపు నరేందర్,ముస్త్యాల తార యాదగిరి, పశ్చిమడ్ల సతీష్, వివిధ పార్టీల నాయకులు, పట్టణ వ్యాపారవేత్తలు, దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు.

# పెండింగ్ లో ఉన్న భూ సేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలి





**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి:** సిద్దిపేట నుండి సిరిసిల్లా కు రైల్వే లైన్ భూసేకరణ జిల్లాలోని చిన్నకోడూరు, నారాయణరావు పేట మండలాల్లో పెండింగ్ లో ఉన్న భూ సేకరణ ప్రక్రియ ను వేగంగా పూర్తి చెయ్యాలని రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో రైల్వే ప్రాజెక్టు ముఖ్య అధికారులు, రెవెన్యూ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.రైల్వే అదికారులు ఈ సమావేశంలో జిల్లాలో చిన్నకోడూరు, నారాయణ రావు పేట మండలాల్లో పెండింగ్ లో ఉన్న భూ సేకరణ వివరాలు గూర్చి రైల్వే అధికారులు కలెక్టర్ కి తెలిపారు. ఈ సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ.... చిన్నకోడూరు మండలం లో పెద్దకోడూర్ చిన్నకోడూరు మాచాపూర్ గంగాపూర్ విఠలాపూర్ నారాయణరావు పేట మండలం లో గుర్రాల గొంది, జక్కాపూర్ గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న భూసేకరణను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని ఆయా మండల తహసీల్దార్ లకు తెలిపారు. ఆయా భూసేకరణను వేగంగా పూర్తి చేసి రైల్వే అధికారులకు అప్పగించాలని తెలిపారు. కొన్ని గ్రామాల్లో స్టోన్ బ్లాస్టింగ్ వలన పంట నష్టపోతున్న రైతులు నష్ట పరిహారం అందాకే పనులు జరపాలని రైతులు అడ్డుతగులుతున్నారని తెలుపగా త్వరగా నష్ట పరిహారం అందించాలని కలెక్టర్ రైల్వే అధికారులకు తెలిపారు.సమావేశం లో ఆర్డిఓ పి. సదానందం, రైల్వే అధికారులు మూర్తి, జనార్దన్ అధికారులు తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధైర్య పడొద్దు

* ప్రతి గింజ ప్రభుత్వమే కొంటుంది
* కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా



**శివ్వంపేట ప్రజాజ్యోతి:** శివ్వంపేట మండలం తిమ్మాపూరు గ్రామంలో ఉన్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకుడు పులిమామిడి నవీన్ గుప్తా,ఈ సందర్భంగా వారు మాట్లడుతూ,,,,,,ఈ విషయంపై సంబంధిత అధికారులతో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి వడ్లను తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు,ప్రతి గింజ కొనడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు,ఈ కార్యక్రమంలో ఐకెపి,ఎపిఎం వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ కార్యదర్శి మధు, కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు,

## విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



**చిన్నకోడూర్, మే 20(ప్రజాజ్యోతి):** ఏపీలో తిరుపతి జిల్లా వెంకటగిరిలో డా క్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వం సం చేసిన దుండగులను తక్షణమే అరె స్టు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారం రోజులైనా ఏపీ ప్రభుత్వం నిందితులను అరెస్టు చేయకపోవడం ఎంతవరకు సమాజమని ప్రశ్నించారు. భారీ విగ్రహాలను పెట్టి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోకపోవడం సిగ్గు చేయటానికి మండిపడ్డారు. నిందితులను వెంటనే అరెస్టు చేయకపోవడమే తెలుగు రాష్ట్రంలో ప్రజా తిరుగుబాటుకు తప్పదని హెచ్చరించారు.

## పన్నెల అశోక్ అనుమాన స్పద మృతి



**నిజాంపేట్ మే 20 (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండల పరిధిలోని నాగ్ధర్ గ్రామానికి చెందిన పన్నెల అశోక్ నా లుగు రోజుల క్రితం శరీరం భాగంలో ఆపరేషన్ అయినందు వల్ల ఆ నొప్పి తట్టుకోలేక పన్నెల అశోక్ (26) ఒంటిపై పెట్రోల్ పోసు కుని ఆత్మహత్యానికి పాల్పడ్డాడు... తీవ్ర గాయాలైనటు వంటి అశోక్ ను నారాయణ్ ఖేడ్ ప్రాంతీయ ఆస్పత్రికి తరలిం చగా డాక్టర్ సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడినుంచి అమీర్పేట్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అతనడు మృతి చెందినట్లు కుటుంబ స భ్యులు తెలిపారు. మృతునికి భార్య దుర్గ, కుమారుడు ప్రణీత్ (2), ఉన్నారు. అశోక్ మృతి చెందడంతో నాగధర్ గ్రామంలో విషాదఛాయలు అమలుకున్నాయి.

## తెలంగాణ పెయింట్ ఆర్టిస్ట్ కమిటీ మెంబర్గా గద్దేటి ఆంజనేయులు ఎన్నిక

**శివ్వంపేట ప్రజాజ్యోతి:** సూర్యాపేటలో నిర్వహించిన పెయింటింగ్ ఆర్టిస్ట్ సమావేశంలో తెలంగాణకు సంబంధించిన అన్ని జిల్లాల ఆర్టిస్టులు హాజరయ్యారు,తెలంగాణ రాష్ట్ర పెయింటింగ్ ఆర్టిస్ట్ ప్రెసిడెంట్ గాజుల రాము,వైస్ ప్రెసిడెంట్ మంద శివ, చైర్మన్ మల్లన్న ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేశారు, శివంపేట మండలం చిన్న గొట్టుముక్కల గ్రామానికి చెందిన పెయింటింగ్ ఆర్టిస్ట్ గుద్దేటి ఆంజనేయులు తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్గా ఏకగ్రీవ ఎన్నికయ్యారు,ఈ విషయం చిన్నగొట్టుముక్క గ్రామస్తులు అంజనేయులు ను అభినందించారు, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు కోరుకున్నారు.



## బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

యాలాల్ మే 20 ప్రజా జ్యోతి

యాలాల మండలంలోని బెన్నూరు, జుంటుపల్లి గ్రామాలలో పిడుగుపాటుకు గురై అకాల మరణం చెందిన మృతుల బాధిత కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మండల పార్టీ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం బాధిత కుటుంబాలను



పరామర్శించడంతోపాటు పార్థివదేహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆదేశానుసారం బాధిత కుటుంబాలకు రూ. 10000 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం వెంటనే ప్రతి బాధిత కుటుంబానికి రూ. 20 లక్షలు ఆర్థిక సహాయంగా అందించాలన్నారు. కుటుంబ పెద్ద మరణించడంతో ఆ కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. మృతుల కుటుంబాలకు ఎల్లవేళలా తాము అండగా నిలుస్తామన్నారు.

## వరుస ఘటనలు బాధకరం

-పొలాల వద్ద ఉండే రైతులు అప్రమత్తంగా ఉండాలి
-మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉంటా
-తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూర్ మే 20 ప్రజా జ్యోతి :- పిడుగుపాటుతో వరుస ఘటనలు చోటు చేసుకోవడం చాలా బాధాకరమైన విషయమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. యాలాల మండలంలో జరిగిన ఘటన మరువకముందే పాత తాండూర్ కు చెందిన శేఖర్ ( హెూటల్ శేఖర్) పిడుగుపాటుకు గురై మృతి చెందడంతో ఇట్టి విషయంపై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తీవ్ర దిగ్ర్భాంతిని వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ పిడుగుపాటుకు గురై శేఖరు మృతి చెందిన తో పాటు నత్తి హనుమంతు అనే యువకుడికి గాయాలు కావడం బాధాకరమన్నారు. గాయపడిన యువకుడికి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సోమవారం పిడుగుపాటుకు గురైన ఇరు కుటుంబాలకు కూడ ప్రభుత్వపరంగా అందాల్సిన ఆర్థిక సహాయం అందించేటట్లు చూడాలని అధికారులను ఆదేశించారు.

## పిడుగుపాటుకు మేకలు మృతి

యాలాల్ మే 20 ప్రజా జ్యోతి

యాలాల మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన గురు పెద్ద మొగులప్ప



తండ్రి సాయప్పకు చెందిన ఐదు మేకలు పిడుగుపాటుకు సోమవారం మృతి చెందాయి. సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ఈదురు గాలులతో కూడిన వర్షం కారణంగా పిడుగు పడటంతో ఐదు మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. సుమారు రూ.60 వేల వరకు నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు. విషయం తెలుసుకున్న పశువైద్యాధికారి శ్రీకర్ రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. జరిగిన ప్రమాదంలో బాధిత యజమాని మొగులయ్య తనకు తీవ్ర నష్టం జరిగిందని, పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## ఫెర్నాండెజ్ లో ఐయూఐ సేవలు ప్రారంభం

చైర్‌పర్సన్ డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్ వెల్లడి

హైదరాబాద్, మే 20 (ప్రజా జ్యోతి) : ఫెర్నాండెజ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ వేదికగా ఏర్పాటు చేసిన క్లినిక్‌లో ఐయూఐ సేవలను




ప్రారంభించినట్లు ఫెర్నాండెజ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ టాప్-టైర్ సదుపాయం ఇంట్రాయూటరైన్ ఇన్సెమినేషన్(ఐయూఐ) ద్వారా తల్లిదండ్రులుగా మారాలనుకునే వారికి సులభమైన, సరసమైన మార్గాన్ని అందిస్తుందన్నారు. అంతేకాకుండా ఇక్కడి తాజా పద్ధతులు, సంరక్షణతో గర్భధారణ అవకాశాలను మెరుగు పరుస్తుందన్నారు. గర్భధారణ కోసం ఆశ పడుతున్న జంటలు ఎదుర్కొంటున్న మానసిక, శారీరక సవాళ్లను మేము అర్థం చేసుకున్నామన్నారు. వారికి సహాయం చేయడానికి వ్యక్తిగతీకరించిన, కరుణతో కూడిన సంరక్షణను అందించడానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు. అంకిత భావంతో కూడిన తమ వైద్య బృందం, అధునాతన సౌకర్యాలతో వారు తల్లిదండ్రులు కావాలనే వారి కలను సాధించడానికి నిపుణుల సంరక్షణతో పాటు అధునాతన పునరుత్పత్తి సాంకేతికతను అందిస్తున్నాం అన్నారు. వారి చిరకాల కోరిక నెరవేర్చడానికి అనువైన వాతావరణాన్ని వైద్య సేవలను అందిస్తున్నామని తెలిపారు.

# వణికిస్తున్న పిడుగుపాటు ఘటనలు

-నిన్న ముగ్గురు మృతి నేడు ఒకరు
-మరోచోట ఐదు మేకలు బలి -ఓ యువకుడికి తీవ్ర గాయాలు

తాండూరు 20 మే ప్రజా జ్యోతి :

పిడుగు పాటుతో వరుస ఘటనలు చోటు చేసుకోవడంతో తాండూరు ప్రజలు వణికి పోతున్నారు. ఆకాశంలో ఉరుములు మెరుపులు వచ్చాయంటే ఎక్కడో చోట ప్రాణం పోతుందనే భయం



వేంటాడుతుంది.

తాండూరు నియోజకవర్గంలో పిడుగు పాటుకు గురై వరుస ఘటనలు చోటు చేసుకోవడంతో ఆదివారం ఒకే రోజు ముగ్గురు వ్యక్తులు మృతి చెందగా సోమవారం మరో వ్యక్తి మృతి చెందాడు . తాండూరు నియోజకవర్గంలో పిడుగుపాటు అంటేనే ప్రజలు భయాందోళనలకు గురి అయ్యే విధంగా మారిపోయింది. వికారాబాద్ జిల్లా యాలాల మండలంలో పిడుగు పాటుకు గురై ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన ఘటన మరువకముందే తాండూరు మున్సిపల్ పరిధిలో మరో ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పాత తాండూరుకు చెందిన శేఖర్ అనే వ్యక్తి పిడుగు పాటుతో మృతి చెందగా, మరో యువకుడు తీవ్ర గాయాలతో బయటపడ్డాడు.



మృతుడు పాత తాండూర్ సమీపంలో చిన్నపటి హెూటల్ నడుపుతున్న శేఖర్ (42)అనే వ్యక్తి కాలకృత్యాల కోసం బయటికి వెళ్ళగా, ఒక్కసారిగా పిడుగు పడడంతో ఓ చెట్టు కింద ఉన్న శేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు. పక్కనే ఉన్న చెట్టు కూడా కాలిపోయింది. మరోవైపు సమీపంలో ఉన్న మైదానంలో క్రికెట్ ఆడుతున్న హనుమంతు అనే యువకుడు వర్షం వస్తుందంటూ చెట్టు చాటుకు వెళ్ళగా పిడుగుపాటు ప్రభావంతో యువకుడికి తీవ్ర గాయాలు అయినట్లు స్థానికులు చెప్పారు. గమనించిన స్థానికులు కుటుంబీకులు ఆ యువకుడిని చికిత్స నిమిత్తం తాండూరులోని జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ వైద్యం అందించిన డాక్టర్లు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించాలని సూచించడంతో హైదరాబాద్ కు తరలించారు. పిడుగుపాటుకు గురై మృతి చెందిన శేఖర్ కు ఇద్దరూ కుమారులు ఉన్నారు. తండ్రి పిడుగు పాటు రూపంలో బలి తీసుకోవడంతో మృతుడి భార్య లలిత,పిల్లల రోదనలు అందర్నీ కంటతడి పెట్టించాయి.

## ఢిల్లీలో ప్రచారం నిర్వహించిన బిజెపి వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు సదానందరెడ్డి దంపతులు

వికారాబాద్ ప్రతినిధి,మే 20(ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఢిల్లీలో నివాసమున్న తెలుగు ప్రజలను





బిజెపికి ఓటు వేయవలసిందిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు టి.సదానంద రెడ్డి, వికారాబాద్ కౌన్సిలర్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు టి.శ్రీదేవి రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఢిల్లీలోని కరోల్ బాగ్, సుల్తాన్పురి, జిల్మిల్, రంగాపురి, గోపాల్పురి, మహిపాల్పురి, మయూర్ విహార్ లో నివాసముంటున్న తెలుగు ప్రజలను కలిసి భారతీయ జనతా పార్టీకి పూర్తి మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు దేశ రక్షణ విషయంలో అనేక చర్యలు చేపట్టారని తెలిపారు. స్థానికంగా వారికి ఉన్న సమస్యలను తెలుగు సెల్ బిజెపి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. కాగా, ఢిల్లీలోని ఏడు పార్లమెంటు సీట్లను భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకుంటుందని, ఈ ఎన్నికలలో 400 సీట్లు దాటుతాయని ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు నూనె బాలరాజు, రాష్ట్ర నాయకులు అమరనాథ్ సారంగి, జాజుల గౌరీ, కొమ్మిడి శోభా రెడ్డి, అఫ్సర్ భాషా, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో చదువుకునేందుకు గిరిజన బాలబాలికలకు అవకాశం

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి,మే 20(ప్రజా జ్యోతి):

బెస్ట్ అవైలేబుల్ పాఠశాలలో చదువుకునేందుకు గిరిజన బాల బాలికలు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లాలో చదువుచున్న జిల్లా వాస్తవ్యులైన గిరిజన బాల బాలికల నుండి 2024-25 విద్యా సంవత్సరమునకు బెస్ట్ అవైలేబుల్ 3, 5, 8వ తరగతులలో ప్రవేశాలకై దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 64 సీట్లు ఖాళీలు వుండగా 3వ తరగతిలో 32 కు లంబాడ బాలురు 18, బాలికలు 11 , చెంచు కు 3 ఖాళీలుండగా బాలురు 1, బాలికలు 2 కి అవకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఐదవ తరగతిలో 16 ఖాళీలు ఉండగా 10 లంబాడా బాలురకు, 04 బాలికలకు, చెంచులకు 2 వుండగా ఇందులో ఇందులో బాలురు, బాలికలకు ఒక్కొక్కటి చొప్పున కేటాయించడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా 8వ తరగతిలో 16 ఖాళీలలో లంబాడ బాలురు 11, బాలికలు 4 ఖాళీల్లుండగా ఒక చెంచు బాలికకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన వారు ఈ సదవకాశమును సద్వినియోగము చేసుకోవాలని తెలిపారు. ఒక కుటుంబం నుండి ఒక విద్యార్థికి మాత్రమే బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.

తల్లిదండ్రుల వార్షిక ఆదాయము లక్షా 50 వేల రూపాయల లోపు గ్రామీణ ప్రాంతములలో నివసించే వారికి అదేవిధంగా పట్టణ ప్రాంతములలో నివసించే వారికి 2 లక్షల రూపాయల లోపు వార్షిక ఆదాయం కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు.



కుల, ఆదాయ, నివాసము, ఆధార్ కార్డు, పుట్టిన తేది సర్టిఫికెట్, ప్రస్తుతం చదువుతున్న పాఠశాల బోనాఫైడ్ తో పాటు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో దరఖాస్తు సమర్పించాలని ఆయన తెలిపారు. మే 21 నుండి జూన్ 6 వరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో దరఖాస్తుల పొంది జూన్ 6వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు కార్యాలయ పరిధిలో తమ దరఖాస్తులను సమర్పించాలన్నారు. జూన్ 12వ తేదీన లాటరీ విధానం ద్వారా విద్యార్థుల ఎంపిక ఉంటుందని, ఎంపికైన విద్యార్థుల జాబితా జూన్ 13న జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయంలో ప్రదర్శించబడుతుందని ఆయన తెలిపారు. పాఠశాలలో ప్రవేశానికి అవకాశం వచ్చిన వారు జూన్ 14న విద్యార్థులు పాఠశాల యందు రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

ఏదేని సమాచార నిమిత్తం 9948663053 ను సంప్రదించ వలసినదిగా ఆయన పేర్కొన్నారు.

# క్రీడారంగానికి సంపూర్ణ సహకారం

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
-పాటిలో ఘనంగా ముగిసిన పాటి క్రికెట్ ట్రోఫీ
-విజేతలకు సొంత నిధులచే నగదు బహుమతి పంపిణీ

పటాన్ చెరు/ప్రజాజ్యోతి

క్రీడారంగానికి సంపూర్ణ సహకారం అందించడంతో పాటు, క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేలా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.పటాన్ చెరు మండలం పాటి గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన పాటి క్రికెట్ ట్రోఫీ ముగింపు వేడుకలకు ఎమ్మెల్యే మాహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు వేదికగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా మినీ స్టేడియాలు నిర్మించడంతోపాటు, ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పటాన్ చెరు పట్టణంలో 7 కోట్ల 50 లక్షల రూపాయలతో మైత్రి మైదానాన్ని ఆధునికరించడంతోపాటు, పాటి గ్రామ పరిధిలో 5 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో మినీ స్టేడియం నిర్మిస్తున్నామని తెలిపారు. విద్యార్థి దశ నుండే క్రీడల పై ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం విజేత జట్టుకు, రన్నరప్ జట్లకు లక్ష రూపాయల సొంత నిధులను ప్రైజ్ బహుమతి రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు లక్ష్మణ్, స్వామి గౌడ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.





## డిహెచ్ఏటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మ్యూజియం డే

పాల్గొన్న డిహెచ్ఏటీ చైర్మన్ మణికొండ వేదకుమార్

హైదరాబాద్, మే 20 (ప్రజా జ్యోతి) : అంతర్జాతీయ మ్యూజియం డే సంధర్భంగా డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్(డిహెచ్ఏటీ), సాలార్జంగ్ మ్యూజియం సహకారంతో జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాల(జేబీఆర్ ఏసీ), ఇండియన్ ఇన్స్ ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ) హైదరాబాద్లోని డిజైన్ విభాగం, తెలంగాణ స్కల్ప్చర్స్ అండ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్(టీఎస్ ఏఏ), తెలంగాణ టూరిజం(టీఎస్ టీడీసీ) తోడ్పాటుతో ఐకామోస్, ఇండియా సౌత్ జోన్(సౌత్ జోన్, ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆన్ మాన్యుమెంట్స్ అండ్ సైట్స్, ఇండియా) 'మ్యూజియమ్స్ ఫర్



ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్' అనే థీమ్ తో అంతర్జాతీయ మ్యూజియం డే-2024ని నిర్వహించింది. డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ మణికొండ వేదకుమార్, 'సాంప్రదాయం, భవిష్యత్తు దృష్టి కోసం సహకారాలు' అనే అంశంపై ప్రసంగించారు. ప్రొఫెసర్ దీపక్ జాన్ మాథ్యూస్ 'మ్యూజియం ఎడ్యుకేషన్ అండ్ ఇట్స్ ఫ్యూచర్' అనే అంశంపై కీలకోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ఐకామోస్ ఇండియా సౌత్ జోన్ ప్రతినిధి ప్రొఫెసర్ జీఎస్వీ సూర్యనారాయణ మూర్తి, సాలార్ జంగ్ మ్యూజియం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగేశ్వరరావు, ఐఐటీ హైదరాబాద్లో డిజైన్ విభాగం నుండి ప్రొఫెసర్ దీపక్ జాన్ మాథ్యూస్, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా నుండి డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్(రిటైర్డ్) సీహెచ్.బాబ్జీ రావు, ఐకామ్-ఇంటరకామ్ కార్యదర్శి నితిన్ ఆర్.సిన్హా, టీఎస్ఏఏ వైస్ ప్రెసిడెంట్ గణేష్ కుమార్(గన్ను), సౌత్ జోన్ ఐకామోస్ ఇండియా సభ్యురాలు బిందు భార్గవి, జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ జె.గాయత్రి పాల్గొని ప్రసంగించారు.

## లయన్ డాక్టర్ కెవి.రమణారావుకు తిరుపతిలో ఘన సన్మానం

కళాకారులను ప్రోత్సహిస్తూ కళలను విశ్వ వ్యాప్తం చేస్తున్న రమణారావు

హైదరాబాద్, మే 20 (ప్రజా జ్యోతి) : తిరుపతి పట్టణంలోని మహతి కళాక్షేత్రంలో జైజవాన్ జై కిసాన్ జై కళాకార్ సంస్థ పదకవితా పితామహుడు శ్రీ అన్నమాచార్య 616 వ జయంతి వేడుకలలో భాగంగా శ్రీశ్రీశ్రీ అన్నమయ్య సంగీత నృత్యోచ్ఛవం పేరిట నిర్వహించిన సంగీత నృత్య కార్యక్రమంలో దేశ విదేశాలలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ మన కళాకారులను ప్రోత్సహిస్తూ కళలను విశ్వ వ్యాప్తం చేయడానికి కృషిచేస్తున్నందుకు గాను ప్రముఖ సంస్కృతిక సేవాసంస్థల అద్యక్షుడు జర్నలిస్టు లయన్ కె.వి.రమణారావును ముఖ్య అతిథిగా విచ్చేసిన టిటిడి పాలక మండలి మాజీ సభ్యులు పోకల అశోక్ కుమార్, విశిష్ట అతిథి శ్రీ తాళ్లపాక



అన్నమాచార్య 14 వ తరం వంశీకులు శ్రీ హరినారాయణాచార్యులు సమక్షంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. విజన్ వివికె హౌజింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్, ఎండీ వల్లూరి విజయ్ కుమార్, రాష్ట్ర రంగస్థల కళాకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్ష్యుడు కొత్తపల్లి మునిరత్నం, టిటిడి మాజీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చిన్నంగారి రమణ, మబ్బు సూర్యనారాయణ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గురువులు సాలెం శ్రీవిద్య, యామిని, జక్కిడి ప్రసన్నారెడ్డి, మైథిలి దినకరన్, మంజాల పద్మజ, లక్ష్మి ప్రవీణా, సిందిరి ఆశా, సునీతాదేవి, జయలక్ష్మి శ్రీనివాస్, తంగిరాల కృష్ణప్రియ, మీనాక్షి శివకుమార్, కావూరి నాగజ్యోతి, కుమారి దుర్గా మంత్రవాడి పాల్గొన్నారు.

## రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

(ప్రజా జ్యోతి మే20 తలకొండపల్లి)

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో గత మూడు సంవత్సరాలుగా రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవలు ఎంతోమంది బీదవారికి ఉ



పయోగపడుతున్నాయని ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా కొనియాడారు. సోమవారం కడ్తాల్ గ్రామంలో రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఉప్పల వెంకటేష్ గుప్తా, మహబూబ్నగర్ డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్,కడ్తాల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య లతో కలిసి సందర్శించారు. అక్కడే భోజనం చేసిన ఆయన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలితో అలమటించే వారికోసం తానున్నాననే భరోసానిస్తూ ప్రతిరోజు మధ్యాహ్నం వేళలో వందలాదిమందికి అన్నదానం చేస్తున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ను ఆయన అభినందించారు. సేవయే పరమార్థంగా భావించి తన సంపాదనలో కొంత భాగం పేదలకు నేనున్నానని భరోసానిస్తూ ఆపదలో ఆదుకుంటున్నారన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి మానవుడు తాను తన కుటుంబం బాగుండాలని చూస్తారే తప్ప సమాజం గురించి ఆలోచన చేయరన్నారు. అలాంటిది జెడ్పిటిసి దశరథ్ నాయక్ మంచి ఆలోచనతో తాను సంపాదించిన దాంట్లో కొంత భాగం పేదవారికి ఖర్చు చేయడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ట్రస్టు ద్వారా ఇవే కాకుండా అనేక సేవలు చేస్తున్న దశరథ్ నాయక్ సేవలను నిరుపేదలు ఉపయోగించుకొని బాగుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ శేఖర్,మాడుగుల డైరెక్టర్ రాజ వర్ధన్ రెడ్డి, శ్రీను,బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# చట్టబద్ధ హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

– ఐఎఫ్‌టీయు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకన్న



**గోదావరిఖని, మే 20 (ప్రజా జ్యోతి)** రాజ్యాంగం కల్పించిన చట్టబద్ధ హక్కుల సాధన, రక్షణ కోసం ఉద్యమించాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకన్న పిలుపునిచ్చారు. సోమవారం గోదావరిఖని గాంధీనగర్ ఐఎఫ్టియు కార్యాలయంలో జిల్లా కార్యకర్తల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు స్థితిగతులపై చర్చించినట్లు చెప్పారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ పరం చేసిందని, కార్మిక వర్గం అనేక పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సవరించి బడా పారిశ్రామిక శక్తులు, పెట్టుబడిదారులకు అనుకూలంగా 4 కోడులుగా తీసుకొచ్చి కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా చేసిందన్నారు. 2016లో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీం కోర్టు తీర్పును నరేంద్ర మోడీ ప్రభుత్వం పక్కన పెట్టిందని, కాంటాక్ట్ కార్మికుల కనీస వేతనాల జీవోలను అమలు చేయకుండా వారి జీవితాలతో ప్రభుత్వాలు, యాజమాన్యాలు చెలగాటం ఆడుతున్నాయన్నారు. జిల్లాలో వివిధ రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు ఇతర చట్టబద్ధ హక్కులు అమలు చేయడంలో పరిశ్రమల యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ప్రతి నెల కార్మికులకు ఇచ్చే జీతాలు కూడా సరిగ్గా ఇవ్వలేని పరిస్థితి నెలపొందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఎన్టీపీసీ, ఆర్ ఎ.ఫ్, సి ఎల్, సోలార్, సింగరేణి జిల్లాలోని ఇతర పరిశ్రమల యాజమాన్యాలు కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు చట్టబద్ధ హక్కులు, మౌలిక సదుపాయాలు అమలు చేయాలని వెంకన్న డిమాండ్ చేశారు. లేనియెడల ఆయా పరిశ్రమల ముందు ఐ ఎఫ్ టీ యు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేయల్గో జో వీఉంటుందని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ. కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అశోక్, ఉపాధ్యక్షులు చిలుక శంకర్, సహాయ కార్యదర్శి కొంద్ర మొగిలి, ఎం.దుర్గయ్య, బి.బుచ్చయ్య, కే.ఎల్లయ్య, కాదాశీ లింగమూర్తి, ఎడ్ల రవికుమార్, డి.రాజేశం, ఎస్. రమేష్, ఎన్.రాజేందర్, తిప్పని రాంకీ, బి.కొమరయ్య, డి. బుచ్చమ్మ, పి.వెంకటస్వామి, కాంతయ్య, బండ పద్మ, కే.రాజేశం పాల్గొన్నారు.

## ఐఐటీ, జేఈఈ-2024 బీఆర్ సీహెచ్ బీప్లానింగ్ ఫలితాలలో "అల్ఫోర్స్"కు అద్భుత ర్యాంకులు



**ప్రజాజ్యోతి, కరీంనగర్** సోమవారం ప్రకటించబడిన ఐఐటీ జెఇఇ 2024 బి.ఆర్క్ బి. ప్లానింగ్ ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయస్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని తెలుపుటకు సంతోషిస్తున్నాను. వినాయక్ గుగులోత్ బి.ఆర్క్ లో 403 వ ర్యాంకు, బి.ప్లానింగ్లో 375 వ ర్యాంకు సాధించాడు. బి. ఆర్క్ లో కె.హర్షితరెడ్డి 535, వై.శివమణి 936, ఏ. మౌనిక 1239, టి. పూజిత 1359, ఐ. యోషిత 2096, సి. అర్పిత 2439, ఎస్. సాయిప్రసన్న 2511, అర్. మణిశ్రీ 3516 వ ర్యాంకు సాధించగా కె. శ్రేష్ఠ బి.ఆర్క్ లో 4292 ర్యాంకు, బి. ప్లానింగ్‌లో 2498 వ ర్యాంకు సాధించింది. పోటీ పరీక్షలలో మా అల్ఫోర్స్ చిన్నారులు అద్భుతంగా రాణిస్తున్నారు. పటిష్ఠ ప్రణాళికతో విద్యా భోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్టుదల అహర్నిషల కృషివల్ల అల్ఫోర్స్ ఇంతటి ఘన విజయం సాధించగలిగిందని ఈ సందర్భముగా తెలియజేశారు. జాతీయస్థాయి అత్యున్నత ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ చిన్నారులను వారి తల్లిదండ్రులను మన స్ఫూర్తిగా అభినందించారు. ఇంతటి ఘన విజయమునకు తోడ్పడిన మా అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు.

# కాంగ్రెస్ హామీలన్ని వార్తలకు పరిమితం

- రైతులను ఆగం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- కనీస సౌకర్యాలు లేని ఐకెపి సెంటర్లు
- బీజేపీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి



**జమ్మికుంట,మే20( ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని,రైతుల పంటలు పూర్తి స్థాయిలో కొనుగోలు చేసి బోనస్ అందించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల తహశీల్దార్ కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు తోడు, ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణితో ఈ ప్రాంతంలోని రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ జిల్లా నాయకత్వం పిలుపు మేరకు రైతుల ఇబ్బందులను తెలుసుకోవడానికి, రెండు రోజులుగా వడ్ల కల్లాల సందర్శించమని రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూశామని, వడ్ల కొనుగోలు ప్రక్రియ ఆలస్యం చేస్తుండటంతో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిద్రాహారాలు మాని కొన్ని రోజులుగా పడిగాపులు కాస్తున్నారని మండిపడ్డారు... దీనికితోడు అకాల వర్షాల నుంచి కాపాడేందుకు సరిపడ టార్ఫలిన్ కవర్లు అందుబాటులో ఉంచడంలో ప్రభుత్వం విఫలమైందని ఎద్దేవా చేశారు.. దీంతో పదే పదే తడుస్తున్న ధాన్యాన్ని తిరిగి అరబెట్టేందుకు రైతులు తిండితిప్పలు మాని అష్ట కష్టాలు పడుతున్నారని అన్నారు.. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా కనీస మద్దతు ధర చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆదేశాలకు అనుగుణంగా పనులు జరగక పోవడం వారి పనితీరుకు నిదర్శనం.. తాలు, తరుగు, తేమ పేరుతో క్వింటాలుకు 5 నుండి 10 కిలోలు కోత పెడుతూ రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారు. ఇచ్చిన హామి ప్రకారం కనీస మద్దతు ధర కూడా ఇవ్వకుండా క్వింటాలుకు రూ.200 నుండి రూ.500 ల వరకు రైతులు నష్టపోతున్నారు.సిఎం ఆదేశాలు ప్రకటనలకే పరిమితం అయ్యాయని వార్త లో తప్ప నిజానికి అమలు కావడం లేదని అన్నారు..ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కంకణాల సురేందర్ రెడ్డి,మట్ట పవన్ రెడ్డి,గుత్తికొండ రాంబాబు, నర్రా మధుకర్ రెడ్డి,జంగం సమ్మయ్య, కళాల సంజీవ్,పుట్ట శ్రీధర్,చల్ల జగన్ రెడ్డి,మామిడి విజయ్,నరెడ్ల అనిల్,శ్రీకాంత్, గాజ రవితేజ,మట్ట అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# యువకులు క్రీడా రంగాల్లో రాణించాలి

– బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఈర్లపల్లి రాజు



**వేములవాడ, మే 20, (ప్రజాజ్యోతి):** చందుర్తి మండలంలోని మల్యాల గ్రామంలో నిర్వహించినటువంటి క్రికెట్ టోర్నమెంట్లో యువకులు అన్ని రంగాలతోపాటు క్రీడా రంగాల్లో రాణించాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈర్లపల్లి రాజుగారు అన్నారు. మల్యాల గ్రామంలోని భీమ్ యువసేన యూత్ కి క్రికెట్ కిట్టుని అందజేశారు. ఈ సందర్భంగా ఈర్లపెల్లి రాజు మాట్లాడుతూ యువకులు చెడు వ్యాసనాలకు దూరంగా ఉంటూ క్రీడా రంగాల్లో రాణించాలని అన్నారు. గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా క్రీడారంగంలో తనకున్న ప్రతిభను కనబరచాలని అన్నారు. ఈ సందర్భంగా భీమ్ యువసేన యూత్ సభ్యులు ఈర్లపెల్లి రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమ్ యువసేన యూత్ అధ్యక్షులు లక్కే సాగర్, అక్షయ్, కిరణ్, ఉదయ్, శేఖర్, కిరణ్, అజిత్,ప్రమోజ్, భీమ్ యువసేన యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంఘం మండలాధ్యక్షుడుగా హరిప్రసాద్



**కథాలాపూర్, మే 20(ప్రజాజ్యోతి):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం కథలాపూర్ మండల అధ్యక్షునిగా పోతారం గ్రామానికి చెందిన పులి హరిప్రసాద్ ను నియమిస్తూ ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజాల శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షులు బ్రహ్మండబేరి నరేష్ ఆదేశాల మేరకు నియామకాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మేళ శంకర్, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు, కోరుట్ల పట్టణ అధ్యక్షులు బాలే అజయ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు జిల్ల మమత, ఉపాధ్యక్షులు బాలే మహేష్, జనరల్ సెక్రెటరీ ఎడ్ల శ్రీశైలం, సభ్యుల కునరపు గణేష్, పెద్ది అనీల్, భార్గవ్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రి రికార్డులను పరిశీలించిన డీఎంహెచ్ఓ



**మల్యాల, మే 20 (ప్రజా జ్యోతి)** మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం డిఎంహెచ్ఓ డాక్టర్ పుప్పాల శ్రీధర్ మరియు డాక్టర్ ఎ శ్రీనివాస్ ఇమ్యూనిసషన్ ప్రోగ్రాం ఆఫీసర్లు తనిఖీ చేసి అన్ని ప్రోగ్రామ్స్ యొక్క వివరాలు అడిగి తెలుసుకొని సంబంధిత రిజిస్టర్స్ మరియు రికార్డులు పరిశీలించారు.టీబి మరియు షుగర్ పేషెంట్ లను రెగ్యులర్ గా పరీక్షలు నిర్వహించాలని,ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని మరియు ఏఎన్ సి కేసులను రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ పుప్పాల శ్రీధర్,డిఐఓ డాక్టర్ ఎ.శ్రీనివాస్,ఏంఓ డాక్టర్ మౌనిక,డీపీఎమ్ఓ దేవుసింగ్,హెచ్ఈఓ ఏ రమేష్,పిహెచ్ఎన్ నాగలక్ష్మి, హెల్త్ సూపర్ వైసర్ సునంద,రోహిదాస్, బ్రమణమ్మ మరియు ఏఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.

## హనుమాన్ మాల ధరించిన స్వాములకు అన్నదానం



**సుల్తానాబాద్ మే 20 (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని హనుమాన్ మాలధారణ చేసిన స్వాములకు అన్నదానం చేసిన 2వ వార్డ్ కు చెందిన పూసల అనిత–లక్ష్మణ్ కుమారుడు పూసల సాయికుమార్. ఈసందర్భముగా హనుమాన్ గురుస్వామి నిట్టురి అనిల్ అధ్వర్యములో అధిక హనుమాన్ మాల ధరించిన స్వాములు అన్నదానంలో పాల్గొన్న ఈకార్యక్రమము హనుమాన్ భజనలతో. రామ కీర్తనలతో అందరికీ శ్రీ రాముని దీవెనలు..ఆశీస్సులు ఉండాలని హనుమాన్ స్వాములు దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో హనుమాన్ స్వాములు, భక్తులు పాల్గొనడం జరిగింది.

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న అడిషనల్ జడ్జి



**మల్యాల, మే 20 (ప్రజా జ్యోతి)** మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామిని సోమవారం హైదరాబాద్ అడిషనల్ న్యాయమూర్తి పాండు రంగారెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు అర్చకులు వారికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

– బీజేపీ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి



**వేములవాడ, మే 20, (ప్రజాజ్యోతి):** అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవోకి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతు ధాన్యం కొనుగోలు పట్ల నిర్లక్ష్యం చేయడం వల్ల అకాల వర్షాలకు దాన్యం తడిచి ముద్దయినదని తెలిపారు. ఆరు కాలం కష్టపడి పండించిన పంట వర్షానికి తడవడముతో రైతు లబోదిబోమంటున్నాడని, వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి సెంటర్లను ఏర్పాటు చేసి తడిచిన ధాన్యంతో పాటు తాలుతరుగు తేమ పేరు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికలలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, 500 రూపాయల బోనస్, రైతు భరోసా కింద 15 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. అలాగే అకాల వర్షాలకు మామిడి రైతులు చాలా నష్టపోయారని, కాబట్టి వారికి కూడా ఒక ఎకరానికి 20వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కృష్ణస్వామి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, పట్టణ అధ్యక్షులు సంతోష్ బాబు, అర్బన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బూర శేఖర్ లు పాల్గొన్నారు.

# ఈ నెల 23న ప్రారంభం కానున్న దోస్తీ మీట్-2024 క్రీడా పోటీలు

– మండల స్థాయిలో గెలిచిన జట్లకు జిల్లా స్థాయి పోటీలు

– జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




**రాజన్న సిరిసిల్ల, మే 20, (ప్రజాజ్యోతి):** గ్రామీణ ప్రాంత యువతలో శక్తివంతమైన సామర్థ్యాలను వెలికి తీయడానికి,చేడు అలవాట్లవైపు దారిమల్లకుండా, మాధకద్రవ్యాల వినియోగం ద్వారా కలిగే అనర్థాల పట్ల యువతలో అవగాహన పెంపొందించడం కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో దోస్తీ మీట్ – 2024 క్రీడా (కబడ్డీ, వాలీబాల్ ) పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమావారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దోస్తీ మీట్ – 2024 లో భాగంగా గ్రామీణ ప్రాంత యువత శక్తిసామర్థ్యాలను వెలికి తీయడానికి, యువత చేడు అలవాట్ల వైపు దారిమల్లకుండా ,మాధకద్రవ్యాల వలన కలుగు అనార్థలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి ఈ నెల 23 తేదీ నుండి ప్రతి మండల కేంద్రాల్లో కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని,ఆసక్తి గల యువతి, యువకులు తమ తమ జట్ల వివరాలు మీ పోలీస్ స్టేషన్ల పరిధిలో 22 వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని, 23 వ తేది గురువారం నుండి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ గారు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన జట్లకు తదుపరి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతున్నారు.దోస్తీ మీట్ 2024 క్రీడా పోటీలలో క్రీడాకారులు, యువతి , యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

# అసంఘటిత రంగ కార్మికులకు చట్టాలపై అవగాహన సదస్సు



**రాజన్న సిరిసిల్ల, మే 20, (ప్రజాజ్యోతి):** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కే.వెంకటేశ్ ఆధ్వర్యంలో పట్టణంలోని బేడ బుడగ జంగాల కాలనీలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పాత ఇనుప సామాను రంగంలో పనిచేసే కార్మికులకు, వివిధ ప్రదేశాల్లో కూలి పనులు చేస్తున్న వారికి కార్మిక చట్టాలు వర్తిస్థాయి అని తెలిపారు. ఇలాంటి అసంఘటి తరంగాలలో పనిచేసే కార్మికులు, కూలీలు తప్పనిసరిగా స్థానిక కార్మిక అధికారి కార్యాలయంలో లేబర్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని, కార్మిక కార్డు ఉండడం వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వం నుండి లభించే పథకాలకు అర్హులవుతారని తెలిపారు. కార్మిక కార్డు ఉండటం వలన పిల్లల వివాహ సమయంలో, లేదా ప్రసవించినప్పుడు, దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగి అంగవైకల్యం సంభవించిన, మరణించిన వివిధ ఆర్థిక సమస్యల పరిస్థితులలో ప్రభుత్వము కల్పించే స్కీముల ద్వారా ఆర్థిక లబ్ధి పొందవచ్చునని తెలిపారు. కార్మిక కార్డు గడువు ముగియకుండా ఉన్నప్పుడే పునరుద్ధరించు కోవాలని ఒకవేళ గడువు ముగిస్తే ఏ విధంగా పునరుద్ధరించు కోవాలో తెలిపారు. అలాగే ఏదైనా చెట్టు పరమైన సమస్య వచ్చినప్పుడు జిల్లాను ఆశీర్వాధికార సంస్థ ద్వారా సమస్యను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఎలాంటి న్యాయపరమైన సహాయాన్ని అందించడానికైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్ గారితో పాటు, లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, మరియు కార్మికులు ఆశా వర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.

# పద్మ అవార్డులకై దరఖాస్తుల ఆహ్వానం

**రాజన్న సిరిసిల్ల, మే 20, (ప్రజాజ్యోతి):** జాతీయ స్థాయి పద్మ అవార్డులు 2024 కై జిల్లాలోని చేనేత కార్మికులు, అనుబంధ కార్మికుల నుండి దరఖాస్తులను ఆహ్వానించారు. 26 జనవరి 2025 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇచ్చే పద్మ అవార్డుల కొరకు నైపుణ్యం కలిగిన చేనేత, అనుబంధ కార్మికులు వివరాలతో కూడిన దరఖాస్తులను కోరుతూ సంచాలకులు చేనేత, జౌళి శాఖ, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాదు ఆదేశించారు. ఇట్టి దరఖాస్తులను చేనేత కార్మికులు వారి వివరాలను పద్మఅవార్డ్స్.గావ్.ఇన్ లో నమోదు చేసుకోవాలి, ఆన్లైన్ లో నమోదు చేసిన దరఖాస్తులను మాత్రమే ధృవీకరించబడును. ఆసక్తి కలిగిన చేనేత కార్మికులు మే 25 లోగా వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసుకొని అట్టి దరఖాస్తును సహాయ సంచాలకులు, చేనేత, జౌళి శాఖ కార్యాలయంలో సమర్పించాలి. పూర్తి వివరాలకు సహాయ సంచాలకులు, చేనేత, జౌళి శాఖ కార్యాలయంలో సంప్రదించాలి.

## ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు పిట్టల భూమేష్ జన్మదిన వేడుకలు



**సిరిసిల్ల, మే 20, (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లాలోని ప్రముఖ న్యాయవాది, తెలంగాణ రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం న్యాయ సలహాదారు, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు పిట్టల భూమేష్ ముదిరాజ్ 50వ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు సోమవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గత ఇరవై సంవత్సరాల పైగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు వారిసాదకబాదకాల్లో తల్లోనాలుకగా ఉంటూ ప్రజా పోరాటాలు చేసిన నాయకుడు పిట్టల భూమేష్ అని, ముదిరాజు సామాజికవర్గ సమాస్యలపైన, బిసి,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రయోజనాల కోసం పరితపిస్తూ అనునిత్యం ప్రజల్లో ఉన్న నాయకుడు పిట్టల భూమేష్ అని కొనియాడారు. ప్రజా ప్రయోజనం కోసమే రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ బలోపేతంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ల సంఘం వ్యవస్థాపకుడు బొడ్డు దేవయ్య,రాష్ట్ర ప్రధన కార్యదర్శి ఏరెడ్డి మల్లారెడ్డి,జిల్లా అధ్యక్షుడు మిర్యాల్కర్ శ్రీనివాస్, ఎడ్ల రాజ్ కుమార్, ఉస్మానియా యునివర్సిటీ జాక్ నాయకుడు లింగంపల్లి రవితేజ, సామల వెంకన్న, లింగంపల్లి మధూకర్, సంపునూరి మల్లేశం గౌడ్,గుడిసె రమేష్, లింగంపల్లి మహేష్ సందీప్ కుమార్, అందె ఈశ్వర్,అందె శ్రీనివాస్, సాయి చంద్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు హుజూర్‌నగర్‌కి కేసీఆర్ రాక

హుజూర్ నగర్ మే 20 (ప్రజా జ్యోతి)



ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మంగళవారం హుజూర్నగర్ నియోజకవర్గంలో పర్యటన చేయనున్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి గెలుపు కోరకు నల్గొండ వరంగల్ ఖమ్మం పట్టపద్దల ఓటర్లతో సమావేశంలో పాల్గొంటున్నారని నియోజకవర్గ ఎలక్షన్ ఇన్చార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి ప్రకటన ద్వారా తెలిపారు.

## ఎసిబి వలలో మహిళా తహసిల్దార్

మొదటిపేజీ తరువాయి..

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల తహసీల్దార్ మాధవి ఏసీబీకి చిక్కారు. ధరణి ఆపరేటర్ ద్వారా ఓ రైతు నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండడ్ గా పట్టుకున్నారు అధికారులు. కన్నూరు గ్రామానికి చెందిన గోపాల్ ఈ నెల 9న మీసేవాలో విరాసత్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. గోపాల్ నుంచి 30 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారు ఎమ్మార్వో మాధవి. ఎమ్మార్వోతో పాటు ధరణి ఆపరేటర్ రాకేశ్ రూ.5 వేలు డిమాండ్ చేశారు. దీంతో బాధిత రైతు ఏసీబీని ఆశ్రయించాడు. పక్కా ప్లాన్ ప్రకారం రంగంలోకి దిగిన అధికారులు.. ఎమ్మార్వో మాధవి రూ. 5వేలు, ధరణి ఆపరేటర్ వెయ్యి రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఇద్దరిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. గతంలోనూ ఎమ్మార్వోపై అవినీతి ఆరోపణలు ఉన్నట్లు తెలిపారు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు గ్రామ పంచాయతీ సెక్రటరీ రాధిక, బిల్ కలెక్టర్ బాలరాజ్. రూ.35 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నానాజీపూర్ గ్రామ పంచాయితీ ఆఫీస్ లో సోదాలు కొనసాగుతున్నాయి. మరోవైపు సెక్రటరీ రాధిక, బిల్ కలెక్టర్ బాలరాజ్ నివాసాల్లోనూ సోదాలు చేస్తున్నారు ఏసీబీ అధికారులు.

## ఛత్తీస్‌గఢ్‌లో విషాద ఘటన

మొదటిపేజీ తరువాయి..

అతివేగం కారణంగా వాహనం అదుపు తల్లి బోల్తాపడినట్టు ప్రాథమిక విచారణలో తెలిసింది. స్థానిక అధికారులు ఘటనా స్థలానికి తక్షణ సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం



సమీప ఆసుపత్రులకు తరలించారు. పికప్ వాహనం బోల్తాపడి భారీ దుర్ఘటన చేటుచేసుకోవడంపై రాష్ట్ర ప్రభుత్వం దిగ్భ్రాం÷–రతి వ్యక్తం చేసింది. బాధితులకు తక్షణ సాయం అందిస్తామని ప్రకటించింది. వారి కుటుంబ సభ్యులకు ఉపముఖ్యమంత్రి అరుణ్ సావో ఒక ట్వీట్‌లో సంతాపం తెలిపారు. అడువుల్లో తేయాకు సేకరించి ఇంటికి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్టు తెలిసిందని చెప్పారు. ఈ ప్రమాదంలో 15 మంది మరణించగా, 10 మంది గాయపడినట్టు కబీర్‌థామ్ పోలీస్ సూపరిటెండెంట్ డాక్టర్ అభిషేక్ పల్లవ్ ధ్రువీకరించారు.

## ఇరాన్ అధ్యక్షుడు రైసీ దుర్మరణం

మొదటిపేజీ తరువాయి..

పర్వతప్రాంతాలను దాటుతున్న సమయంలో హెలికాప్టర్ అదుపు తప్పి, జోల్ఫా ప్రాంతంలో నేలను బలంగా తాకింది. దీంతో.. హెలికాప్టర్‌లో మంటలు చెలరేగి, పూర్తిగా దగ్ధమైంది. హెలికాప్టర్ గల్లంతైన విషయం తెలియగానే.. అధికారులు అప్రమత్తమై దాని ఆచూకీ కోసం సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ప్రతికూల వాతావరణ నేపథ్యంలో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. మానవరహిత విమానాల ద్వారా ప్రమాద స్థలాన్ని గుర్తించి.. సోమవారం ఉదయం రెస్క్యూ బందాలు అక్కడికి చేరుకున్నాయి. ఇబ్రహీం రైసీ మృతితో ఇరాన్‌లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ఇరాన్ సుప్రీం అయతుల్లా ఖమేనీకి ఇబ్రహీం రైసీ అత్యంత సన్నిహితుడు. 2021 అధ్యక్ష ఎన్నికల్లో ఆయన గెలుపొందారు. అయితే.. తన ప్రత్యర్థుల్ని పక్కకు తప్పించి, ఆయన తక్కువ ఓటింగ్‌తో ఈ ఎన్నికల్లో గెలుపొందడం.. అప్పట్లో తీవ్ర వివాదాస్పదమైంది. ఖమేనీకి వారసుడిగా గుర్తింపు పొందిన ఇబ్రహీం.. 1988లో ఖైదీలను సామూహికంగా ఉరితీసినందుకు ఆంక్షల్ని ఎదుర్కొంటున్నారు. తాను అధ్యక్షుడిగా అధికారం చేపట్టినప్పటి నుంచి ఇరాన్‌లో ఇస్లామిక్ చట్టాలను కఠినతరం చేయాలని ఆదేశించారు. తన హయాంలో ప్రభుత్వ వ్యతిరేక నిరసనల్ని ఉక్కుపాదంతో అణచివేశారు. ఇరాన్‌ను అణ్వస్త్ర దేశంగా మారుస్తానని పదేపదే చెప్పేవారు. హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మృతిపై భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'ఇబ్రహీం రైసీ మృతి విచారకరం. రైసీ మరణ వార్త తనను తీవ్ర దిగ్భ్రాం÷–రతికి గురిచేసింది. ఇరాన్–భారతదేశం మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం రైసీ చేసిన కృషిని మరవలేం. రైసీ కుటుంబ సభ్యులు, ఇరాన్ ప్రజలకు సంతాపం తెలియజేస్తున్నా. ఈ కష్ట సమయంలో ఇరాన్‌కు భారతదేశం అండగా నిలుస్తోంది అని' ప్రధాని మోదీ పేర్కొన్నారు. 'ఇబ్రహీం రైసీ, విదేశాంగ మంత్రి హెచ్ అమీర్ మృతి తనను తీవ్రంగా కలచి వేసింది. ఆ ఇద్దరు నేతలతో పలు సమావేశాల్లో పాల్గొన్నా. ఈ జనవరిలో ఓ సమావేశంలో కలిశాం. ఇద్దరు నేతల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం. ఈ కఠిన సమయంలో ఇరాన్ ప్రజలకు అండగా నిలబడతాం అని' విదేశాంగ మంత్రి జై శంకర్ ట్వీట్ చేశారు. హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ దుర్మరణం చెందడంతో ఇప్పుడు తదుపరి దేశాక్షుడు ఎవరన్న చర్చ మొదలయ్యింది. రైసీ మృతిని ఆ దేశ స్థానిక మీడియా ధృవీకరించింది. అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఇంతలో ఇరాన్ తదుపరి అధ్యక్షుడు ఎవరనే చర్చ మొదలైంది. రైసీ రాజకీయ వారసత్వాన్ని ఎవరు స్వీకరించనున్నారన్నది త్వరలో తేలనుంది. ఇరాన్ రాజ్యాంగంలో గల ఆర్టికల్ 131 ప్రకారం అధ్యక్షుడు ఆకస్మాత్తుగా చనిపోతే ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్, పార్లమెంట్ స్పీకర్, న్యాయ విభాగ అధిపతితో కౌన్సిల్ ఏర్పాటు చేస్తారు. కౌన్సిల్ ప్రతిపాదన మేరకు ఉపాధ్యక్షుడు బాధ్యతలు చేపట్టాల్సి ఉంటుంది. ఖమేని ఆమోదం లభిస్తే వైస్ ప్రెసిడెంట్ అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకుంటారు. అలా తాత్కాలిక ప్రభుత్వం కొనసాగుతోంది. 50 రోజుల్లోపు కొత్త అధ్యక్షుడి కోసం ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది. పాలన అందించడంలో మహ్మద్‌కు అనుభవం ఉంది. ఇదివరకు సెటాడ్ అనే ఫౌండేషన్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. 1979లో ఇస్లాం విప్లవం తర్వాత జప్తు చేయబడిన ఆస్తుల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిందే సెటాడ్. మహ్మద్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాలంటే ఇరాన్ కీలక నేత ఖమేని ఆమోదం తప్పనిసరి అవుతుంది. మహ్మద్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దీంతో అతని ఎన్నికకు ఇబ్బందులు ఉండకపోవచ్చు అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రైసి వారసుడిగా మహ్మద్ మొఖ్బర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అంతర్జాతీయ అంశాలపై మంచి పట్టు ఉంది. సెటాడ్ ఫౌండేషన్ కోసం చేసిన పనులు మంచి గుర్తింపును తీసుకొచ్చాయి.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో చారిత్రాత్మక తీర్పు- కేటీఆర్

**-పట్టం గట్టండి.. గళమెత్తి గర్జిస్తారు..**
**- విద్యావంతులు నిర్లిప్తంగా ఉంటే సమాజానికి పెను ప్రమాదం**
**-ఆరు నెలల్లో ఏమి జరిగిందో ఆలోచించండి**
**- ప్రశ్నించే గొంతుకను ఆశీర్వదించండి**
**- ఖమ్మం పట్టభద్రుల సమావేశంలో కేటీఆర్**

ఖమ్మం ప్రతినిధి మే 20 ప్రజా జ్యోతి.

అబద్ధాల కాంగ్రెస్ మోసాలపైన, విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపైన గళమెత్తి, కొట్లాడే సత్తా ఉన్న ఉన్నత విద్యావంతుడు రాకేష్ రెడ్డి కి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి కేటీఆర్ పట్టభద్రుల కు పిలుపునిచ్చారు. రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం ఎస్ బీ ఐ టీ కాలేజ్ లో సోమవారం పట్టభద్రులతో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. అమెరికాలో లక్షల ఉద్యోగాన్ని వదులుకొని మీలో ఒకడిగా మీ ముందుకు వచ్చిన రాకేష్ రెడ్డి కి సంఘీభావం తెలిపి, సంపూర్ణ మద్దతు తెలపాలని పేర్కొన్నారు. అరచేతిలో వైకుంఠం చూపి , ప్రజల్ని గోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టి, ఇచ్చిన హామీలు, హక్కులు సాధించాలంటే గట్టి ప్రతిపక్షం ఉండాలన్నారు. ప్రజాస్వామ్య %శీ% పరిఢవిల్లాలన్నా.. వర్ధిల్లాలన్నా ...విద్యావంతుల గళాన్ని వినిపించాలన్నా రాకేష్ లాంటి రైతు బిడ్డ , వివేకవంతుడు శాసన మండలి లో ఉండాలన్నారు. యువకులు, విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్న తరుణంలో ఉన్నత విద్యావంతులకు అవకాశం కల్పించాలని అన్నారు. మళ్లీ ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా పొరపాటు చేస్తే ఎంతో గోస పడతామని అన్నారు. ప్రజా సేవ. కోసం వచ్చిన రాకేష్ రెడ్డి కావాలో తేల్చుకోవాలన్నారు. తొమ్మిదిన్నరేళ్లలో రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా చేసిన ఘనత కేసీఆర్ ది





ఆరు నెలల్లో ఏం జరిగిందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని అన్నారు. ప్రభుత్వాన్ని ఎండగట్టాలంటే రాకేష్ రెడ్డికి పట్టం గట్టాలన్నారు. లేకుంటే అభయహస్తం భస్మాసుర హస్తమై కాటేస్తుందని అన్నారు. ప్రభుత్వం తరపున వకాల్తా పుచ్చుకునే వ్యక్తి కావాలా ? రైతు కుటుంబం నుంచి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వాకం వల్ల ఉన్న పరిశ్రమలు వేరే రాష్ట్రానికి తరలిలిపోతున్నాయని అన్నారు. ఉద్యోగాలు కావాలన్నా...జాబ్ నోటిఫికేషన్లు కావాలన్నా..ఇస్తానన్న 2 లక్షల ఉద్యోగాలు గురించి నిలదీయాలంటే రాకేష్ రెడ్డి ని దీవించాలన్నారు. విద్యావంతుల్లో నిర్లిప్తత, ఉదాసీనత ఉంటే సమాజం ప్రమాదంలో పడుతుందని అన్నారు. నామ నాగేశ్వరరావు మంచి మెజార్టీతో గెలిసి ఎంపీ గా మళ్లీ పార్లమెంట్ కు వెళతారన్న విశ్వాసం, నమ్మకం తనకు ఉందన్నారు.

ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ అందరి సమస్యలు తెలిసిన రాకేష్ రెడ్డిని దీవించి, మండలికి పంపించాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో చైతన్యవంతమైన ఖమ్మం జిల్లా పట్టభద్రులు చారిత్రాత్మక మైన తీర్పు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఆలోచించి తనను గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజల పక్షాన ఉండి గర్జించి, గళమెత్తి పని చేస్తానన్నారు. ప్రజల పక్షాన ఉండి ప్రశ్నించే గొంతు కావాలో... మంత్రులను ప్రశంచించే వ్యక్తి కావాలో పట్టభద్రులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. తనను గెలిపిస్తే ఖమ్మం అభివృద్ధి లో నేను సైతం తోడుగా నిలుస్తామని చెప్పారు. జిల్లా ప్రజల గౌరవం పెంచేలా పని చేస్తానని తెలిపారు. తనను గెలిపిస్తే ప్రజల కోసం ఎంత వరకైనా పోరాడుతానని , గళమెత్తి కొట్లాడ తానని అన్నారు. తాను రైతు బిడ్డనని, కష్టమంటే ఏమిటో తెలిసిన వాడినని, లక్షల ఉద్యోగం వదులుకొని పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడానికి ప్రజలతో మమేకమయ్యేందుకు వచ్చానని చెప్పారు. విద్యావంతుడినని కేసీఆర్ ఆశీర్వదించి పంపారని, ఆలోచించాలని పేర్కొన్నారు. తనను గెలిపిస్తే విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగుల, వివిధ వర్గాల హక్కులు సాధనకు పోరాడుతానని చెప్పారు. గెలిపిస్తే ఒక్క రూపాయి జీతం తీసుకోకుండా , వచ్చిన జీతం, సొమ్ముతో నిరుద్యోగుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి, వారి సంక్షేమం కోసం పని చేస్తానని వెల్లడించారు. పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర,రాష్ట్ర నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జెట్పీ చైర్మన్ లింగాల కమలరాజు, మాజీ ఎమ్మెల్యే లు పల్లా రాజేశ్వర రెడ్డి, కొండబాల కోటేశ్వరరావు, మదన్ లాల్, ఆర్జేసీ కృష్ణ, కూరాకుల నాగభూషణం, బచ్చు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దు

**-ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కి సమాచారం ఇవ్వాలి: హెడ్ కానిస్టేబుల్ బాల్ రాజు**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 20 (ప్రజా జ్యోతి):

ఊట్కూర్ మండలంలోని మల్లె పల్లి గ్రామంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు సైబర్ నేరాలు,నకిలీ



విత్తాలు,మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాల గురించి, అంటరానితనం,మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు,షీ టీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సీసీ కెమెరాల పై మాటల ద్వారా పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ బాలరాజ్ మాట్లాడుతూ ప్రజలు అపద, అత్యవసర సమయలలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలి అని వెంటనే పోలీసులు బాధితుల దగ్గర చేరుకొని తగిన సహాయం చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రజలు రైతులు తక్కువ ధరకు విత్తనాలు వస్తున్నాయి అని నకిలీ విత్తనాలు కొని మోసపోరాధని వ్యవసాయ అధికారులు సూచించిన మేలురకమైన బ్రాండెడ్ విత్తనాలు కొనాలని అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా తస్మాత్ జాగ్రత్త పడాలని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. దొంగతనాల



నిర్మూలన గురించి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలు చేయడానికి భయపడతారని అలాగే గ్రామాలలో అసంఘటిత కార్యక్రమాలు నివారించడానికి అవకాశం ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరికైనా వారి పై అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా డయల్100 చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, కళాబృందం సభ్యులు సురేందర్, శేఖర్, లింగన్న, కళ్యాణి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇళ్లులేని వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

మొదటిపేజీ తరువాయి..

దీవెనలతో ఎమ్మెల్యేగా గెలిచానని, అడిగిన సమస్యలే కాకుండా అడగని సమస్యలు కూడా పరిష్కరిస్తాని చెప్పారు. ప్రజలు అడిగిన కోరికలు తీర్చే బాధ్యత తనదన్నారు. భవిష్యత్‌లో ఏ సమస్య వచ్చినా ఇందిరమ్మ కమిటీ ద్వారా తనకు తెలియచేయాలని, ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మీ పెద్ద కొడుకుగా పనిచేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి నా గెలుపు కోసం శ్రమించి పనిచేసి అద్భుతమైన మెజారిటీతో గెలిపించారు. మీ ఇంటి పెద్దకొడుకుగా మీ అందరి కోసం పనిచేస్తా‘ అని రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం నేలకొండపల్లి మండలం గువ్వలగూడెంలో నిర్వహించిన ప్రజల వద్దకె శ్రీనన్న కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రఘురాం రెడ్డి గెలుపు కోసం కూడా అందరూ కృషి చేశారన్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం లేకుండానే ఈ ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవ చేస్తానని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పేదలకు ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లు అని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల్లో పాలేరు నియోజకవర్గంలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు.పార్టీలకు అతీతంగా పేద వాళ్లలో అతి పెదవాళ్ళకి ఇళ్ళు ఇవ్వాలన్నది ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాలేరులో ఏ ఒక్కరూ మంచినీటికి ఇబ్బంది పడకుండా చర్యలు చేపడతామన్నారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు నిర్మాణం చేస్తామని చెప్పారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. నిజమైన పేదవారికి సేవ చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని మరోసారి స్పష్టం చేశారు. వైద్యం, విద్యకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. పాలేరు ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని పోగొట్టుకోనన్నారు. ఎన్నికలు ఉన్నా.. లేకపోయినా నిత్యం పాలేరు ప్రజల మధ్యే ఉంటానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# వచ్చే సీజన్ నుంచి రూ.500 పంట బోనస్

మొదటిపేజీ తరువాయి..

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్‌బాబు మీడియాకు వెల్లడించారు.అకాల వర్షాలతో ప్రభుత్వం చర్యలు తీసుకున్నా ధాన్యం తడిచిపోయింది. తడిచిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేయాలని కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ధాన్యం తడిచిన రైతులు ఆందోళన చెందవద్దని, కనీస మద్దతు ధరకే కొంటామని భరోసా ఇచ్చారు. ఎలక్షన్ కోడ్ ఉండటంతో ఎన్నికల సంఘం అనుమతితో తెలంగాణ మంత్రివర్గం సోమవారం సమావేశమైంది. రాష్ట్ర రైతులకు సీజన్ ప్రారంభం కాబోతోంది, పండించిన ధాన్యం సమస్య ఉంది, స్కూల్స్ ప్రారంభం కానున్నాయి, కాళేశ్వరం ప్రాజెక్టుపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఓ నివేదిక ఇచ్చింది. దానిపై చర్చించేందుకు కేబినెట్ భేటీ అయినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకం, హాస్టల్స్, రేషన్ బియ్యం, ఇతర పథకాలు 36 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం. ఎన్నికల సమయంలో సన్న బియ్యం ఇస్తామని చెప్పినట్లు చేస్తామన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు వచ్చే సీజన్ నుంచి రూ.500 పంట బోనస్ ఇస్తామని ప్రకటించారు. విత్తనాలు, ఎరువులు, రైతులకు సంబంధించి ఇతరత్రా అంశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపుతాం. అధికారిక కంపెనీల ద్వారా విత్తనాలు కొనుగోలు చేయాలని, రిసీప్ట్ ను పంట వచ్చే వరకు భద్రపరుచుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. జూన్ 12న స్కూళ్లు ప్రారంభం కానున్నాయి. సుమారు రూ.600 కోట్లు వెచ్చించి అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా స్కూళ్లను ఆధునీకరిస్తున్నామని చెప్పారు. స్కూళ్లను మోడ్రన్ పాఠశాలలుగా చేసి చూపించడం ఇందిరమ్మ పాలన అన్నారు. దీనిపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి శ్రీధర్ బాబును అధ్యక్షుడిగా నియమించామని చెప్పారు. కాళేశ్వరంపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ రిపోర్ట్ ప్రకారం.. మేడిగడ్డ పగుళ్లు, అన్నారం లీకేజీ, మూడో డ్యామ్ ప్రమాదం ఉందని



కనుక.. చుక్క నీరు ఆపొద్దని గేట్లు తెరవాలని రిపోర్టులో ఉందన్నారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే సేకరించాలని నిర్ణయించామని అన్నారు. ఎంఎస్పీ కంటే ఒక్క రూపాయి కూడా తక్కువ చెల్లించకూడదని నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రానికి అవసరమైన సన్న బియ్యం అంతా రాష్ట్రంలోనే సేకరిస్తాం అన్నారు.

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులపై నిపుణుల కమిటీ ఏం చెప్తే అది చేయాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు.మంత్రివర్గంలో మేడిగడ్డపై ఎన్‌డీఎస్ఏ ఇచ్చిన మధ్యంతర నివేదికపైనా చర్చించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం విషయంలో ఎన్‌డీఎస్ఏ సూచనలకనుగుణంగా వ్యవహరిస్తామని చెప్పారు. 'మేడిగడ్డకు మరమ్మతులు చేస్తే.. సరి అవుతుందన్న గ్యారెంటీ లేదని, నీరు నిల్వ చేసే పరిస్థితి కూడా లేదని ఎన్‌డీఎస్ఏ కమిటీ చెప్పింది. అందుకే, తాత్కాలికంగా ఏమైనా ఏర్పాటు చేసైనా సరే రైతులకు నీరు ఇవ్వాలని భావిస్తున్నాం' అన్నారు.బ్యారేజ్‌ల సేఫ్టీపై ఎక్స్‌పర్ట్ కంపెనీలతో పరిశీలన చేయించి రిపోర్ట్ తీసుకుంటామన్నారు. ఆ రిపోర్ట్ ఆధారంగానే మరమ్మతులు చేపడుతామన్నారు. తక్కువ ఖర్చుతో నీటిని లిఫ్ట్ చేసేందుకు అవకాశం ఉంటే పరిశీలించాలని కేబినెట్ నిర్ణయించిందన్నారు. జూన్ 2తో తెలంగాణ ఏర్పడి పది సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పబ్లిక్ మీటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సభకు సోనియా గాంధీతో పాటు తెలంగాణ ఏర్పాటుకు కృషి చేసిన వారిని ఆహ్వానిస్తామన్నారు. వేడుకల నిర్వహణకు ఈసీకి లేఖ రాయాలని నిర్ణయించామన్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్ జారీ ప్రక్రియ సరళతరం

మొదటిపేజీ తరువాయి..



అంశాల కోసం ఆర్టీఓ ఆఫీసు చుట్టూ నాలుగైదుసార్లు తిరిగితే గానీ డ్రైవింగ్ లైసెన్స్ అందుకోలేరు. ఈ సమస్యలకు చెక్ పెడుతూ కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. జూన్ ఒకటో తేదీ నుంచి కొత్త రూల్స్ అమల్లోకి వస్తున్నాయి. దీని ప్రకారం ఆర్టీఓ ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణ చేయనక్కర్లేదు. స్లాట్ బుకింగ్.. డ్రైవింగ్ టెస్ట్ అవసరం లేదు. ఎటువంటి టెస్టుల్లేకుండానే తేలిగ్గానే డ్రైవింగ్ లైసెన్స్ పొందొచ్చు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని రోడ్డు రవాణా సంస్థ జారీ చేసిన నిబంధనల ప్రకారం ఇక నుంచి ప్రైవేట్ డ్రైవింగ్ ఇన్‌స్టిట్యూట్‌లే డ్రైవింగ్ టెస్టులు నిర్వహించి సర్టిఫికెట్లు జారీ చేస్తాయి. డ్రైవింగ్ లో శిక్షణ పూర్తి చేశాక.. టెస్ట్ చేసి మరీ ప్రైవేట్ డ్రైవింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు డ్రైవింగ్ సర్టిఫికెట్ జారీ చేస్తాయి. ఈ సర్టిఫికెట్ ఆధారంగా డ్రైవింగ్ లైసెన్సు కోసం దరఖాస్తు చేసుకుంటే తేలిగ్గానే పొందొచ్చు.అన్ని రకాల డ్రైవింగ్ సంస్థలకు కేంద్ర రోడ్డు రవాణా సంస్థ ఈ తరహా అనుమతులు ఇవ్వదు. ఫోర్ వీల్ డ్రైవింగ్ టెస్ట్ సంస్థకు మూడెకరాల భూమి ఉండాలి. నిబంధనలకు అనుగుణంగా డ్రైవింగ్ టెస్టులు నిర్వహించడానికి అన్ని సౌకర్యాలు ఉండాలి. డ్రైవింగ్ శిక్షణ ఇచ్చే వారు కూడా హైస్కూల్ విద్య పూర్తి చేసుకోవడంతోపాటు డ్రైవింగ్‌లో ఐదేండ్ల అనుభవంతోపాటు బయో మెట్రిక్ టెక్నాలజీపై అవగాహన ఉండాలి. లైట్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ నాలుగు వారాలు గానీ, కనీసం 29 గంటల శిక్షణ గానీ ఉండాలి. ఇందులో 21 గంటలు ప్రాక్టికల్, ఎనిమిది గంటలు థియరీ ఉండాలి. హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కోసం ఆరు వారాలు, 39 గంటల శిక్షణ అవసరం. 31 గంటల పాటు ప్రాక్టికల్, మిగతా ఎనిమిది గంటలు థియరీ ఉంటుంది. ఈ నిబంధనలు పాటించే వారికి మాత్రమే డ్రైవింగ్ టెస్ట్ సర్టిఫికెట్ జారీచేసే అధికారం కల్పిస్తుంది కేంద్ర రోడ్డు రవాణా సంస్థ. ఇలా ప్రైవేట్ డ్రైవింగ్ సంస్థల ద్వారా తీసుకునే డ్రైవింగ్ సర్టిఫికెట్‌తో లైసెన్స్ కోసం దరఖాస్తు చేయాలి. అలా చేస్తే ఎటువంటి ఇతర పరీక్షల్లేకుండానే లైసెన్సు మంజూరు అవుతుంది. అయితే ముందుగా ఆర్టీవో ఆఫీసులో ఎల్ఎల్ఆర్ తీసుకున్న తర్వాత ఈ పక్రియ చేపట్టాల్సి ఉంటుంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967